THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Tenth day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly.

Andhra Pradesh Legislative Assembly.

Monday the 14th August, 1978.

The House met at Half—Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Filing of false declarations by Land—lords in Krishna and West Godavari Districts.

192

*261 Q.—Sri S. Jaipal Reddy (Kalwakurthy) :—will the Chief Minister be pleased to state:

(a) whether instances of filing false declarations by land lords in Krishna and West Godavari districts were brought to the notice of the Government on 19-8-1977 by the then Assembly Member Sri A. Sreeramulu and

(b) the action taken by the Government against persons responsible for this false declarations ?

*ముఖ్యమంత్రి (డాక్టర్ ఎమ్. చెన్నా రెడ్డి) :—(ఎ) అవునండి.

(బి) ఈ విషయాలపై దర్యాప్తు జరిపి, నివేదికను ప్రభుత్వానికి పంపవలసిందిగా లాండ్ సీలింగ్స్ స్పెషల్ ఆఫీసరును కోరడం జరిగింది. ఆ నివేదిక రావలసి వున్నది. దర్యాప్తు పూర్తి అయిన తరువాత ఆ విషయంలో తగు చర్య తీసుకోబడుతుంది.

* An asterisk before the name indicates confirmation by the Member.

ఈ ఉదయమే లేటెస్టు రిపోర్టు వచ్చింది. అందులో ఏమి ఉందంటే — ముగ్గురి విషయంలో ఎమ్. వెంకటరామారావు ఎక్సెస్ య. 15–87 సెంట్లు, మసునూరి సీతారామబ్రహ్మం య. 14–16 సెంట్లు, కె. సూర్యప్రకాశరావు య. 80–28 సెంట్లు ఉన్నట్లు వచ్చింది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—వారు చెప్పిన రిపోర్టు బట్టి ఫాల్స్ డిక్లరేషన్ అని తేలింది. తేలితే ఏమి — చర్య తీసుకుంటున్నారు? శాసన సభ్యుడు సంవత్సరం క్రితం లెటర్ వ్రాస్తే, భూసంస్కరణలు ప్రయారిటీ విషయమైనప్పటికి, ఈ విధంగా జవాబులు వస్తుంటే, ప్రశ్న వేస్తేనే ఇప్పటికి జవాబు వస్తే, ఈ విషయం కనుక్కునే యంత్రాంగం లేవట్లే కదా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—ఒకటి ఆలస్యం జరగడం విషయం. ఇంచుమించు ఒక సంవత్సరం క్రితం ప్రశ్న వేస్తే ఇప్పటికి వచ్చిందనేది. ప్రభుత్వ దృష్టికి ప్రశ్న వల్లనే వచ్చింది. వెంబడే అప్పటి రెవెన్యూ మంత్రిగారు దీనిపై విచారణ జరపడానికి పంపించారు. ప్రభుత్వానికి రిపోర్టు రాలేదు. ఈ విధంగా అధికారులు చేయకుండా వారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వబడతాయని మనవిచేస్తున్నాను. రెండవది—చర్య విషయం. నె. 24 క్రింద కలెక్టరు నోటీసు ఇవ్వవలసి ఉంటుంది. ఈ విధంగా తేలింది, దీనికి సంజాయిషీ చెప్పుకోవలసిందని అడుగుతారు. వారు ఇచ్చే సంజాయిషీని దృష్టిలో పెట్టుకుని ప్రైమా ఫేసి కేసు ఉంటే ప్రాసిక్యూట్ చేసే ప్రొవిజన్ చట్టంలో ఉంది. రెండు సంవత్సరాలు శిక్ష, లేదా రెండు వేల రూపాయల జరిమానా, లేదా రెండూ చేయడానికి వీలుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. సన్యాసినాయుడు (ఎలమంచిలి) :—ఈ రకమైన కేసులు మిగతా జిల్లాలనుంచి ప్రభుత్వానికి ఏమైనా వచ్చాయా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—వివరాలు లేవు. మెదక్ జిల్లానుంచి వచ్చిన ఒక కేసు విషయం తరువాత ప్రశ్నలో ఉంది. మొత్తం వచ్చిన కేసుల సమాచారం ఇప్పుడు నావద్ద లేదు.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట) :—జిల్లా కలెక్టరు ఎప్పుడు నోటీసు ఇచ్చారు?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—సర్‌ప్లస్ లాండ్‌కు సంబంధించి సమాచారం వచ్చింది. ఇదివరకే నోటీసు ఇచ్చాడా అనేదానిపై సమాచారం లేదు. ఇవ్వక పోతే వెంబడే ఇచ్చే చర్య తీసుకోవలసి ఉంటుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ :—సంజాయిషీ ఇవ్వాలని నోటీసు ఇచ్చారని అన్నారు. జవాబు వచ్చిందా లేదా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—నె. 24 క్రింద ఇవ్వవలసి ఉంటుందని అన్నాను. ప్రొవిజన్ విషయం చెప్పాను.

(శ్రీ సిహెచ్. కాశయ్య (కొత్తగూడెం) :— డిక్లేరెంట్ వ్యవహార జ్ఞానం కలిగిన మోతుబరి రైతా ? లేక గ్రామాలలో తప్ప పట్టణం చూడని అమాయకుడా ? దీనిని బట్టి ప్రభుత్వం చర్య తీసుకోవలసి ఉంటుంది. వ్యవహార జ్ఞానం కలిగిన వాడు తెలిసి ఉద్దేశ పూర్వకంగా చేస్తాడు అనుకుంటే కఠిన చర్య తీసుకోవలసి ఉంటుంది. అమాయకుడైన రైతు ఐతే వేరే విధంగా ఆలోచించవలసి ఉంటుంది. ఈ విషయమై ప్రభుత్వానికి స్పష్టమైన అభిప్రాయం ఉందా ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :— అందుకే సె. 24 పెట్టారు. ఎవరైనప్పటికి బారపాటున చేస్తారా, ఉద్దేశ పూర్వకంగా చేస్తారా అనేది కలెక్టరు నోటీసు ఇచ్చి సంజాయిషీ తీసుకుని విచారించిన తరువాతనే ప్రైమా ఫేసీ కేస్ ఉందో లేదో తెలుస్తుంది. గౌరవ సభ్యులు చెప్పిన వివరాలు వంటివి కలెక్టరు దృష్టిలో పెట్టుకుని కలెక్టరు నిర్ణయానికి వచ్చి అమాయకత వల్ల చేసాడని భావిస్తే కరెక్టు చేయించవచ్చు. ఉద్దేశ పూర్వకంగా చేసాడని భావిస్తే చర్య తీసుకోవచ్చు. ప్రొవిజన్ ఉద్దేశం అదే.

(శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— ఏ మాత్రం అమాయకులు కాని శాసన సభ్యులకు సంబంధించి ఇటువంటి కేసులేమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చాయా ? వస్తే వాటిపై ఏమి చర్య తీసుకుంటారు ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—మిగతా సమాచారం లేదని చెప్పాను. శాసన సభ్యులైనంతమాత్రం చేత అమాయకులు కారని స్వీపింగ్ గా చెప్పలేము.

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు (ఉదయగిరి) :— ప్రస్తుత ముఖ్యమంత్రి గారు అధికారంలోనికి వచ్చిన తరువాత లాండ్ పొజిషన్ వీక్ అని జరిపారు. పరిమితికి మించిన భూములున్న వారినుంచి తొలగించాలని అది భూమి లేని వారికి ఇవ్వాలని అందులో భాగం. ఆ రకంగా కొంతవరకు జరిగింది. అప్పుడే ఈ కేసు విషయం ప్రభుత్వ అధికారుల దృష్టికి ఎందుకు రాలేదు ? ప్రస్తుతమే ఎందుకు వచ్చింది ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :— కొన్ని చోట్ల జరిగింది. కొన్ని చోట్ల జరుగ లేదు. ఎవరికి సర్ప్లస్ లాండ్ ఉందనే విషయంపై ఇది వచ్చింది. ఆ వారంలోనే ఇంత వివరంగా పోవడానికి ఆ ప్రాంతంలో సాధ్యం కాకపోవచ్చును.

Non-Declaration of certain lands by the Land-lords in Lakshmapuram village

193—

*565 Q.—Sri Ch. Vithal Reddy (Narsapur):—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Land lords viz. Sri Damodar Reddy and Sri Shanthi Varma Reddy etc. have not shown their lands bearing S. Nos. 1 to 59 in Lakshmapuram village of Narsapur taluk, Medak district, in the declarations filed by them under Land Reforms Act:

(b) whether it is also a fact that the said lands have not been shown on the plea that those lands are in the possession of the court;

(c) whether it is a fact that the partners have filed "Sulanama" on 18-3-1963 in the High Court for their shares:(file No.A.S.No 413/59);

(d) whether it is a fact that the partners submitted applications on 27-10-73 in Divisional Sub-Court, Sangareddy, to appoint Sri Mallareddy as reciever untill the said lands are partitioned and that court appointed him (file No. 1 A 13/69); and

(e) the steps to be taken in future ?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—(ఎ) అవునండి. వాస్తవమే.

(బి) ప్రకటనదార్లు తమ ప్రకటనలలో ఈ భూములను చూపనందుకు గల కారణాలను తెలుపలేదని తెలియచేయబడింది. అయితే, ఈ భూములు తమకు స్వాధీనం చేయబడలేదని, సంగారెడ్డిలోని సబ్‌కోర్టులో వ్యాజ్యంలో ఉన్నాయని, అవి కోర్టు నియమించిన అఫిషియల్ రిసీవరు స్వాధీనంలో ఉన్నాయని, అందువల్ల వాటిని తమ కమతాలలో చేర్చరాదని ప్రకటనదార్లు ట్రిబునలులో వాదించారు.

(సి) మెదక్ భూసంస్కరణల ట్రిబునలులో కక్షిదార్లు 'సూలానామా ప్రతులు దాఖలు చేయలేదని అందుచేత ఈవిషయమై ఎట్టి సమాచారం లభ్యంగా లేదని తెలియచేయబడింది.

(డి) సంగారెడ్డిలోని సబ్ జడ్జి ఈభూములకు తనను రిసీవరుగా నియమించారని 9-5-1974 తేదిన ఆ భూములను తాను స్వాధీన పరచుకొన్నారని, తెలియజేస్తూ అడ్వకేటయిన శ్రీ మల్లారెడ్డి మెదక్ అదనపు రెవెన్యూ డివిజనల్ అధికారి (భూసంస్కరణలు) కి 14-4-1976 తేదిన ఒక అర్జీదాఖలు చేసినట్లు తెలియజేయ బడింది.

(ఇ) మెదక్ అదనపు రెవెన్యూ డివిజనలు అధికారి భూ సంస్కరణలు మొదట ఈ భూములను ప్రకటనదార్లు కమతాలో చేరుస్తు 21-2-1976 తేదిన ఎక్స్‌పార్టీ ఉత్తరువులు జారీ చేస్తారు. అయితే, కక్షిదార్లు రెస్టోరేషను పిటిషన్లు దాఖలు చేసిన మీదట భూములను ప్రకటనదార్ల కమతాల నుండి మినహాయిస్తూ 1977, డిసంబరులో సవరించిన ఉత్తరువులు జారీ చేస్తారు. ఈ ఉత్తరువులపై సంగారెడ్డిలోని భూ సంస్కరణల అప్పిలేటు ట్రిబునలులో ప్రభుత్వం తరపున ఒక అపీలు దాఖలు చేయబడింది.

8-4(a. m.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :—ఈ భూముల గూర్చి న్యాయస్థానము మాత్రము తీసుకొనలేదు. ఆ భాగస్థులు తమ భూములను విభజన చేయడానికి రిసీవరును ఏర్పాటు చేస్తూ వివరాలతో ట్రిబ్యునల్ కి తెలియచేసినప్పటికి దీన్ని గురించి ఏమీ చర్య తీసుకోని విషయము వాస్తవమా ?

Dr M. Channa Reddy:—The Tribunal observed that there is no harm in accepting the plea of the declarents though they are actually in possession of these lands. It will be unfair to include the lands in

their holdings, pending the decision of the Civil Court. సివిల్ కోర్టు డెసిషన్ అయ్యేవరకు వీటిని ఈ విధంగా చేర్చడం న్యాయము కాదని అపిలెట్ ట్రిబునల్ అభిప్రాయము.

(శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—సివిల్ కోర్టులో నడవడములేదు. భాగస్తులు ఈ భూములను విభజన చేయాలని రిసీవర్ ను ఏర్పాటుచేసుకున్నారు. సివిల్ కోర్టు సమస్య ఇందులో లేదు. ఈ భూములకు సంబంధించి వారు తప్పించుకొనడానికి ప్రయత్నము చేస్తున్నారు. సంజాయిషీ నోటీసు వారికి యింతవరకు కలెక్టరు యివ్వలేదు. వారు తాము యిచ్చిన డిక్లరేషనులో ఈ భూములను చూపించ కుండా తప్పించుకొనడానికి ప్రయత్నము చేసిన మాట వాస్తవమా ? ఏమి చర్య తీసుకొన్నారు ?

డాక్టర్. యం. చెన్నారెడ్డి :—ఇది సివిల్ కోర్టులో వుండుటవల్ల వారు అఫీషియల్ రిసీవర్ గా ఒకరిని నియమించారు. అఫీషియల్ రిసీవర్ ఈ కేసులో బుజువయి నేను రిసీవర్ గా వున్నాను. ఈ భూములు ఎవరి యాజమాన్యములో లేవు. కాబట్టి ఇందులో చేర్చకూడదని చెప్పారు. అఫీషియల్ రిసీవర్ ఎట్లా వచ్చారు? సివిల్ కోర్టులో ఏమి అవుతోంది నేను యిప్పుడే చెప్పలేను.

(శ్రీ యం. ఓంకార్ :—కోర్టుకు పోయింది భూములకు వున్న తగాదా దృష్ట్యా కాదు. ఫలానా వారు ఫలానా సర్వే నంబర్లు ఈ విధంగా నిష్పత్తిలో పంచుకుంటాము. దీనిని సక్రమముగా అజమాయిషీ చేసే నిమిత్తము రిసీవర్ ని అప్పాయింట్ చేయాలని అన్నారు. తగాదా లాండ్ కాదు. ఇ కి సమాధానమిస్తూ సులానామా ఫైల్ చేయలేదని అన్నారు. ఫైల్ నం. ఎ. యస్. నం. 418/69 అని వుంది. అటువంటపుడు ఇప్పటికైనా సమగ్రంగా దర్యాప్తు జరిపించి దీనితో కుమ్మక్కు అయిన అధికారుల మీద చర్యతీసుకుంటారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :— ఈ భూమికి ఒరిజనల్ యజమాని ఒక ముస్లిమ్. వారు పాకిస్తానుకు వెళ్ళిపోయారు. ఇది ఇవాక్యూ ప్రాపర్టి క్రింద డిక్లేర్ అయినది. వీరు కొన్నట్లు పంజాబులో కోర్టుకు పోయి కేసు గెలుచుకున్నారు. సమిష్టిగా గెలిచారు. ఎవరికి ఎంత చేర్చాలనే విషయము మీద నిర్ణయము అయ్యే వరకు వారిని ఆఫీషియల్ రిసీవర్ గా పెట్టారు. ఏ వ్యక్తికి ఎంత చేర్చాలనేది కోర్టులో డిసైడ్ అయిన తరువాత సెక్షన్ 18 క్రింద వారికి కలిపిన తరువాత అదనముగా వారికి ఏమి వస్తుందో దానిని తీసుకొనడానికి వీలు వుంటుంది. సివిల్ కోర్టులో ఆలస్యము అవుతున్నది. అధికారులతో కుమ్మక్కు అయినట్లు కన్పించడము లేదు. వివరాలు తెలుసుకొంటాము.

(శ్రీ గొతు లచ్చన్న (సోంపేట) :— ఈ భూమిలో ఎవరికి ఎంత వాటా యిస్తారనే విషయం అట్లా వుంచి దానిలో సర్ప్లస్ లాండ్ వున్నపుడు గవర్న మెంటు ఆ కేసులో తమమకూడ ఒక పార్టీగా చేర్చి ఆ సర్ప్లస్ లాండ్ ఆదా యము ప్రభుత్వానికి రావాలని వెడతారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:—అది అవసరము లేదు. సివిల్ కోర్టు నిర్ణయించి చెప్పగానే అది సర్ప్లస్ అయితే సెక్షన్ 18 క్రింద మనకు వస్తుంది.

(శ్రీ సిహెచ్. విఠలరెడ్డి :-రిసీవర్ ని ఏర్పాటుచేసుకున్నారు. 27-10-73 న వారే రిసీవర్ ని ఏర్పాటుచేసుకున్నారు. ఎవరి భాగము ఎంత వుంది డిమార్కేట్ చేసి చూపించాలని అన్నారు. సివిల్ కోర్టు సమస్య లేదు.

(శ్రీ యం. చెన్నారెడ్డి :— కోర్టు నిర్ణయము చెప్పేవరకు అది వుంటుంది. అంతకు మించి ఏమీ లేదు. ట్రిబ్యునల్ యిచ్చిన నిర్ణయము మీద ప్రభుత్వం అపీలు పెట్టింది. డిస్ట్రిక్ట్ అపిలెట్ ట్రిబ్యునల్‌లో. ఇది సర్‌ప్లస్ వుంటుందని పెట్టారు. క్రింది కోర్టు యిచ్చిన దాని ఆధారంగా డిస్ట్రిక్టు అపిలెట్ ట్రిబ్యునల్‌లో గవర్నమెంట్ తరపున అపీలు వుంది.

Constitution Of Additional Appellate Tribunals For Land Reform

194—

*1208Q.—Sri K. Govinda Rao :—Will the Chief Minister be pleased to state.

(a) Whether the Government have constituted some additional Appellate Tribunals for Land Reform: and

(b) if so, the number of Tribunals and the location of the same?

(ఎ) డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—అవునండి.

(బి) ఎనిమిది ఆదనపు భూసంస్కరణల ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేయబడినాయి. అని తూర్పు గోదావరిజిల్లాలో కాకినాడ, అమలాపురం, పెద్దాపురంలలోను, పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం, కొవ్వూరు, నరసాపురంలోను, కృష్ణా జిల్లాలో విజయవాడలోను, మహబూబ్‌నగర్‌జిల్లాలో మహబూబ్‌నగర్‌లోను ఏర్పాటు చేయబడినాయి.

(శ్రీ కె. గోవిందరావు :— విశాఖపట్టణం జిల్లాలో అడిషనల్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసే ఆలోచన వుందా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— ఎక్కడ ఎన్ని కేసులు మిగిలి వున్నాయి హైకోర్టు చీఫ్ జస్టిస్ గారితో సంప్రదించి చేయవలసి వుంది. ఒక సంవత్సరములో 1000 కేసులు డిస్పోజ్ చేసే పద్ధతి పెట్టుకొందామని వారు ఒక ఆలోచన చెప్పారు. 1000 కేసులకంటె ఎక్కువ వుంటే అక్కడ అడిషనల్ అపిలెట్ ట్రిబ్యునల్ పెట్టాలని అన్నారు. 9 ట్రిబ్యునల్స్ పెట్టాలని ప్రభుత్వం రికమెండ్ చేసినది. 9 అవసరం లేదు. 8 అని చీఫ్ జస్టిస్ అన్నారు. ప్రభుత్వము వెనుకకు పోలేదు. అడిషనల్‌గా కేసులు వుండుటవల్ల అడిషనల్‌గా ట్రిబ్యునల్సు పెట్టడం జరిగింది.

Allotment of Powerlooms during IV Plan

195—

*285 Q.— Sri Ch. Kasaiah (Kothagudem).— Will the Minister for Textiles be pleased to state:

(a) the total number of powerlooms allotted to the state during the IV Five Year Plan ;

(b) the number of powerlooms acquired by the state ;

(c) the number of powerlooms financed by the Government and the number installed and working;

(d) the amount invested by other financial institutions for the scheme ; and

(e) the working results of the scheme ?

ఉపాధి పరిశ్రమ శాఖామాత్యులు (శ్రీ పి. వి. చౌదరి) (ఎ) 12,469 8-50 a m

(బి) 5,444.

(సి) 792 మర మగ్గాలు. అన్ని మగ్గాలు స్థాపించబడి, ఉత్పత్తి ప్రారంభించాయి.

(డి) ఇతర ద్రవ్య సహాయ సంస్థలు పెట్టుబడి పెట్టిన మొత్తం రూ. 88.86 లక్షలు. (బ్లాకు మూలధనం కొరకు)

(ఇ) మర మగ్గాల నేత పనివారిలు సహకార సంఘాలలో కొన్ని మాత్రమే సంతృప్తికరంగా పనిచేస్తూ గడువు తేదీల నాటు వాయిదా పైకం తిరిగి చెల్లించగలుగుతున్నాయి. ఆ సంఘాల్లో ఎక్కువ భాగం వివిధ కారణాల వల్ల ఆ పైకం చెల్లించలేదు. ఆ కారణాలు ఏవంటే సైజింగు యూనిట్లు తగినన్ని లేకపోవటం, ప్రాసెసింగు సౌకర్యాలు సక్రమంగా లేకపోవడం, నిర్వహణ మూలధనం అభ్యం కాకపోవడం, కొన్నింటికి విద్యుచ్ఛక్తి కనెక్షను పొందడం లోను, మునిసిపాలిటీల నుండి, పంచాయతీల నుండి అనుమతి పొందడంలోను జాప్యం కావడం.

అంతే కాకుండా మార్కెట్టును లేదా గిరాకీని గమనించకుండా వస్త్రాలను ఉత్పత్తి చేయడం వల్ల కొన్ని సంఘాలు వాటిని అధమం ఎంత ధర లభిస్తే అంతకు అమ్ముకోవలసి రావడంతో ఆ విధంగా కూడా నష్టపోతున్నాయి. ఈ అంశాలు ఇప్పుడు తొలగించబడుతున్నాయి.

(శ్రీ సిహెచ్. కాశయ్య :—12 వేల పవర్ లూమ్స్‌ను స్టేటుకు ఎలాట్ చేస్తే వాటిలో 5, 6 వేలు మాత్రమే రాష్ట్రప్రభుత్వం ఉపయోగించుకోవడం జరిగింది. మనకు కేటాయించిన వాటిని మొత్తం ఉపయోగించుకోలేక పోవడంవల్ల చేనేత పనివారికి ఉన్న నదుపాయాన్ని పోగొట్టిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది కాదా? అది ఈశాఖ యొక్క అసమర్థత కాదా?

(శ్రీ పి. వి. చౌదరి :—అప్పటి పరిస్థితి బట్టి పూర్తిగా వినియోగించుకోలేని సందర్భం వుంది.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ (రేపల్లె) :—మంత్రిగారి సమాధానంలో అన్నీ బాగా పని చేస్తున్నట్లుగా వుంది, మంగళగిరిలో 24 మర మగ్గాలకు అనుమతి ఇచ్చారు. సిండికేట్ బ్యాంకు రుణాలు ఇచ్చింది. కాని వర్కింగ్ క్యాపిటల్ లేక 14 మాసాల నుండి అవి ఉపయోగం లేకుండా వున్నాయి. సిండికేట్ బ్యాంకువారు మొదటి ఇన్‌స్టాల్ మెంటు కట్టాలని అంటున్నారు. మంత్రిగారు ఇచ్చిన సమాధానం వాస్తవానికి అనుకూలంగా లేదు. మరమగ్గాలు తెచ్చి వర్కింగ్ క్యాపిటల్ లేకుండా మంగళగిరిలో వున్న మాదిరి ఇంకా ఎక్కడ ఎన్ని వున్నాయో మంత్రిగారు చెబుతారా?

(శ్రీ) పి. వి. చౌదరి :—ప్రత్యేకంగా మంగళగిరి గురించి చెప్పలేను.అయితే చెక్స్‌టైల్ డెవలప్‌మెంటు కార్పొరేషను ఈ కార్యక్రమం చేపట్టింది ఇప్పుడు ఇబ్బంది లేకుండా చేయటానికి ప్రయత్నిస్తున్నాము.

(శ్రీ) కొరటాల సత్యనారాయణ :—అన్నీ సక్రమంగా పని చేస్తున్నాయని మంత్రిగారు సమాధానం చెప్పారు. మంగళగిరిలో వర్కింగ్ క్యాపిటల్ లేక 24 మర మగ్గాలు పని చేయడం లేదు. బ్యాంకువారు ఎస్యూరెన్స్ సెక్యూరిటి కావాలంటున్నారు. అన్ని పని చేస్తున్నాయని మంత్రిగారు చెప్పిన సమాధానం ఎలా వాస్తవం అవుతుంది?

శ్రీ పి. వి. చౌదరి :—కొన్నిటికి ప్రభుత్వం గ్యారెంటి, కొన్నిటికి చెక్స్‌టైల్ కార్పొరేషన్ ఇచ్చింది. అన్నీ పని చేయడానికి, వర్కింగు క్యాపిటల్ ఏర్పాటు చేయడానికి.....

(శ్రీ) కొరటాల సత్యనారాయణ :—నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. ఇప్పటికైనా వారికి సహాయం చేయటానికి వర్కింగ్ కాపిటల్ ఇప్పించటానికి చర్యలు తీసుకుంటారా ?

(శ్రీ) పి. వి. చౌదరి :—తీసుకుంటాము.

(శ్రీ) గౌతులచ్చన్న : —మరమగ్గాలు ఏ ఏ జిల్లాలలో ఎన్నెన్ని ఇచ్చారో చెప్పగలరా ?

(శ్రీ) పి. వి. చౌదరి :—ప్రతిజిల్లా వివరాలు లేవు.

(శ్రీ) గౌతులచ్చన్న :—ఎన్ని మరమగ్గాలు సేకరించారు అన్నదానికి జిల్లాలవారిగా వీన్ని ఇచ్చారనే ఉప ప్రశ్నకు సమాధానం లేకపోతే ఎలా ? సమాధానం తెప్పించి ఇస్తారా ?

(శ్రీ) పి. వి. చౌదరి :—తెప్పించి ఇస్తాను.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : చెక్స్‌టైల్ కార్పొరేషన్ రికమెండ్ చేసిన తరువాతకూడా బ్యాంకులు రుణాలు ఇవ్వడంలేదు. బట్టలు తయారుచేసిన తరువాత ఎగుమతి చేయటానికి అవకాశాలు ఉండటంలేదు. వీటి గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందా ?

శ్రీ పి. వి చౌదరి :—తీసుకుంటాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నర్సాపేట) :—ఏ చర్యలు తీసుకుంటారో చెపుతారా ?

శ్రీ పి. వి. చౌదరి :— అప్పులు ఇప్పించటానికి ప్రయత్నిస్తాము, సైజింగ్ మిషన్ ప్రొసెసింగుమిషన్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ సిహెచ్. కాళయ్య :—చేనేతపనివారికి ఉపయోగం కల్గించడానికి పవర్‌లూమ్స్ ఏర్పాటు చేయాలన్నది రాష్ట్రప్రభుత్వ ఆదేశం అయినప్పుడు పవర్‌లూమ్స్‌ను మాస్టర్ వీవర్స్‌కు ఇవ్వటం జరిగిందా ? అది ప్రభుత్వ ఆశయానికి విరుద్ధం కాదా ?

శ్రీ పి. వి. చౌదరి :—ఇవ్వడం జరిగింది. కోఆపరేటివ్ సంస్థలద్వారా పని కల్పించటానికి ఇబ్బంది అయిన సందర్భంలో ప్రైవేటు వారిద్వారా పని జరిపించటానికి ప్రయత్నించటం జరిగింది.

శ్రీ సిహెచ్. కాళయ్య :—ఇది ప్రభుత్వ విధానానికి వ్యతిరేకం అయినప్పుడు ధానిని సవరించటానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నది ? ఈ విషయంలో ఇప్పటి ప్రభుత్వ వైఖరి ఏమిటో తెలియచేస్తారా ?

శ్రీ పి. వి. చౌదరి :—మొదట మన రాష్ట్రానికి కేటాయించిన మరమగ్గాలన్నిటిని పూర్తిగా వినియోగించుకోలేని పరిస్థితుల్లో వాటిని ఇతర రాష్ట్రాలకు తరలిస్తారనే ఉద్దేశ్యంతో ప్రైవేటువారికి ఇవ్వడం జరిగింది.

గౌ. సభ్యుడు :—కోపరేటివ్ బేసిస్‌లో కూడా వర్కింగ్ క్యాపిటల్ లేకపోవడం వల్ల కొందామంటే సరుకు లేదు. అమ్ముదామంటే కొనేవారు దొరకడం లేదు. వారు విద్యుచ్ఛక్తి బిల్లు కూడా కట్టలేని పరిస్థితిలో వున్నారు. వారికి కొనుగోలు శక్తి, అమ్ముకొనే శక్తి కల్గించి, బుణాలు ఇచ్చే ఏర్పాటు కలుగచేస్తారా ?

శ్రీ పి. వి. చౌదరి :—కలుగచేస్తామని చెప్పాను.

శ్రీ యం. ఓంకార్ :—బ్యాంకులు బుణాలు ఇవ్వటానికి ముందుకు రావడం లేదనేది ఒక విషయం. దానికి మించి డిపార్టుమెంటు వారు ఇంకా ఎక్కువగా పీడిస్తున్న విషయం వాస్తవం కాదా ? దానిని దూరం చేయటానికి ఏమి చర్యలు తీసుకుంటారు ? ఇప్పటికి ఏఏ బ్యాంకులు బుణాలు ఇచ్చాయి ?

(శ్రీ) పి. వి. చౌదరి :—స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, సిండికేట్ బ్యాంకు, ఆంధ్రా బ్యాంకు, కరూర్ వైశ్యబ్యాంకు వారు ఇచ్చారు. డిపార్టుమెంటులో వున్న లోపాలను సవరిస్తున్నాము.

(శ్రీ) వి. రంగారావు (బందరు) :—సొసైటీలలో కొన్ని కోట్ల రూపాయల విలువచేసే చేనేత వస్త్రాలు నిలువ వుండిపోయాయి, 31 పర్సంట్ లాభం వేసుకుంటున్నారు. అందువల్ల కొనుగోలుదారుకు అందుబాటులో వుండటంలేదు. తక్కువ లాభం వేసుకుంటే ఎక్కువ సరుకు అమ్ముడుపోతుందేమో, పాత పాలసీని మార్చుకుంటారా ?

(శ్రీ) పి. వి. చౌదరి :—ఇప్పుడు నిలవవున్న బట్టను తీసుకోటానికి ప్రయత్నాలు జరిగాయి. 30 పర్సంటును తగ్గించి, ఈ నెల ఒకటవ తేది నుండి పది పర్సంటు రిబేటు కూడా ఇవ్వడం జరుగుతున్నది.

Unemployment of Weavers due to glut in Madras Hand Kerchiefs Market

196—

* 1549. Q.—Sri Poola Subbaiah (Maikapuram) : —Will the Minister for Textiles be pleased to state :

(a) whether the handloom weavers are thrown out of employment due to the glut in the market of Madras Hand-Kerchiefs;

(b) if so, the steps taken by the Government; and

(c) whether the condition of weavers in the co-operative field is in no way better, as many societies could not cash credit from the local Co-operative Central Banks ?

(శ్రీ) పి.వి. చౌదరి :—

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) సహకార సంఘాల కోసం పని చేస్తున్న నేత పనివారికి రాబడి సాధారణంగా మెరుగులోనే వుంటుంది. కాని నిర్వహణ మూల ధనం చాలినంత లేనందువల్ల ఈ సంఘాలు పూర్తి కాలపు పనివి గాని సభ్యులందరకు పనినిగాని ఏర్పాటు చేయలేక పోతున్న

సందర్భాలు కొన్ని ఉండవచ్చు.అయితే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుండి ఈ పరిస్థితి మెరుగుకాగలదు. ఎందుచేతనంటే రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా స్కీమ్ ఆఫ్ హాండ్‌లూమ్ ఫైనాన్సెస్ ద్వారా సహకార కేంద్ర బ్యాంకులకు ఋణాలు లభ్యం కాబోతున్నాయి గనుక ఈ చేనేత పనివారి సహకార సంఘాలు చాలినంత పరపతి సౌకర్యాన్ని పొందగలవు.

(శ్రీ) కె. సత్యనారాయణ:—మదరాసు హ్యాండ్ కర్ చీఫ్స్ మార్కెట్‌లో నిలవ లేవని మంత్రిగారు చెబుతున్నారు. అది వాస్తవం కాదు. పత్రికలలో వచ్చింది. మంత్రిగారికి రిపర్సంటేషన్సు వచ్చాయి. సత్యవీడు తాలూకా, కాళహస్తి, నెల్లూరు జిల్లాలోని కోవూరు, నర్సాకేల్ ఈ ప్రాంతాలలో దాదాపు రెండున్నర కోట్ల విదేశాలకు ఎగుమతి చేయవలసిన సరుకు ఆంధ్ర దేశములో నిలవ వుందనే సమాచారం వస్తున్నది. మంత్రిగారు లేదని చెబుతున్నారు. ఆ ఎగుమతి రకాలకు సంబంధించిన వాటి విషయము చూస్తే నెల్లూరు, కోవ్వూరులలో లక్ష మగ్గాలు నడుస్తుంటే ఇప్పుడు వాటిని వేరే దానికి వుపయోగించడమో లేక నిరుద్యోగులుగా వుండడమో జరుగుతున్నది. మంత్రిగారు పరిశీలించి ఎగుమతి రకాలలో వున్న మాంద్యాన్ని తొలగించడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటారు?

(శ్రీ) పి.వి. చౌదరి:—పట్టి మార్కు అనేవి ప్రత్యేకమైనవి. మన దేశంలో వాటిని వుపయోగించరు. వెస్ట్ జర్మనీలో వుపయోగిస్తారు. అక్కడ ఇప్పుడు కొంత నిబంధన వుంది. మన వద్ద స్టాకు వుంది. వేరే మార్పు చేసి చేద్దామంటే ఖరీదు ఎక్కువ అవుతుంది. వినియోగించే పరిస్థితులు లేవు. ఎక్స్‌పోర్టు కార్పొరేషన్ ద్వారా వున్న స్టాకును తొలగించడానికి ప్రయత్నం చేస్తాము.

Amount Of Rents Received on Toddy Shops

197—

*376 Q.-Sri D. K.Satya Reddy:— Will the Minister for Excise be pleased to state :

(a) the total amount of rents received on Toddy shops for the years 1976-77 and 1977-78 district-wise;

(b) whether there is a decline in rentals;

(c) if so, the reasons therefor ;

(d) whether the use of chloral hydrate has been prohibited ;

(e) the number of cases booked for violation of this prohibition?

ఆబ్కారీశాఖా మంత్రి (శ్రీ ఏ. గంగారెడ్డి) :—(ఎ) "గీచేవారికి చెట్లు' అనే పథకం క్రింద వ్యక్తులకు, గీత కార్మిక సహకార సంఘాలకు కల్లుదుకాణాలను వేలం వేసిన, అద్దెకు ఇచ్చిన వివరములు 1976-77 మరియు 1977-78 ఆబ్కారీ సంవత్సరాలలో జిల్లావారీగా అందిన అద్దెల వివరములు తెలిపే వితరణలు సభా సమక్షంలో వుంచబడినాయి.

(బి) అవునండీ.

(సి) ఆబ్కారీ శాసనాలు, నియమాలు కట్టుదిట్టంగా అమలు జరిపినందువల్లను కల్లులో క్లోరల్ హైడ్రేటు కల్తీ చేయటాన్ని ఆరికట్టినందువల్లను కల్లు దుకాణాల నుండి వచ్చే అద్దెలు ఎగ్గినాయి.

(డి) అవునండీ.

(ఇ) 1978 మార్చి ఆఖరువరకు ఎన్‌ఫోర్స్‌మెంటు సిబ్బంది కల్లులో క్లోరల్ హైడ్రేటు కల్తీ చేసినందుకు 54 కేసులు పట్టుకొన్నారు. దీనికి తోడు ఆబ్కారీ సూపరింటెండెంట్లు కూడా తమతమ జిల్లాల్లో 20 కేసులు కనుగొన్నారు.

(Statement,

'గీచేవారికి చెట్టు' అనే పథకం క్రింద వ్యక్తులకు, గీత కార్మిక సహకార సంఘాలకు, కల్లు దుకాణాలను వేలం వేసిన, అద్దెకు ఇచ్చిన వివరముల వాటి ద్వారా వచ్చు ఆదాయమును తెలియజేయు వివరణ.

1976–1977.

(రూ. లక్షలలో.)

జిల్లా పేరు.	వేలము ద్వారా కేటాయించిన దుకాణాల సంఖ్య.	అద్దెకు	గీత కార్మిక సహకార సంఘాలకు	అద్దెకు	గీత కార్మికులకే చెట్టు.	అద్దెకు	మొత్తం.
1	2	3	4	5	6	7	8
		రూ.		రూ.		రూ.	రూ.
1. వరంగల్లు.	195	29–07	530	34–34	38	1–98	65–39
2. ఖమ్మం.	220	24–27	173	7–00	2	0–08	31–35
3. కరీంనగరు.	262	39–73	653	83–74	22	22–07	125–54
4. ఆదిలాబాదు.	270	43–59	214	17–66	1	0–17	61–42
5. విజాగాపట్టణం.	250	78–37	534	129–83	1	0–19	208–39
6. మహబూబు నగరు.	589	104–52	700	95–00	15	1–13	200–65
7. మెదక్.	500	69–22	502	67–58	6	0–46	137–26
8. నల్గొండ.	552	41–68	444	25–14	81	8–50	75–32
9. హైదరాబాదు (ఉత్తరం).	219	63–31	172	23–53	4	0–51	87–35

1	2	3	4	5	6	7	8
10. హైదరాబాదు (దక్షిణం).	180	92–88	130	18–11	–	–	110–99
11. కడప.	91	2–59	33	0–70	–	–	3–29
12. చిత్తూరు.	223	13–40	120	6–19	2	0–06	19–65
13. అనంతపురం.	562	23–49	325	11–97	12	0–39	35–85
14. కర్నూలు.	611	39–31	121	8–45	–	–	47–76
15. గుంటూరు.	234	12–58	95	4–97	2	0–05	17–60
16. నెల్లూరు.	311	11–17	132	4–03	11	0–43	10–63
17. ప్రకాశం.	73	2–27	37	1–97	6	0–17	4–41
18. శ్రీకాకుళం.	48	1–28	64	1–08	–	–	2–36
19. విశాఖపట్టణం.	53	2–71	147	3–10	–	–	5–81
20. తూర్పు గోదావరి.	132	11–46	251	8–71	7	0–20	20–37
21. పశ్చిమ గోదావరి.	221	27–41	224	12–96	7	0–28	40–65
22. కృష్ణా.	207	12–73	181	7–63	5	0–28	20–64
మొత్తం.	6,003	747–04	5764	573–69	222	16–95	1337–68

వివరణ 1977–78

(రూ· లక్షలలో.)

జిల్లా పేరు.	వేలము ద్వారా కేటాయించిన దుకాణాల సంఖ్య.	అద్దెకు	గీత కార్మిక సహకార సంఘాలు.	అద్దెకు	గీతకార్మికులకే చెట్లు	ఖద్దెకు	మొత్తం.
1	2	3	4	5	6	7	8
		రూ.		రూ.		రూ.	రూ.
1. నిజామాబాదు.	458	98–45	320	62–31	5	0–68	161–44
2. మహబూబు నగరు.	774	96–02	492	60–01	38	6–18	162–21
3. హైదరాబాదు (దక్షిణం).	208	715 41	125	15 ·87	–	–	131–28
4. హైదరాబాదు (ఉత్తరం)	252	68–66	154	20–30	5	0–75	89–71
5. మెదక్.	570	55–10	433	51–10	9	1–22	107–51
6. నల్గొండ.	511	29–88	406	22 ·80	162	11 ·36	64 ·04
7. వరంగల్లు.	179	22 ·96	508	31–29	78	4–78	59–03
8. కరీంనగరు.	224	32–29	679	80–99	38	7–81	121–09
9. ఆదిలాబాదు.	296	35–42	192	13–37	7	0–90	49–69
10. ఖమ్మం.	207	12–47	187	7–81	1	0–08	20–36
11. విశాఖపట్టణం.	52	2–95	152	2–97	–	–	5–92
12. శ్రీకాకుళం.	30	1–61	62	1–46	2	0–04	3–11
13. పశ్చిమ గోదావరి	206	13–49	247	13–32	7	0–78	27–59
14. తూర్పు గోదావరి.	125	11–52	274	9–41	6	0–14	21–07

1	2	3	4	5	6	7	8
15. కృష్ణా.	197	13–25	194	7–90	5	0–27	21–40
16. గుంటూరు.	230	13–86	100	5–01	1	0–01	18–88
17. నెల్లూరు.	271	13–58	169	5-65	14	0–56	15–79
18. ప్రకాశం.	66	2–21	44	1–83	10	0–26	4–30
19. కర్నూలు.	633	25-25	88	5–16	11	0–93	31–34
20: అనంతపురం.	671	19–12	252	9-46	24	0–92	29–50
21. కడప.	90	2-52	35	0–73	–	–	3–25
22. చిత్తూరు.	214	10–94	138	6–18	2	0–06	17–18
	6464	693–03	5251	434–93	425	37–65	1165–69

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఈ స్టేటుమెంటు ప్రకారం కోఆపరేటివ్ సొసైటీస్‌కు యిస్తున్నవి 1976-77 లో కంటే 77-78 లో తగ్గిపోయినవి. వేలంపాటకు సంబంధించినవి పెరిగినవి. ప్రభుత్వ విధానము కోఆపరేటివ్ సొసైటీస్‌ను రోజురోజుకూ ప్రోత్సహిస్తామని చెప్పడం జరుగుతుంది. ఈ లెక్క ప్రకారం చూస్తే వేలం వేసే దుకాణాలు పెరుగుతున్నాయి. టి ఎఫ్ టీస్ లో యిబ్బంది వుంటే వారు యిష్టపడకనా? లేక కావాలని రద్దుచేసి వేలం ఎక్కువ చేస్తున్నారా?

శ్రీ పి. గంగారెడ్డి :—అది నిజం కాదు. ప్రతి సంవత్సరం కొన్ని వందల సొసైటీలు ఎక్కువ అవుతున్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మీరు యిచ్చిన స్టేటుమెంటు ప్రకారము చెబుతున్నాను. 1976-77 లో 5764 వుంటే 77-78 లో 5251 కి తగ్గినాయి.

శ్రీ పి. గంగారెడ్డి :—సొసైటీల సంఖ్య పెరుగుతున్నది ఇక్కడ వుంది.

శ్రీ యం. ఓంకార్ :—1976-77 లో 5764 వుంటే 77-78 లో 5251 వున్నవి. ఇది యిట్లా వుండగా ఓపెన్ ఆక్షన్‌కు సంబంధించినవి 76-77 లో 6008 వుంటే 77-78 లో 6484 కు పెరిగినవి.

శ్రీ పి. గంగారెడ్డి :—ఈ ఫిగర్స్‌లో ఏదో పొరపాటు వుంది. కరక్టు చేసి చెబుతాను.

శ్రీ గౌతు లచ్చన్న :—అంకెల పొరపాటు అనేమాటకంటే అంకెల గారడీలో ఏదయినా పొరపాటు అంటే సరిపోతుంది. మంత్రిగారు యీ విషయమై ఈ ఏడాది తీసుకోవలసిన వేలము గురించి సొసైటీల గురించి చర్చలు జరుపబోతున్నారు. ఈ మధ్యాహ్నం రెండున్నర గంటలకు వుంది. ఇప్పుడున్న నోటిఫికేషను ప్రకారం యీ సొసైటీలలో కనీసం మూడవవంతు రద్దు అయ్యే అవకాశం వుంది. దీనిమీద రెండు గంటలు చర్చకు అవకాశం యివ్వాలని చెబుతున్నాను.

శ్రీ పి. గంగారెడ్డి :—లచ్చన్నగారు చెప్పినట్లు రెండున్నర గంటలకు మీట్ అవుతున్నాం. వారికి తృప్తికరంగా వుండేట్లు ఏదో ఒక తోవ చూస్తామని హామీ యిస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న :—సామరస్యంగా పరిష్కారం అయితే నాకు అభ్యంతరము లేదు పరిష్కారం చేసే అవకాశం వుంటే సంతోషమే. లేనప్పుడే అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—చర్చ జరిగిన తరువాత తృప్తికరమైనటువంటి జవాబు రాకపోతే చర్చకు పెట్టుకుందామనుకుంటున్నారు.

Sri S. Jaipal Reddy :—The question must be deferred because on the Ministers admission...the figures given by him are patently incorporated. Therefore....

Mr. Speaker :—Let him verify....

Sri P. Ganga Reddy :—There may be some typing mistakes.

శ్రీ గౌతు లచ్చన్న :—పైపు మిస్టేక్‌కూడ మిస్టేకే. అందువల్ల దీనిని పోస్ట్‌పోన్ చేయడానికి అభ్యంతరం వుండకూడదు.

Sri P. Ganga Reddy :—I do not have any objection.

Death of a Boy at Kamareddy.

198—

*1064 Q.—Sri Ch. Rajeswara Rao :— Will the Minister for Home be pleased to state :

(a) whether it is a fact that a boy by name Bashu Miya was found dead at the bank of Kamareddi tank in Kamareddi taluk of Nizamabad district on 20-11-1977;

(b) whether it is also a fact that the mother of the boy had
11-20 a.m. filed a petition before the concerned police officers suspecting the murder of her son;

(c) if so, the action taken by police; and

(d) the result of the same?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:—

(ఎ) అవునండీ.

(బి) కాదండీ అయితే, ఆ బాలుని తల్లి అయిన శ్రీమతి దూదేకుల రాజాంబీ, ఈ సంఘటన జరిగిన ఆరునెలల తరువాత, అంటే 15-5-1978 తేదీన తన కొడుకు బుల్లెట్లు గాయాలవల్ల చనిపోయాడని ఆరోపిస్తూ, పోలీసు సూపరింటెండెంటుకు ఒక అర్జీని ఇచ్చింది.

(సి) మరియు (డి): ఈకేసు, సి. ఆర్. పి. సి 174వ విభాగం క్రింద నెం. 103/77 నేరంగా నమోదు చేసుకొని, దర్యాప్తు చేశారు. 21-11-1977 తేదీన జరిగిన విచారణలో, శరీరంపై ఎట్టిగాయాలు లేనట్లు కనుగొనబడినందువల్ల, ఆ బాలుడు నీటిలో మునిగిపోయి చనిపోయినట్లు మీడియేటర్లు నిర్ణయించారు. ప్రభుత్వ సివిలు ఆసుపత్రిలోని మహిళా వైద్యాధికారి 21-11-1977న శవ పరీక్ష జరిపి, శవానికి పీపుపై గీచుకుపోయినట్లు కనుగొన్నారు, నీట మునిగిపోయి, శ్వాస ఆడకపోవడమే ఆ బాలుని మరణానికి కారణమని ఆమె అభిప్రాయ పడ్డారు. ఆ బాలుడు, ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి మరణించినట్లు కేసు ముగించబడింది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, ముఖ్య మంత్రిగారు చెప్పిన సమాధానములో ఆ బాలుడు నీట మునిగిపోయినట్లు ఎంక్వయిరీలో తేలిందని చెప్పారు. ఏ పరిస్థితులలో ఆ బాలుడు నీట మునిగిపోయినాడో చెబుతారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— సిండికేటు బ్యాంకులో పని చేస్తున్న శ్రీ నీలాంబరరావు, ఆయనతోపాటు ఒకరిద్దరు కలసి బాతుల షికారుకు వెళ్లినప్పుడు యీ పిల్లవాడిని వెంట తీసుకొని వెళ్ళినారు. విచారణలో తేలిన సమాచారమును బట్టి ఒక బాతును చంపిన తరువాత దానిని తీసుకురాడానికి ఆ పిల్లవాడు నీటిలోకి పోయినాడు. వచ్చే ముందు చుట్టూ వుండే పచ్చ ఆకులు, పాచులో యిరుక్కొనిపోయి పిల్లవాడు బయటకు రాకపోతే ఆ చుట్టూ వుండే ఫిషర్‌మెన్ సహాయముతో బయటకు తెచ్చారు తీసుకువచ్చిన కొన్ని ఘడియల తరువాత చనిపోవడం జరిగిందనేది సమాచారం. దానిపైన వెంటనే నీలాంబరరావుగారు పోలీసు వచేల్‌కు రిపోర్టు యిచ్చినట్లు, ఆ పోలీసు వచేలు కేసు నమోదు చేసి పోలీసువారికి తెలిపినట్లు, పోలీసువారు వచ్చి పోస్టుమార్టం చేయించి పోస్టుమార్టం రిపోర్టు యిచ్చినట్లు రిపోర్టు యిచ్చారు. దాని ఆధారంగా యీ కేసును ముగించాము 9.16 a.m.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—ఆ బ్యాంకు బ్రాంచి మేనేజరుగారి షికారుకు తోడ్పడినప్పుడు ఆ పేద కుటుంబానికి చెందిన అతను చనిపోయాడు. కాబట్టి ఆతనికి తగు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం ఏమయినా కృషి చేసిందా?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి —శ్రీ నీలాంబరరావుగారు 1500 రూపాయలు నష్టపరిహారం క్రింద యిచ్చారు. దానిమీది యిక ప్రభుత్వం నష్టపరిహారం విషయములో చర్య తీసుకోలేదు.

DEFECTIVE CONSTRUCTION OF POLICE QUARTERS AT SRIKAKULAM

159—

*305 Q.—Sri A. Vasudeva Rao (Kodada) :—Will the Minister for Home be pleased to state :

(a) whether a sum of Rs. 7.81 lakhs was paid on an adhoc basis by the A.P. State Police Housing Corporation to the Contractor who executed the work relating to the construction of Quarters at Srikakulam ;

(b) whether defects in construction like leakage of roof etc. were noticed ;

(c) if so, whether they have been rectified;

(d) the additional expenditure incurred for rectification of defects ; and

(e) the action taken against the contractor ?

The Mintster for Home (Sri M. M. Hasim) :—(a) Yes, Sir. The amount was paid under five successive bills being part payment of the work done by the Contractor, M/s Pundarikashudu and Sons., Visakhapatnam. These amounts were finally adjusted after check measurement.

(b) Yes, Sir, Out of 340 quarters constructed by the Contractor at Etcherla. Srikukulam District, 59 quarters showed signs of slight dampness at the bearing portions of the slabies of the quarters.

(c) The defects were rectified in the year, 1974.

(d) As the defects were rectified by the Contractor at his own cost, there was no additional expenditure to the Corporation.

(e) As the defects were rectified by the Contractor at his own cost. no further action was taken.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు:—ఒక కాంట్రాక్టరు ఎక్కడైనా ఒక బిల్డింగు కట్టిన తరువాత, ఒక బ్రిడ్జి కట్టిన తరువాత, అది పాడైపోతే ప్రభుత్వం ఆ కాంట్రాక్టరుచేత మళ్ళీ కట్టిస్తుందా? అసలు ఆ కాంట్రాక్టరు పేరేమిటి? ఇంతవరకు ఆ కాంట్రాక్టరు పై ఎందుకు చర్య తీసుకోలేదు?

మిస్టర్ స్పీకరు.—ఆ కాంట్రాక్టరు పేరు పుండరీకాక్షుడు అండ్ సన్సు అని చెప్పారు.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు:—కాంట్రాక్టరు కనస్ట్రక్షనులో పొరపాటు చేస్తే దానిని సరిదిద్దడమేనా రాష్ట్ర ప్రభుత్వంయొక్క పాలసీ. ఇకముందు ఇటువంటి పొరపాట్లు జరగకుండా ప్రభుత్వం కట్టుగిట్టమైన చర్యలు తీసుకొంటుందా?

Sri M.M. Hashim :—In future, there would not be such things.

Sri M. Venkaiah Naidu :—How can he say Sir ?

(శ్రీ) జి. లచ్చన్న:—ఆ కాంట్రాక్టరుకు అడ్వాన్సు పేమెంటు ఇచ్చి ఉన్నారు. చెండరులో అది కూడా ఒక కండిషను పెట్టుకున్నందువల్ల ఇచ్చారా? చెండరు ఇచ్చిన తరువాత అతనికి డబ్బు లేదని కనిక్కరించి ఇచ్చారా? చెక్ మెజర్‌మెంటు చేసి ఇచ్చారా? చెక్ మెజర్‌మెంటు చేసేప్పుడు అసలు ఆ డిఫెక్టు ఉందని తెలుసుకున్నారా లేదా?

Sri M.M. Hashim :—We have not made advance payment and the advance of the Contractor is there. If there are any defects, the Bill will not be paid. Here the contractor of his own accord rectified it and therefore..

Sri M. Venkaiah Naidu :—Suppose if any contractor in future commits mistakes in the construction of a Dam or a bridge, is it the punishment? Or are you going to penalise him by some other action?

Sri M.M. Hashim :—If there is anything, action will be taken.

(శ్రీ) సిహెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం):—7.81 లక్షలు అడ్‌హాక్ పేమెంట్ చేశారని అన్నారు. అడ్వాన్సు పేమెంట్ చేయలేదని అన్నారు. చెక్ మెజర్‌మెంట్ లేకుండా ఈ మొత్తం కంట్రాక్టరుకు ఇచ్చారా? ఎందుకు అలా ఇచ్చారు?

Sri M.M. Hashim :—The Corporation has no specific rules regarding the payment of adhoc payments to the Contractor as in the case of P.W.D works. The ad hoc payment to Contractor was made to the extent of work actually executed. The work was entrusted to the contractor by the Corporation under the guidance of the Architect employed by the Corporation by resolutions No. 80 and 95, dated 20-12-1979. The Architect employed an Engineer at the site for effective supervision of the work. In addition, the Corporation

has also got an Engineer at Srisailam for further supervision of the work. The Bills were checked by the Corporation staff at Srisailam before making any payment on them. The bills were required to be counter-signed by the Architect but this could not be done as the Proprietor of the Architect's Firm went abroad. To keep the tempo of the work, ad-hoc payments on the bills were made to the actual work done. The adhoc payment made were adjusted in the subsequent bills after scrutiny of the bills by the Architect and the Assistant Engineer and the Excutive Engineer of the Corporation. The ad-hoc payments made to the contractor by the Corporation are with reference to the conditions of the Agreement entered into with the Contractor, according to which the Executive Engineer and the Architect shall recommend payments at various stages of construction, thus eliminating the writing of complete measurement Book at the time of passing the bills.

(శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :—మెజర్ మెంట్స్ తీసుకోకుండా అడ్ హాక్ బేసిస్ లో కంట్రాక్టరుకు 7.8 లక్షలు ఇచ్చినట్లు చెప్పారు. 59 క్వార్టర్సు కన్ స్ట్రక్షన్ సరిగా లేనందువల్ల 1974 లో రెక్టిఫై చేయించామని కూడా మంత్రిగారు చెప్పారు. స్లాబ్ పోసిన తరువాత మరల రెక్టిఫై చేస్తే అది కుదరదు. Is there any provision to issue on an ad-hoc basis in the Corporation Rules? అసలు కంట్రాక్టరును శ్రీకాకుళం తీసుకువెళ్ళి ఆ మొత్తానికి చెక్ ఎందుకు ఇచ్చారు? ఆలా ఎక్కడైనా డిఫెక్టివ్ గా వుంటే రెక్టిఫై చేయటానికి ప్రయత్నిస్తారా?

Sri M. M. Hashim :—The leakage comes after the works. When the leakage came, he rectified it. How can he come in there?

Sri Ch. Kasaiah :—My information is that even to-day these police buildings are leaking. They are not worth living. The employees are very much suffering. So will the Minister, in some holidays during this Session, visit these buildings, inspect and report to this House?

(శ్రీ ఎమ్. ఎమ్. హాషిమ్:—చూస్తామండి.

(శ్రీ వడ్డె రంగారావు:—ఇంత సీరియస్ ప్రశ్నను తేలికగా తీసుకోనడానికి వీలులేదు. పోలీసువారి ఇల్లు అలాగ కడితే డిపార్టుమెంటువారు ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? గవర్నమెంటు పాలసీ ఇదేనా? ఏమిటీ అన్యాయం? ముఖ్యమంత్రిగారు దీనిని స్వయంగా చూసి తగు చర్య తీసుకుంటారా?

Sri M. M. Hashim:—I have already said that payments were made according to the terms of agreement and the amount was fully adjusted in the final bills. No loss was incurred by the Corporation. However, I assure the House that I will look into the matter and if there is any violation of the conditions of agreement or in the procedure, I will take necessary action. About the leakage also as the Hon'ble Member said I will go in the first chance and examine and inform the House.

Compensation paid to the Families of Deceased in the Recent Cyclone.

200—

*125 Q.—Sri Bhattam Srirama Murthy (Paravada):— Will the Minister for Revenue be pleased to state:

(a) the final figure of deaths due to the recent cyclone in Krishna, Guntur and other districts;

(b) the amount of compensation paid and the rate at which it was paid?

శ్రీ పి. గంగారెడ్డి (ఆబ్కారీ శాఖా మాత్యులు):—

(ఎ) 1977 నవంబరు నెలలో వచ్చిన తుఫానువల్ల మరణించిన వారి సంఖ్య పిల్లలతో కలిపి 9,783.

(బి) 5 సంవత్సరాలలోపు పిల్లల మినహా మరణించిన ఒక్కొక్కరికి రూ. 1,000 ల చొప్పున ఇప్పటి వరకు మొత్తం మీద రూ. 70,05,000 ల ఉచిత ద్రవ్య సహాయం అందచేయబడింది.

9-20 a.m.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— రకరకాలయిన అంకెలు పత్రికలలో వచ్చాయి. ఇది ఏ రకంగా ఎనెస్ చేశారు? ఏ పద్ధతిలో చేస్తున్నారు? 5 సంవత్సరాలలోపు ఉన్నటువంటి పిల్లలకు ఏమైనా కాంపెన్‌సేషన్ ఇచ్చారా? ఇస్తే ఏ రేటున ఇచ్చారు? ఎందుకు ఇవ్వలేదు? ఏ కారణం చేత ఇవ్వలేదు?

శ్రీ పి. గంగారెడ్డి:—5 సంవత్సరాల లోపు పిల్లలకు కాంపెన్‌సేషన్ ఇవ్వాలా వద్దా అని ఆలోచించి దానికి ఇవ్వకూడదు అని ఒక డెసిషన్ తీసుకున్నారు. ఆ డెసిషన్ ప్రకారం పిల్లలకు ఇవ్వలేదు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—డెసిషన్ తీసుకోవడం మాట నిజమే. కాని 7 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలు తుఫానులో చనిపోయినట్లయితే కనీసం వారికి నష్టపరిహారం కొద్దిగా ఇవ్వకపోవడం జరిగింది. అది బాగాలేదు. దీనిని పునరాలోచన చేస్తారా?

శ్రీ పి. గంగారెడ్డి :—దానికి ఆలోచన చేస్తాము.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు (పుయ్యూరు):— నష్టపరిహారం నాకు అంద లేదని మంత్రిగారికి ఏమైనా ఫిర్యాదులు వచ్చినవా? అటువంటివాటికి తిరిగి ఆలోచన చేసి నష్టపరిహారం ఇస్తారా?

శ్రీ పి. గంగారెడ్డి:—ఏ కేసులు అయితే అందలేదని వచ్చినాయో అవి ఎంక్వయిరీలో ఉన్నాయి. ఎంక్వయిరీ కాగానే ఇప్పిస్తాము.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు:— ఇప్పుడు కొంతమందికి కాళ్లు చేతులు విరిగి పని చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. వారికి మాత్రం నష్టపరిహారం ఇవ్వలేదు. వారికి ఇవ్వడానికి ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ పి. గంగారెడ్డి :—వారి విషయం చూస్తాము.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం):-ఈ విషయాన్ని గత సమావేశములలో మార్చి నెలలోనూ జూన్‌లోను జరిగిన సమావేశములలో 5 సంవత్సరాలలోపు పిల్లలు చనిపోయిన వారిని గురించి వారి విషయం తిరిగి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తే ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తామని అన్నారు. ఆ తరువాత ఏమైనా నిర్ణయం తీసుకున్నారా? ఆ తరువాత కాకుండా ముఖ్యమంత్రి ఆలోచన చేస్తుంటే మరల మీరు ఆలోచిస్తున్నారు అని క్రొత్త సమాధానం చెబుతున్నారా. ముఖ్యమంత్రిగారే ఆ గోజున సానుభూతిగా ఆలోచిస్తామని చెప్పారు. ఏమి ఆలోచించారు? 5 ఏళ్ళ లోపు వయస్సు ఉండి చనిపోయిన వారు కొద్దిమంది ఉంటారని ఇంకొక 10,20 లక్షలకన్నా ఎక్కువ కాకపోవచ్చునని, చనిపోయినప్పుడు పెద్ద బిడ్డ చనిపోయిందా చిన్న పిల్ల చనిపోయిందా అని ఆలోచించడం కాకుండా ముఖ్యమంత్రిగారు ఏమైనా ఆలోచించారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:- ఈ సంఖ్య 908 పిల్లలు. మరి ఇప్పుడు ఉండే రూల్సు ప్రకారంగా మన గౌరవనీయులైన సుందరయ్యగారు సెలవు ఇచ్చినట్లు అప్పుడు చెప్పివప్పుడు మేము ఆలోచిస్తామని చెప్పాము. ఇప్పుడు అంకెలు మొత్తం తీసుకొని ఇంత పెద్ద అంకె ఉంచే బాగుండదు, సాధ్యముకాదు అని ఆఫీసర్స్ అభిప్రాయం, అయితే దీనిని మేము తిరిగి కాబినెట్‌లో పెట్టడానికి నిర్ణయం చేశాము. కాబినెట్‌లో పెడతాము.

Cyclone Affected Areas in Srikakulam Dist. During November, 1977.

201—

*2-B. Q.—Sarvasri P. Sri Ramamurthy (Amudalavalasa), and K. A. N. Bhukta (Harischandrapuram):— Will the Minister for Revenue be pleased to state:

(a) the number of taluks affected by cyclone in Srikakulam District during November, 1977;

(b) the nature of damage occured and the relief measures taken so far by the Government; and

(c) the amount asked by the Collector, Srikakulam and the amount sanctioned so far?

శ్రీ పి. గంగారెడ్డి:—

(ఎ) 1977 నవంబరులో వచ్చిన తుఫానూ, వరదల వలన 13 తాలూకాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

(బి) వివరణ సభా సమక్షంలో ఉంచబడింది..

(సి) శ్రీకాకుళం కలెక్టరు సహాయ పనులకై రూ. 267 లక్షలు మంజూరు చేయవలసిందని కోరారు. ప్రభుత్వం సహాయ పనులకై రూ. 84.60 లక్షలు కేటాయించింది, కలెక్టరు కూడా ఉచిత సహాయం క్రింద రూ. 1-67 లక్షలు ఖర్చు చేశారు.

Statement Vide Answer to Clauses (B) of L.A.Q. No. 2-B(Starred)

CROP DAMAGED :

Name of the Crop	Extent damaged
	Acres
a) Paddy :	
Submerged	24,291
Lodged	18,791
Damaged	12,367
Sand cast	329
Eroded	14
b) Sugar cane	2,167
Lodged	1,976
c) Other crops damaged	336
Total :	60,261

Value of Loss Rs. 241.00 lakhs

Houses collapased :

a) Full	99		
b) Part	2,542		
CO Total :	2,641	Rs. 3.53 lakhs	

No. of Families affected :

a) Harijans	2,347
b) Girijans	4,236
c) Others	4,773
Total :	11,356
No. of live stock lost	238
Human lives lost	2
No. of Tanks damaged :	
a) Minor	484
b) Major	52

Besides there were damages to Roads, Bridges, Buildings etc.

DETAILS OF LOSSES AND APPROXIMATE VALUE :

	Amount in lakhs
1) Loss of Agricultural Products etc.	363.16
2) Loss of Public Property	4.25
3) Loss of Industry	0.11
4) Loss of Public works	202.13
5) Loss of Public utilities	6.00
Total :	575.65

COST OF RESCUE AND RELIEF PROVIDED :

a)	Cash Relief paid for house damages	Rs.	1,17,585/-
b)	Red Cross Society grant		400/-
c)	Cash relief paid to the two families of the deceased		2,000/-
d)	Cost of 757 quintals of FCI rice and rice purchased locally		1,25,534/-
e)	Cost of 500 Q. of wheat taken delivery from FCI		65,730/-
	Total :		3,11,249/-

37,500 bamboos were supplied by obtaining from Forest Department for restoration of damaged houses free of cost. 2,800 Litres of Milk was distributed by obtaining from Dairy Development Corporation, Srikakulam. 392 Kgs. of Bread and 55 Q. of rice were supplied by obtaining from local Bakeries and Rice Millers to the villagers who were in distress. Medical Relief was provided to men and cattle. 366 new cloths donated by the Andhra Handlooms Weavers Co-operative Society Ltd., Srikakulam distributed through the Revenue Divisional Officer, Parvathipuram in Cyclone affected areas. 317 old garments collected by the scouts distributed in Salur Taluk.

A Statement showing the progress of relief works taken up in Srikakulam district is enclosed.

PROGRESS REPORT OF NOVEMBER, 1977 CYCLONE RELIEF PROGRAMME.

Sl. No.	Name of the Officer	Scheme	Estimated cost of the works sanctioned.	Amount released.	Expenditure.	Balance
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1.	Block Development Officer	.. M.I. Tanks	6,00,000	6,00,000	5,60,000	40,000
2.	Executive Engineer, panchayat Raj, Srikakulam.	Roads	17,00,000	16,30,000	16,30,000	..
		Buildings.	4,00,000	3,80,000	3,80,000	..
		D.W. Wells	10,000	10,000	10,000	..
3.	Executive Engineer, R. & B., Srikakulam.	.. Roads	2,93,800	2,00,000	2,00,000	..
4.	Executive Engineer, I & P.D., Srikakulam.	.. Irrigation	28,00,000	28,00,000	28,00,000	..
5.	Executive Engineer, I & P.D., Parvathipuram.	.. Irrigation	29,64,346	9,50,000	9,50,000	..

శ్రీ పి. శ్రీరామమూర్తి :—గవర్నమెంటు ఇచ్చిన రిపోర్టు ప్రకారంగానే చూస్తే ఇంచుమించు 7 కోట్ల విలువగల ఆస్తి నష్టమయింది. సైక్లోనులో 18 తాలూకాలు ఎఫెక్టు అయ్యాయి అని మంత్రిగారి జవాబులోనే చెబుతున్నారు. మూడు కోట్ల రూపాయలు రిలీఫ్ వస్తేనే ఆ జిల్లా మళ్ళీ మామూలు స్వరూపానికి వస్తుందనే నిర్ణయానికి కలెక్టరుగారు ఆదేశాలు పంపడం జరిగింది. కాని చాల మినిమమ్ ఎమౌంటు అక్కడికి పంపించారు. 80 లక్షలు మాత్రమే పంపారు. రిమెయినింగు ఎమౌంటు పంపిస్తూ అక్కడ ఉన్నటువంటి డేమేజిడ్ వర్క్సు అన్ని ఫుల్‌ఫిల్ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి :—మొత్తం తుఫాను ఏమి నష్టము జరిగినదో అది అంతా చేయడానికి వీలులేదు. అయినప్పటికి మేము చేసుకుంటూనే పోతున్నాము. అయినంతమటుకు చేయడానికి చూస్తూనే ఉన్నాము.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—ఇరిగేషన్ సోర్సెస్‌కి 29 లక్షలు అడిగారు. కాని రిలీజు చేసింది చాల స్వల్పము. 18,000 రిలీజు చేశారు. కనీసం ఇప్పుడు ఇరిగేషన్ సోర్సెస్ అయినా రెక్టిఫై చేయడానికి వెంటనే 25 లక్షలు వస్తే నేగాని సరిపోదు. అది అయినా రిలీజు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి :—కలెక్టరుగారు ఇరిగేషన్ సోర్సెస్‌కి అడిగింది 14 లక్షల 10 వేల 750. దీని విషయం కూడా ఇప్పుడు....

శ్రీ గౌతు లచ్చన్న :—ఇది పోస్టుపోన్ చేసి రెవెన్యూ మంత్రిగారు వచ్చిన తరువాత....

శ్రీ పి. గంగారెడ్డి :—నేను సమాధానం చెబుతానండి.

శ్రీ గౌతు లచ్చన్న :—చరిత్ర చెప్పాలి సర్.

శ్రీ పి. గంగారెడ్డి :—చరిత్రా.

శ్రీ గౌతు లచ్చన్న :—ఉన్నది దానికి.

శ్రీ పి. గంగారెడ్డి :—నేను సమాధానం చెబుతాను. దీని విషయం క్రింద ఇప్పుడు ఇచ్చాను. ఇప్పుడు రిలీజు చేశాము. మేము అవసరమైంది రిలీజు చేస్తాము.

శ్రీ గౌతు లచ్చన్న :—ప్రశ్నలో 25 లక్షలు కలెక్టరు అడిగితే 19 వేలే ఇచ్చారు. సమయానుకూలంగా ఆలోచిస్తామని సమాధానంగా తీసుకోమంటే అది తప్పు అభిప్రాయం కలుగుతుంది. అంతే కాకుండా ఇప్పుడు 18 తాలూకాలు అన్నారు. ఆ తాలూకాల పేర్లు ఇవ్వలేదు. 18 తాలూకాలలో పంటపోయినా ఎన్ని గ్రామాలలో జప్తులు జబరదస్తీలు చేసి శిస్తులు వసూలు చేస్తున్నారో చెప్పగలరా ?

శ్రీ పి. గంగారెడ్డి :—నేను 18 తాలూకాలు అన్నాను. వాటి వివరాలు ఉన్నాయి. తమరు ఆదేశిస్తే నేను చదువుతాను.

శ్రీ గౌతు లచ్చన్న :—రెవెన్యూ మినిస్టరుగారు వచ్చిన తరువాత తీసుకోవడం మంచిది.

మిస్టర్ స్పీకర్ :—పోస్టుపోన్ చేస్తాను.

Desalination of Lands Affected by the tidal wave

202—

*1120 Q — Sri V. SobhanadreswaraRao (Vuvyuru)[1]—Will the Minister for Revenue be pleased to state[1]

a) the measures undertaken by the Government for de-salination of lands affected by the tidal wave; and

b) the total extent of land sand cast by the tidal wave and the steps taken to reclaim the land ?

(శ్రీ పి. గంగారెడ్డి :—(ఎ) భూములలోని చవుడును తీయడానికి ఈ క్రింది చర్యలను చేపట్టడం జరిగింది.

(1) భూములను చదునుచేసే పనులను మెరుగు పరచడానికి నీటిపారుదల, మురుగు పారుదల కాలువలను బాగుచేయడానికి, నీటి గొట్టాలలో నిండిన ఒండ్రును తీసివేయడం వంటి అవసరమైన చర్యలు తీసుకొనబడ్డాయి.

(2) నీటిని వదలి శుభ్ర పరచడానికి రెండవ వరి పంటను వేయడానికి నీటిపారుదల శాఖ ద్వారా నీరు సరఫరా చేయబడినది.

(3) భూమిని తిరిగి సేద్యార్హం చేసే పనిని రైతులు త్వరితంగా చేసేందుకు వీలుగా వారికోసం ట్రాక్టర్లను సమీకరించి సిద్ధంగా ఉంచడం జరిగింది.

(4) చవుడు తగ్గించేటువంటి పచ్చి ఎరువు పంటను వేయవలసినదిగా రైతులకు సలహా ఇవ్వడం జరిగింది. ఈ పంటలను పండించడానికి రైతులకు 829 టన్నుల డైంచా విత్తనాలు 87 టన్నుల జనుము విత్తనాలు పంపిణీ చేయబడినది.

(5) చవుడు దేలిన భూములను సేద్యార్హం చేసేందుకు గాను నష్టపోయిన రైతులకు వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులు రుణాలను మంజూరు చేశాయి. ఎకరానికి రూ. 100లు మించకుండ చవిటి ప్రాంతాలను సేద్యార్హం చేసేందుకు ప్రభుత్వం ఇన్నాళ్ళు, పేద రైతులకు 50 శాతం సబ్సిడి మంజూరు చేసింది.

(బి) ఉప్పెన వల్ల దెబ్బతిన్న ప్రాంతంలో ఇసుక మేటవేసి ప్రాంతం అతి తక్కువ. అయినా కొంత ఒండ్రుపేరింది. కొన్ని చవిటి నేలలుగా మారాయి.

(శ్రీ వి. తంగారావు :—ఈ ఉప్పెన దెబ్బ తిన్న భూములలో చౌడు తీయడానికి ప్రయత్నం చేస్తామని చెబుతున్నారు. ఇప్పటికే వ్యవసాయ తరుణం మించి పోయింది. వ్యవసాయమూ రైతులు చేస్తున్నారు. దానికి కావలసిన ఏర్పాట్లు దివి తాలూకాలోగాని, బంధరు తాలూకాలో గాని ప్రభుత్వం ప్రత్యేకంగా చేయలేదు. ఇంతవరకు ఏమీ చేయలేదు. కాని తక్కావి రుణాలు ఇస్తామని మనవి చేశారు. నిజమే. కాని పేమెంట్లు జరగలేదు. ఇది వాళ్ళ స్థితి. అందువల్ల ఈ తక్కావి రుణాలలో 50 శాతము ఇచ్చే నిమ్మతి మీరు ఏమి నిర్ణయించుకున్నారో తెలపు ఇస్తారా ?

(శ్రీ పి. గంగారెడ్డి :—50 శాతము సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం చేశారు.

(శ్రీ వడ్డి రంగారావు :— ఎంత భూమి ఉన్నవారికి, ఏ భూమి ఉన్నవారికి, సన్నకారు రైతులకు ఎంతెంత అనే డెఫినిషన్ ఉన్నదా?

(శ్రీ పి. గంగారెడ్డి:— మార్జినల్ ఫార్మర్సు, స్మాల్ ఫార్మర్సుకు డెఫినిషన్ ఉంది. దీని విషయంలో వారు అనుమానపడవలసిన అవసరం లేదు.

Eradication of Unemployment.

204—

*627 Q.—Sri Bhattam Srirama Murthy :—Will the Minister for Labour and Employment be pleased to state:

(a) whether the Central Government has consulted the State Government on the question of implementation of their plans for progressive eradication of unemployment in the country;

(b) if so, the details of the Central plans; and

(c) the way by which it will be a benefit to the State?

(శ్రీ జి. వెంకటస్వామి (కార్మిక ఉపాధికల్పన శాఖామాత్యులు):— (ఎ), (బి) మరియు (సి): 1978—83 మధ్యకాలిక ప్రణాళిక విషయంలో జాతీయస్థాయిలోగాని, రాష్ట్ర స్థాయిలోగాని తుదినిర్ణయం తీసుకోవడం జరుగ లేదు అయితే, ఏకీకృత గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడానికి సంబంధించి కేంద్రప్రభుత్వంకొన్ని సూచనలను అందజేసింది, ఈ కార్యక్రమాల వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగవసతి పెర్పడుతుంది ఈ మార్గదర్శక సూత్రాలను అనుసరించి రాష్ట్రప్రభుత్వం కూడా ఏకీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తున్నది.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— ఇప్పుడు గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలకు ఏవో కొన్ని సూచనలు చేశారని చెప్పారు. ఆ సూచనలు ఏమిటి ? ఎంత డబ్బు ఖర్చు చేయాలని అనుకుంటున్నారు ? దానివల్ల ఏమాత్రం ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి అనుకుంటున్నారు ? వాటిని తిరిగి రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాము అంటున్నారు కదా దానికోసం తీసుకున్న చర్యలు ఏమిటి ?

(శ్రీ జి. వెంకటస్వామి :—కొన్ని డెవలప్‌మెంట్ పనులలో ఇవ్వడం జరిగింది.

1. Individual minor irrigation works
2. Community irrigation works including drainage
3. Agricultural demonstrations
4. Land development by soil conservation
5. Soil reclamation and improvement
6. Distribution of Milch animals
7. Horticulture
8. Fisheries
9. Seri-culture

10. Farm Forestry
11 Bee-keeping.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—దాని వివరాలన్నీ చదవడం కష్టం అయితే మాకు సర్కులేట్ చేయడానికి మంత్రిగారు నిర్ణయం తీసుకుంటారా? ఈ అభివృద్ధి కార్యక్రమం రాష్ట్రంలో ఎప్పుడు పారంభం అవుతుంది? ఎంత? డబ్బు ఖర్చు పెట్టదలచుకున్నారు? ఎంత నిరుద్యోగం పోతుంది? లేక ఎన్ని ఉద్యోగాలు సాధిస్తారు దీనివల్ల ?

శ్రీ జి. వెంకటస్వామి :—వారు అడిగిన వివరాలు తప్పకుండా అందరికి అందజేస్తాను. 1978–79లో ఆ స్కీము ప్రారంభం చేస్తాము. మళ్ళీ ప్రశ్న వేస్తే వారికి పూర్తిగా చెపుతాను. ఎస్.ఎఫ్.డి.ఏ. బ్లాకులు 80, సి.ఎ.డి. బ్లాకులు 46 డి.పి.ఏ.పి. బ్లాకులు 43. మొత్తము మన ప్రభుత్వము 172 బ్లాకులను నిర్ణయిస్తే..

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—ఎస్.ఎఫ్.డి.ఏ. అంటే స్మాల్ ఫార్మర్స్ డెవలప్ మెంటు ఏజన్సీనా ?

శ్రీ జి. వెంకటస్వామి:—అవునండి. పైన చదివినటువంటి ఎస్.ఎఫ్.డి.ఏ, సి.ఎ.డి, డి.పి.ఏ.పి. కలిపి మొత్తము 168 బ్లాకులు తీసుకోబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వము 172 బ్లాకులు తయారుచేసి పంపితే కేంద్రప్రభుత్వము 168 బ్లాకులకు మాత్రమే శాంక్షను ఇచ్చింది. Under this programme, the following assistance is available from the Government of India during 1978-79 S.F.D.A. Blocks Rs. 5.00 lakhs, D.P.A.P. Blocks Rs 5.00 lakhs each with (Rs 4.00 lakhs from Government of India) matching contribution of Rs 100 lakhs from State Government. C.A.D. Blocks Rs 5.00 lakhs.

9.40 a. m.

Keeping in view the guidelines issued by the Government of India, this State Government have selected 172 Blocks for implementation of the programme. But the Government of India have allotted only 168 Blocks for the implementation of the above programme. While selecting the Blocks for the implementation of the programme the Government of India have suggested the following criteria to be kept in view :

It might be logical to allot Blocks more or less on a pro-rata basis to each district covered at present under SFDA, DPAP and CAD.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మేము అడిగినది వేరు, వారు చెప్పేది వేరు. పశ్నలో స్పష్టముగా if so the details of the Central plans అని ఉంది. ఇప్పుడు మరల కొత్తగా ఏమి ప్రశ్న కాదు. అందులోనే ఉన్నది. ఒకవేళ మీ దగ్గర వివరాలు లేకపోతే తరువాత పంపించండి, మాకు ఆభ్యంతరము లేదు. మొత్తము ఈ స్కీముకు ఎంత ఖర్చవుతుంది, ఎన్ని ఉద్యోగాలు కల్పించబడతాయో

శ్రీ జి. వెంకటస్వామి :—వారు స్పెసిఫిక్ ప్రశ్న వేస్తే ఖర్చు వివరాలు చెప్పడానికి నేను తయారుగా ఉన్నాను.

(శ్రీ) కాట్టం శ్రీరామమూర్తి :-తమరు ఇంటరుఫియర్ కావాలి. అడిగిన ప్రశ్న దేనికి? నిరుద్యోగ నిర్మూలన చేసేదానికి. ఇది ప్రోగ్రసివ్‌గా రిమూవ్ చేసే దానికి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏదయినా పథకము ఇచ్చిందా, సూచన చేసినదా? రాష్ట్ర ప్రభుత్వముతో సంప్రదింపులు చేసినదా? ఇది నిరుద్యోగనిర్మూలనకు, దీనివల్ల ఏ మాత్రము ఉద్యోగావకాశాలు కల్పించబడతాయి? ఈ విషయం వివరంగా ఆటోమేటిక్‌గా రావలసిన సప్లిమెంటరీ. క్రొత్తగా వేసినది కాదు. కాబట్టి ఈ వివరాలు వారిదగ్గర లేకపోతే ఆఫోగట్టా తరువాత ఇస్తామనిచెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :—వారు అడిగిన డిటెయిల్స్ యివ్వండి.

Sri S. Jaipal Reddy:—Because all these remarks put to-gether denote philosophically, a defection.

Mr. Speaker:—I am not concerned with the organisation. I am concerned with the leader of the House.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

Re: Alleged Molestation of five girls of Government Children's Home, Gudur.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : —అధ్యక్షా, నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా నేలటూరు గ్రామములో స్త్రీ సంక్షేమ శాఖవారిచే నడుపబడుతున్న చిల్డ్రన్స్ బోర్డింగ్ హోం వుంది. అందులో అనేకమంది 16 సంవత్సరాల లోపు బాల బాలికలు ప్రభుత్వ రక్షణ క్రింద చదువుకుంటున్నారు. ఇటీవల్ల అక్కడ దారుణమైన సంఘటన జరిగింది. ఒకరోజున నాకు ఒక పిటిషను వచ్చింది. అందులో కొంతమంది విద్యార్థినులు సూపరింటెండెంటుగా ఉన్న ఆమె భర్త అని చెప్పబడే వ్యక్తి మమ్ముల్ని చెరిచాడని సంతకాలు పెట్టి నాకు పంపారు. నేను దానిపై ఎంత వత్తిడి తెచ్చినా నిజమనేది కనుక్కోవడం జరిగింది. ఒక తండ్రిగా ఉన్న వ్యక్తి వచ్చి ఫలానా అమ్మాయి నాకు చెప్పింది మీకు పిటిషను ఇచ్చారట, సబ్ కలెక్టరుకు, డిఆర్ వోకు పోలీసు డిపార్టుమెంటుకు కూడా ఇచ్చారట. వ్యక్తిగతంగా కలుసుకుని విజ్ఞప్తులు చేసుకున్నప్పటికీ ఫలితం లేనందున మీరు చూడాలని చెప్పడం జరిగింది. దానిపై నేను బోర్డింగ్ హోంకు వెళ్ళి విద్యార్థినులను విచారిస్తే వారు చెప్పిన మాటలు చాలా హృదయవిదారకంగా ఉన్నాయి అందులో సంతకం పెట్టినవారు పిటిషనులోని విషయాలు వాస్తవమని మేము పిటిషను పెట్టిన తరువాత సూపరింటెండెంటు ఇంకా హింసిస్తున్నదని సూపరింటెండెంటు భవనం చూడండి, విదేశీ మద్యం దొరుకుతుందని అన్నారు. ఈ ఇన్సిడెంటు జరిగిన వారం రోజుల తరువాత కూడా అక్కడ విస్కీ బాటిల్సు బీరుబాటిల్సు ఖాళీ పడివున్నాయి అక్కడ పరిస్థితిని నేను చూచాను. తరువాత ఎస్పీ గారికి కలెక్టరుగారికి తెలియచేశాము. అక్కడ ఉన్న అనాధలు, వారు తమపై అత్యాచారం జరిగిందని పిటిషను పెట్టుకుంటే కలెక్టరు కాని, డిఆర్ వో కాని పోలీసువారు కాని చర్య తీసుకోలేదు. They should have removed

these girls to the Hospital immediately and got them examined. But I have seen that no examination was conducted against the alleged rape. ఇన్ని రోజులైపోయిన తరువాత పరిస్థితి ఎట్లా ఉంటుందో మీకు తెలుసు. కలెక్టరు మాలెస్టేషను అని ప్రకటన చేశారు. మేము నోటీసులో ఎలెజ్డ్ రేప్ అండ్ మాలెస్టేషను అంటే అలెజ్డ్ రేప్ అనే మాటలు తీసివేసి మాలెస్టేషన్ అని ఉంచారు. మేము యిచ్చిన మాటలను ఎట్లా మార్చారో నాకు తెలియకుండా వుంది. కలెక్టరు ప్రభావంవల్ల జరిగిందా, పైపిస్టు పొరపాటా మాకు తెలియదు. కాని సభ్యులు తమ నోటీసులో వాడిన పదాలు తీసివేయడం అన్యాయం. విద్యార్థినులు పెట్టుకున్న పిటిషన్ మీకు ఇవ్వడం జరిగింది. పిటిషనులోని విషయాలు చదివి వినిపిస్తాను—నెల్లటూరు చిల్డ్రిన్స్ హోం సూపరింటెండెంటు డిఎస్‌డి. పుష్పలీల భర్త ప్రశాంత్ మమ్ములను మానభంగం (రేప్) చేసినాడు. ఇది సూపరింటెండెంటు పుష్పలీలకుకూడ తెలిసే జరిగింది. మాకు ఇచ్చే ఆహారం కనీస అవసర వస్తువులు ఏమీ సక్రమంగా అందకపోగా మాకు ఇలాంటి అన్యాయములు జరిగినవి. మాకు ఎవరికి ఆరోగ్యము బాగు లేకపోయిన ఎటువంటి జబ్బు వచ్చినప్పటికిని కనీస వైద్య సౌకర్యములుకూడ కల్పించడం లేదు. ఈ మధ్య మమ్ములను హింసించడం బాధించడం ఎక్కువయినది. మాకు జరుగుతున్న పై అక్రమాల నన్నింటిని ఒంగోలులో వున్న ఆర్ ఏడి, ఉమెన్ వైల్డ్ వెల్ఫేర్ ఆఫీసరుగారికి తెలియచేశాము. ఆమె వచ్చి ఎలాంటి చర్య తీసుకొనలేదు. చిల్డ్రిన్ హోంలో ఉన్న సూపర్నెంటు భర్తను హోంనుంచి బయటికి పంపించలేకపోయినది రిపోర్టు యిచ్చినప్పటినుంచి మమ్ములను బాధించడం ఎక్కువైనది. మాకు జరిగిన అన్యాయములను మా తల్లిదండ్రులకు, బి.డి.వోగారికి, తహసిల్దారు, సబ్-కలెక్టరు. కలెక్టరు, ఆర్‌డివో, ఎస్‌పి, జిల్లా కలెక్టరు, జిల్లా విమెన్స్ ఆఫీసరుకు, గూడూరు రూరల్ సబ్‌ఇన్స్‌పెక్టరుగారికి తెలియచేసుకున్నాము. వారందరు వచ్చి మాకు జరిగిన అన్యాయములు విని మా సూపరింటెండెంటు ఐన పుష్పలీలపైన ఆమె భర్తపైన ఎలాంటి చర్యలు తీసుకొనలేదు. మా తల్లిదండ్రులు హైదరాబాదులో ఉన్న రాష్ట్ర హోం అధికారికి టెలిగ్రాంద్వారా తెలియచేసుకున్నారు. పై అందరికి తెలియచేసుకున్నప్పటికి ఎలాంటి చర్య తీసుకోనందువలన ఇచ్చట సూపరింటెండెంటుగారి బెదిరింపు చర్యలు ఎక్కువయినవి. మాకు ఏమి జరుగుతుందో అని మేము భయపడుచున్నాము. గత్యంతరము లేని పరిస్థితులలో ఆఖరి ఆధారముగా తండ్రిలాంటి రాష్ట్ర ముఖ్య మంత్రిగారి ఐన మీకు వివరముగా తెలియజేసుకుంటున్నాము. ఈ హోంకు స్కూలుకు మూడు మైళ్లు దూరం ఉన్నందున ప్రతిరోజు నడిచిపోవలెను. మా యందు దయ వుంచి ఈ హోంను ఎప్పటివలెనే గూడూరుకు మార్పించవలసిందిగా మిమ్ములను మిక్కిలి ప్రార్థించుచున్నాము. వెంటనే ఈ చర్య తీసుకొని మాకు తగిన న్యాయం చేకూరుస్తారని మమ్ములను ఈ బాధలనుండి విముక్తి పరుస్తారని మిమ్ములను ప్రార్థించుచున్నాము. ఈ విధంగా వారి సంతకాలు పెట్టి పిటిషను పంపారు.

తీవ్రమైన విషయమయినప్పటికి ఇప్పటివరకు కనీసము జిల్లా అధికారులకు చీమకుట్టినట్లు అయినా లేదు. ఆమెను ట్రాన్సఫర్ చేస్తాము సస్పెండు చేస్తాము

అన్నారు. When a case of rape or a case of molestation, comes and when the girls reported, the Govt. should take immediate action. That is the Practice. . తక్షణమే ఆమెను సస్పెండ్ చేయడము వారిని హాస్పిటల్‌లో చేర్పించడము ఈ రెండూ జరగవలసివున్నాయి. కాని ఇంత ఆలస్యము జరగడానికి కారణము ఏమిటి? ఎవరు దీనికి బాధ్యులు. ప్రశాంత్ అనే వారు ఆమె భర్త. ఈ బోర్డింగ్ హౌస్‌లో మగవారు వుండవచ్చునా? కొన్ని రోజులుగా ఆమె భర్త అక్కడ ఎట్లా వుండగలిగారు? ఈ విషయాలమీద సమగ్రమైన న్యాయ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రిగారిని, సంబంధించిన మంత్రిగారిని కోరుతున్నాను. ఈ శాసనసభమూలంగా ఒక హౌస్ కమిటీని ఏర్పాటుచేసి ఆ పిల్లల తల్లి తండ్రులను పిలిపించి చెప్పాలని. తగు చర్య తీసుకొంటున్నట్లు ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

(శ్రీ సి. హెచ్. కాశయ్య:— అధ్యక్షా, ఈ ప్రభుత్వము అధికారములోకి వచ్చిన తరువాత ఏమి వైపరీత్యమో కాని ప్రతి రోజు రేప్. మోలెస్టేషన్ అని చూస్తున్నాము. రాష్ట్రములో ఏదో ఒక పట్టణములో, ఏదో ఒక పార్శ్వంతములో ప్రజలదృష్టిలోxxx ఇది ఈవైపరీత్యానికిగల కారణము ఏమిటో, రాష్ట్రప్రభుత్వము ఎందుకు పట్టించుకొన లేదో....

(శ్రీ కె. వెంకట్రామయ్య మరియు ఇతర గౌరవ సభ్యులు :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్....

మిస్టర్ స్పీకర్:— మన కెందుకు?

(శ్రీ సి. హెచ్. కాశయ్య:— దీనిపైన ఒక హౌస్ కమిటీని వేసి విచారణ చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker;— That s entence must be expunged from the records.

(శ్రీ పి. జనార్దనరెడ్డి (కమలాపూర్) :—ఈ హౌస్‌లో నిజము చెప్పడం కూడ తప్పు అంటే అది చెప్పము.

మిస్టర్ స్పీకర్ :—వారు చెప్పింది వాస్తవమైతే వుండవచ్చు. అది కాదు

(శ్రీ యస్. జయపాల్ రెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

(శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (హిమాయత్‌నగర్) :—సీరియస్ నెస్ ఆఫ్ ది సిట్యుయేషన్‌ని దృష్టిలో పెట్టుకుని చెప్పండి. మీరు చిక్కాకు పడితే లాభము లేదు.

మిస్టర్ స్పీకర్ :—ప్రతిరోజు రేప్ జరుగుతున్నది అని చెప్పేదానికి నేనే అడ్డు చెప్పడము లేదు. అది వారి అభిప్రాయమై వుండవచ్చుగాక అనేదిపారపాటు అని చెబుతున్నాను. మీరు రికార్డు తీసి చూడండి.

---

xxxExpunged as ordered by the Chair.

(శ్రీ పి. జనార్దనరెడ్డి :—ఈ గవర్న్‌మెంటు వచ్చిన తరువాత అన్నారు.

మిస్టర్ స్పీకర్ :—ప్రతి రోజు రేప్ జరుగుతోంది, రయిటింగ్ జరుగుతోంది అనేదానివరకు ఏమీ అనలేదు. కావలసివుంటే రికార్డు చూడండి.

(శ్రీసిహెచ్. కాళయ్య:— xxxxఅనడము లేదు నేను. I am not accusing the Government.

(శ్రీ జి. గౌతులచ్చన్న :—రికార్డులో వుంటే ఎక్స్‌పంజ్ చేయండి.

(శ్రీ సిహెచ్. కాళయ్య :—హౌస్ కమిటీని వేసి విచారణ చేయాలి.

(శ్రీ యస్. జయపాల్ రెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. స్పీకర్ గారు మనకెందుకు అన్నారు.

(శ్రీ పి. శేషావతారం:—మనకు అంటే హౌస్ అని.

(శ్రీ యస్. జయపాల్ రెడ్డి :—ఫ్రైడ్ అనే సైకాలజిస్టు స్లిప్ ఆఫ్ ది టంగ్ లేదు, అది ఏదో సబ్ కాంషస్‌గా వస్తుందని అన్నారు. స్పీకర్ గారు ఒక అధికార పక్ష సభ్యుని ఉద్దేశిస్తూ మనకు ఎందుకు అన్నారు. ఈ విధంగా స్పీకర్ గారు అనడము మొదటిసారి కాదు. ఇంతకుముందు మేము ఉపేక్షించాము. మా సభ్యులలో ఒక ఆందోళన వుంది. మాకు అన్యాయము జరుగుతోందనే అభిప్రాయాన్ని కన్‌ఫరమ్ చేసే పద్ధతిలో ఇది వుంది. ఇప్పటినుంచి కొంచెము జాగ్రత్తగా వుండాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—వారు అట్లా అనుకొని ఆపోహ పడవలసిన అవసరం లేదు. నేను యిక్కడ కూర్చొన్న తరువాత ఏ పార్టీకి సంబంధించి మాట్లాడ లేదు. మాట్లాడదలచుకొనలేదు. హౌస్‌కి ఎందుకు అని అన్నాను. తప్పుడు అభిప్రాయంతో వుంటే అది కాదని చెబుతున్నాను.

(శ్రీ సిహెచ్. కాళయ్య :—ఒక హౌస్ కమిటీని వేసి ఈ సంగటన పైన విచారణ చేయాలని కోరుతున్నాను.

(శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, నేను ఆలేజ్డు రేప్ అని యిచ్చాను అలేజ్డు మోలెస్టేషన్ అని మాత్రమే యివ్వలేదు. ఏ ముంది బాలికలను రేప్ చేసిన తరువాత, ఆ సూపరింటెండెంట్ భర్త అనిఅడేవారు రేప్ చేసిన తరువాత ఆ బాలికలను వెంటనే హాస్పిటల్‌కు తీసుకుపోవాలి, వెంటనే తీసుకుపోయివుంటే ఆ ఏగురిని రేప్ చేసినట్లు ముఖవుఅయి వుండేదేమో. ఇవ్వాళ్ళ తరువాత తీసుకుపోయినట్లు వున్నారు. నలుగురిని కాకుండా ఒక్కరిని రేప్ చేసినట్లు మెడికల్ రెప్ట్ లో తేలినట్లుగా నిన్న సాయంత్రము గూడూరులో అందినవార్త. దురదృష్టకరమైన వార్త. ఇక ఆక్కడ యిచ్చే ఆహారము. ఈ సూపరింటెండెంటే కాకుండా మరొక ముగ్గురు మగవారు కూడ

xxxExpenged as ordered by the Chair

వుంటూ పిల్లలకు యిచ్చే ఆహారములో వారు కూడ భాగము పంచుకుంటూ వున్నారు. అక్కడ ఇట్లా మగవారు కూడ వుండి అక్కడున్న అమ్మాయిలను మేట్రన్ పిలుస్తోందని చెప్పడము, వాళ్లు వచ్చిన తరువాత ఏదో చేయడము, ఆ పిల్లలు కేకలు వేస్తూ బయటకు పరుగెత్తడము జరుగుతోంది. వారికి కాళ్ళు వత్తమనే వారు. వత్తకపోతే బాధ. ఇది చౌన్‌కి దూరముగా వుండుటవల్ల ఈ విషయాలేమీ బయటకు రాలేదు. నేలటూరు అనే గ్రామములో పెట్టారు. గూడూరు చౌన్‌లో పెట్టివుంచే యిటువంటి పరిస్థితి రాదేమో ? అక్కడనుంచి వారు చెన్నూరు అనే గ్రామానికి హైస్కూలుకు నడచిపోవాలి. దారిలో ఏమీ జరిగినా జరిగే దానికి అవకాశము వుంటుంది. ఇది దురదృష్టకరమైన సంఘటన. సూపరింటెండెంట్ భర్త రేప్ చేస్తూ వుంచే ఆమే ఊరుకున్న విషయము వుంది. విచారణకు చిన్న ఆఫీసరు చాలదు. కన్సరన్డు డిపార్టుమెంట్ సెక్రటరీ గారిచేత వెంటనే విచారణ జరిపించి చర్య తీసుకుని ఆ పిల్లల తలిదండ్రులకు నమ్మకము కల్గించాలి. ప్రజలకు నమ్మకం కల్గించవలసిన బాధ్యత మన మీద వుంది. అన్ని పక్షాలకు ఆమోదయోగ్యమైన ఒక బ్రహ్మాండమైన ప్రకటన చేయాలని, ప్రజలకు నమ్మకమైన ప్రకటన చేయాలని కోరుతున్నాను.

Sri M. Venkaiah Naidu:—This is a matter which concerns the entire House and therefore, I request the Hon'ble minister to request the Chief minister to make a statement.

*Smt. Roda Mistry:—Mr. Speaker sir, that is not necessary. The
10-30 a.m. Department is under me end as responsibla Minister of the Cabinet there is no reason to transfor now.

Sri M. Venkaiah Naidu:—This involved law and order question also. This is a very serious matter.

Mr. Speaker:—Let the Minister make the statement.

Smt. Roda Mistry :— 1. The collector, Nellore has reported that during his visit to Gudur 4—8—1978, four girls belonging to Children's Home, Nallatur near Gudur led by on Kumpamidi Laksmi Devi met him at about 11.30 p.m. and explained about the alleged harrassment and misbehaiour of the Superintendent of the home who was staying in the premises of the Home itself. He immediatly rushed to the Chidren's Home along with the District Revenue Officer, Nellore Sub-Collector and Thasildar, Gudur made enquiries into the matter and finding the husband of the Superintendent absconding since a week, pacified the children and got them admitted back the Home. Some of the residents of the area, who were present at the time of his visit, testified about the good work of the Superintendent and as the girls also did not mention about the rape ect. no drastic action was contemplated on the spot. The District women and child welfare

Officer, Nellore who was capming at Gudur on 4-8-1978 was instructed to set right to things and to warn the Superintendent to becare ful in future.

Again on 7-8-1978 there was a reprcsentation that the Superiniendent of the Home was not that innocent and that she was also having some hand in the alleged misbehaviour of her husband towards the inmates of the Home. The Collector, therefore, instructed the District Woman and Child Welfare Officer, Nellore, to transfer the Superintendent of the Home immediately to a far off place and conduct a detailed enquiry into the matter. The District Woman and Child Welfare Officer recommended after preliminary enquiry, to the Regional Assistant Director of Woman and Child Welfare on 9-8-1978. placing the Superintendent Smt. D. Pushpa Leela under suspension. The watchman of the Home was ousted from service and transfer of some of the staff in the Home was also given effect to. On the complaints given by (1) M. Lakshmi Padma Leelavathi, (2) Yeluru Sudharani (3) Pamidi Lakshmi Divi, (4) Jakkamreddy Padmavathi, (5) Damperla Sarada and (6) Bodda Sumitra Bai six cases u/s. 354 I. P. C. were registered on 8-8-1978 and the Superintendent of Police, Nellore, has also enquired into the matter personally on 9-8-1978. According to his report the molestation of these six girls took place individually between 20th March 1978 to 31st July, 1978 there are no representations tothe Commission on these offences.Only Kumari Pamidi Lakshmi Devi among the six girls, stated that she was raped by Prasanth, the husband of Smt. D. Pushpa Leela, the Superintendent of the Home, in the month of March, 1978 and that therefore the section of l. w was altered to 376 I.P.C. (rape) in her case. There was no representation or any complaint of rape or molestation earlier by them. The complainants were not able to explain for the delay in preferring the crime reports to the authorities. Prompt action had been taken by the officials concerned when the matter was brought to their notice. Police have filed criminal complaint against the acaused Prasanth who is absconding. The Regional Assistant Director of the Woman and Child Welfare Department has been appointed as Enquiry Officer to enquire into and report the matter to Government Telephonic information this morning that he was seen in the Village. The police are trying to trace him and if a prime facie case is even slightly established he will be immediately arrested. Director Women Welfare was told to visit the place and give first hand information to Government of what has happened. The allegation that no action had been taken by the District authorities and the State

Government even after the complaint is not correct. Further more, medical examination has also been done and it is revealed that only one girl out of the 6 girls has been found to be not a virgin.

Sri M. Venkaiah Naidu ;—On the one hand the Minister says there was no complaint but on the other hand she says that sudharani gave areport. Can you expect them to go to the Superintendent of Police? All the girls have narrated to Collector. But inspite of that upto 9th they have not taken any action. What they were doing between 4th and 9th? But now the Minister says that they are taking action. What action they have taken even after two months after the rape. Now it is proved even according to her statement that one out of the 6 girls has been found to be raped. I am telling that the Collector who visited that place has enquired only the Superintendent. What they told him? Even on the 8th they are in the hostel. What happeed to them? Can you expect the girls to be fearless in the hostel That Prasanth, the so called husband has come back again. No. We demand a Judicial enquiry and let the Chief Minister intervene and answer.

* Smt. Roda Mistry:—The Collector and Women's Welfare Department have taken action by 7th. We do not understand how the Hon'ble Member says that we are not alert and no action was taken.

Mr. Speaker:—A criminal complaint was filed for rape and the man is available. Don't you think it is a cognizable effence? Why he was not arrested?

* Smt. Roda Mistry:—The man was said to have returned only yesterday, Today probably the action will be taken. All these days he was absconding. We assure the Hon'ble Members that we will get upto-date information and take drastic action against the man immediately,

Mr. Speaker:—It is not a qnestion of drastic action. Rape is a cognizable offence. Immediately he would have been arrested.

Smt. Roda Mistry;—Sir, it would have been proved also.

Sri P. Janardhana Reddy:—Sir, she has no knowledge of law.

*శ్రీ డాక్టర్ ఎం. చెన్నా రెడ్డి :—అధ్యక్షా, దీనిలో రెండు విషయాలు ముఖ్యంగా గమనించవలసినవి వున్నాయి, వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లు కలెక్టరు నాల్గవ తేదీ నుండి 8 వ తేది వరకూ ఎందుకూ చేయలేదు అవే మాట జవటి, కలెక్టరు శాస్త్రి వాతో చాలా సేపు మాట్లాడారు. ఈ విషయం కూడా మాట్లాడారు. నాకు స్పష్టమైన వివరాలు తెలియక పోవడం వల్ల 4వ తేదీ

ఎందుకు వెళ్ళలేదని తెలుసుకోలేక పోయాను. నాకు కంప్లయింట్ రాగానే రాత్రి 11 గంటలకు ఇప్పుడు మంత్రిగారు తమ స్టేటుమెంటులో చెప్పినట్లు మిగిలిన అధికారులను తీసుకువెళ్ళి విచారణ చేశామని, మెడికల్ ఆఫీసరు వద్దకు పరీక్షకు పంపాము అని వారు చెప్పారు. కలెక్టరు హరిజనులు, చాలా జాగ్రత్తగా పని చేసే వారనే ప్రతిష్ట వుంది. ఆయన ఆ విధంగా చెప్పారు. నాలుగవ తేదీనవే వారికి తెలిసి ఎందుకు చేయలేదనేది అదే నిజమైతే నేను కనుక్కొని కలెక్టరు నుండి సమాచారం తెప్పించుకుంటానని మనవిచేస్తున్నాను. సూపరింటెండెంట్ భర్త పరారు అయినాడు. కేసు పెట్టబడింది. ఎఫ్. ఐ. ఆర్. ఇచ్చినారు. వారిని వెతికి తగిన చర్య తీసుకుంటానని కలెక్టరు హామీ ఇచ్చినారు. వెంటనే చేయవలసిందని నేను మళ్ళీ కలెక్టరుకు ఉత్తర్వులు ఇక్కడ్నుంచి పంపిస్తాను.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి :—సూపరింటెండెంటు అక్కడనే వున్నారు. వారిని 10-40 a. m.
ఎందుకు అరెస్టు చేయలేదు? సూపరింటెండెంటు ఆ కైంలో భాగస్వామి కారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—మినిస్టరుగారు చెప్పినట్లు సూపరింటెండెంటును సస్పెండు చేశారు.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఆమె సమక్షములో రేప్ జరిగింది. పియాజ్ యాన్ ఎబెట్టర్. ఆ స్త్రీని అరెస్టు చేయకపోతే ఎట్లా?

(శ్రీ గాతు లచ్చన్న :—మంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటులో, యాక్షన్ తీసుకోలేదు అనే మాట కాదు, తీసుకున్నామని ఆర్గ్యూ చేస్తున్నారు. కాని వారి స్టేటుమెంటు వల్ల యాక్షన్ అనేది యీ రోజు వరకు లేదనేది ఋజువు అయింది. ఎందుకంటే అయన వూరులోకి వచ్చిన తరువాత If he is found slightly guilty, he will be arrested. That is the word announced by the Minister. అందువల్ల ఆ మాట చెప్పడంవల్ల చర్య అనేది యింతవరకు జరగలేదని తెలుస్తుంది. 4వ తేదీని కలక్టరుకు రిపోర్టు రావడముతో, వెళ్లడమే చర్య క్రింద తీసుకుంటే చాలా తప్పు. రేప్ కేసు సమస్య వచ్చినప్పుడు ఆనాడే ఎగ్జామినేషనుకు, పంపించడం ధర్మం. ఆనాడే ఎగ్జామినేషన్‌కు పంపించకపోవడం వల్ల the collector has failed in his duties. జిల్లా అధికారి వెళ్ళి విచారణ చేసిన తరువాత సూపరింటెండెంటు మీద ఆనాడే యాక్షన్ తీసుకోవాలి. సూపరింటెండెంటు ఎక్యూజ్ సెంబరు 1 క్రింద రావాలి. తన భర్త తన ఎదుట అరాచకం తన హాస్టలులో చేస్తూ వుంటే చూచిన మనిషిని సస్పెండు చేశామని సరిపోయిందని చెప్పడం ధర్మం కాదు సీరియస్ మేటరు. దయచేసి జ్యుడిషియల్ ఎంక్వయిరీని అయినా లేక పవర్ కమిటీని అయినా వేయాలి. ఏ రోజు చూచినా రేప్ అనే వార్త లేని రోజు లేదు. తప్పకుండా జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :—పాయింట్ ఆఫ్ ఆర్డరు. ముగ్గురు సభ్యులు కాల్ ఎటెన్షన్ యిచ్చిన తరువాత ఆ ముగ్గురు మాట్లాడిన తరువాత మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత మళ్ళీ సభ్యులు చెప్పిన తరువాత ముఖ్య మంత్రిగారు అన్నరు చేసిన తరువాత దానిమీద అర గంట డిస్కషన్ చేయడానికి అధికారం ఎట్లా వుంది? లేపు నేను కాల్ ఎటెన్షన్ యిచ్చి అరగంట టైము తీసుకోడానికి అవకాశం వుందా?

మిస్టర్ స్పీకర్ :—కొంత సీరియస్ మేటరు గాఒట్టి అందరు చెబుతున్నారు. ప్రతి దానికి కాదు.

(శ్రీ పి. సుందరయ్య:— ముఖ్యమంత్రిగారు కలక్టరుతో మాట్లాడి చర్య తీసుకుంటామని చెప్పినదానికి సంతోషం. శ్రీమతి రోడామి స్త్రీగారు ప్రభుత్వం తరపున చేసిన స్టేటుమెంటు చాలా అబ్జక్షనబుల్. మొదటి నుండి ఆఖరువరకు ఒకరి కంటే ఒకరు సీరియస్ నెస్‌ను గుర్తించకపోవడం విచారకరం. ఆమె చదివిన స్టేటుమెంటులో మొదటి భాగం ఏమిటి? 4వ తేదిన యీ విషయం కలక్టరు దృష్టికి వచ్చింది. కలక్టరు యిచ్చిన ఆర్డరు ఏమిటి? ఆ సూపరింటెండెంటును ఎక్కడికో దూరము ట్రాన్స్‌ఫరు చేయుమనేది మొదటి ఆర్డరు. అసలు రేప్ చేశారని బాలికలు కంప్లేంటు చేస్తే కలక్టరు రియాక్షన్ ఏమిటి? ఆ సూపరింటెండెంటును వెంటనే సస్పెండుచేయడం మినిమం. చర్య. ఎక్కడికో దూరప్రాంతానికి ట్రాన్సఫరు చేయడం అంటే ఆకలెక్టరు తన బాధ్యతను నిర్వహించలేదని గుర్తించాలి. ఎందుకంటే యిది చాలా సీరియస్ మేటరు. తన బాధ్యతకు అప్పజెప్పిన అమ్మాయిలున్నప్పుడు. తన భర్త అనేవాడిని ఆ హోంలో ఎందుకు వుండనిచ్చినట్లు? ఉండనిచ్చిన తరువాత భర్త మీద కంప్లేంటు వస్తే టోటల్‌గా తన బాధ్యత ఏమీ లేకుండా పని చేసినటువంటి సూపరింటెండెంటుమీద వెంటనే కలక్టరు చేయవలసిన పని ఏమిటి? సస్పెండు చేయాలి. ప్రాసిక్యూట్ చేయడానికి కలక్టరుకు అధికారం వుంది. డెర్లక్షన్ అఫ్ డ్యూటి మీద. కలక్టరు కూడ తన డ్యూటీలో పూర్తిగా విఫలమైనాడు. నేరానికి తగినట్లుగా రీయాక్ట్ కాలేదని స్పష్టంగా కనబడుతున్నది. మూడు రోజులు అయిన తరువాత విషయం తిరిగి వచ్చినప్పుడు సస్పెండు చేస్తారా? ఈ నాలుగు రోజులు ఏమిచేయకుండా కూర్చున్నారు. ఆమె స్టేటుమెంటులోనే నాలుగవనాడు కలక్టరు విచారించినప్పుడు ఆమె భర్త అని చెప్పబడే ఆయన—ఆ మాటలు వుపయోగించారు, అది కూడ ఆశ్చర్యంగా వుంది—భర్త, భర్త కాడా? ప్రభుత్వ కమ్యూనికేషనులో స్పష్టంగా వుండాలి. భర్త కానివాడు ఆ సూపరింటెండెంటుతో ఆ హోస్టలులో ఎందుకు వుండాలి? భర్త అని చెప్పబడే మనిషి అబ్‌స్కాండింగ్ అనేపదం ఆ సూపరింటెండెంటు అక్కడ వున్నప్పుడు ఉపయోగించారు. ఇదికూడ ఆశ్చర్యంగా వుంది. ప్రభుత్వ స్టేటుమెంటులో సూపరింటెండెంటు భర్త అనే ఆయన అబ్‌స్కాండ్ అయ్యాడన్నాడు. భర్త అనే ఆయన నేరం చేశాడని కంప్లేంటు వచ్చిన తరువాత ఎక్కడ అబ్‌స్కాండ్ అయినాడని సూపరింటెండెంటును అడగవలసిన బాధ్యత

కలక్టరుకు లేదా ? నిన్ను నీ భర్తను ప్రాసిక్యూట్ చేస్తామని చెప్పే ఆలోచన కలక్టరుకు ఎందుకు రాలేదు ? రేప్ అనే కంప్లేంటు వచ్చింది. మెడికల్ ఎగ్జామినేషను తరువాత ఒక అమ్మాయిని రేప్ చేసినట్లు రుజువు అయితే చాలదా ? అందరిని చేస్తే నే యాక్షన్ తీసుకుంటారా ? సూపరింటెండెంటు, ఆమె భర్త యిద్దరిని వెంటనే పోలీసు కస్టడీలోకి తీసుకొని కేసు లాంచ్ చేయవలసిందిపోయి, మంత్రి గారు, ఆమెకు టెలిఫోను మెస్సేజ్ వచ్చిందని, ఆ మెస్సేజులో ఆమె భర్త తిరిగి వచ్చాడని తప్పు వుంటే చర్య తీసుకుంటారట-యిదేమిటి ? మోస్ట్ యిర్రెస్పాన్సిబుల్ బిహేవియర్. సూపరింటెండెంటు, ఆమె భర్త అని చెప్పబడే యిద్దరు కేరక్టులు. ఆ నేరస్తుల మీద చర్య తీసుకోకుండా కలక్టరు తన డ్యూటిలో ఫేల్ అయినాడు. ఇవి అన్ని మంత్రిగారికి వస్తే ఆమె శాసనసభ ముందుకు వచ్చి చదవడం దారుణం. సూపరింటెండెంటు తనడ్యూటిలో ఫేల్ అయి నేరం చేసింది. కలక్టరు వద్దకు వచ్చినప్పుడు కలక్టరు సీరియస్‌గా తీసుకోకుండా దూరంగా ట్రాన్స్‌ఫర్ చేయడం, దొరికిన తరువాత అరెస్టు చేయకుండా వుండడం యివి అన్ని జరిగిన తరువాత మంత్రిగారు వచ్చి, మేము ఏదో చర్యలు తీసుకుంటామని చెప్పడం ఫ్రం ది బిగినింగ్ టు ది ఎండ్ కేస్ ఎటీట్యూడ్. నిర్లక్ష్యం. ఒక స్త్రీకి మానభంగం జరిగిన తరువాత ఒకవిడ్డము చెరచిన తరువాత యిటువంటి ఫేల్యూర్ మొదటినుండి అఖరు దాకా వుంది. వెనువెంటనే కలక్టరును అక్కడి నుండి సస్పెండు చేయాలి, దూరముగా మార్చాలి. He is irresponsible, He could not discharge his duties. అదే విధంగా సూపరింటెండెంటును వెంటనే ప్రభుత్వ దూళ్ళు ప్రకారముగా డిస్‌మిస్ చేయడానికి లేదు గాని ప్రాసిక్యూట్ చేయడానికి అధికారం వుంది. డిలైక్షన్ ఆఫ్ డ్యూటీ వుంది గాబట్టి ఆ రకంగా చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రిగారికి చెబుతున్నాను.

10-50 a.m.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ఇంత ఘోరమైన చర్య జరిగిన తరువాత ప్రభుత్వానికి రిపోర్టు వచ్చింది. ప్రభుత్వానికి వచ్చిన రిపోర్టులో నే చాలా ఘోరం జరిగిందని, దుర్మార్గం జరిగిందని తెలియచేయబడింది. ఈరోజు వచ్చిన కాగితాల్లో ఆ వ్యక్తి వచ్చాడు, ఆయనకైన నేరం ఏమాత్రం రుజువు అయినా అరెస్టు చేస్తామని మంత్రిగారు ఇచ్చిన సమాధానం పటముగా లేదు. అసమంజసమైనటువంటి, అక్రమమైనటువంటి, అవాస్తయమైనటువంటి ఆ భాగాన్ని మంత్రిగారు ఉపసంహరించుకొని టెలిఫోను మెసేజి తెచ్చి ఆ వ్యక్తిని అరెస్టుచేసి జైలుకు పంపించాలని మనవి చేస్తున్నాను. అటువంటి కఠిన వైఖరి తీసుకోవాలి. ఆ వ్యక్తి జైలుకు వస్తామని అంటాడా? ప్రభుత్వం వైఖరి ఏమిటో? ఇంత ఉదాసీనతగా ఉంటే ఎలాగ? తప్పు దొరికితే పట్టుకుంటామని అంటున్నారు ఇంత నెమ్మదిగా, తాపీగా కోపం లేకుండా ఘాట్లాడే పద్ధతి దేశానికి, రాష్ట్రానికి చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను. కాబట్టి మంత్రిగారు చెప్పిన ఆ భాగాన్ని విత్‌డ్రా చేసుకొని ఆ దుర్మార్గుడిని అరెస్టు చేయించే ఆజ్ఞలు ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

10-50 a. m.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం (తుంగతుర్తి):—అధ్యక్షా, ఈసంఘటన చాలా ఘోరమైనది. ఈ ఘోరమైన సంఘటనలు సర్వసామాన్యంగా జరిగేస్థితి ఒకటి ఏర్పడింది. దాని విషయంలో పాలకవర్గం తీసుకునే వైఖరి ఇంకా ఘోరం, నీచాతినీచం. ఇటువంటివి నేను చాలా సంఘటనలు చెప్పగలను, అసలు ఇటువంటి సంఘటనలు జరిగిన తరువాత ఎప్పుడో 24 గంటలు తరువాత మెడికల్ ఆఫీసరుచేత పరీక్షలు చేయించడం జరుగుతున్నది ఈలోగా ఆ ఆఫీసరును, కలెక్టరును ఆకట్టుకోవచ్చు. అసలు ఇంత ఆలస్యం ఎందుకు చేయవలసి వస్తున్నదిఏస్త్రీ తననుచెరిచారని చెప్పుకొనడానికి సిగ్గుపడుతుంది; అటువంటి స్త్రీ వచ్చి నన్ను చెరిచారని అన్యాయం జరిగిందని కంప్లయింటు చేసినా పాలకవర్గం మీనమేషాలు లెక్క పెడుతూ ఉంటే ఎలాగ? ఇంకా చర్య తీసుకొనడాని? ఎందుకు ఆలస్యం జరుగుతున్నది? ఎందుకు ఇంత నిర్లక్ష్యంవైఖరి అనుసరిస్తున్నారు? ఈ దేశంలో స్త్రీలను గౌరవించే పద్ధతి ఇదేనా? పాలకవర్గానికి చీమకుట్టినట్లు కూడా ఉండడం లేదు. కాబట్టి వారిపై కమిటీని వేసి వెంటనే విచారించాలి. ఇది ఏమాత్రం క్షంతవ్యంకాదు. ఎంతమాత్రం ఆలస్యం చేయడానికి వీలులేదు. ఏదో ఒక చర్య తీసుకోవాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:—అధ్యక్షా, గౌరవనీయులైన శ్రీ సుందరయ్య గారు మూడు విషయాలు చెప్పారు. కలెక్టరుకు 4వ తేదీన తెలిసిన తరువాత ఎందుకు అంత ఆలస్యంగా అందజేసారని అన్నారు. శ్రీ వెంకయ్యనాయుడుగారు చెప్పినప్పుడు నేను ఒక పొరపాటు చేశాను. అది సర్దుకొనడానికి క్షమాపణ కోరుతున్నాను అసలు 4వ తేదీన కలెక్టరు ఆమెను కలువలేదని ఇంప్రెషన్ నాకు ఉండేది. ఈ రిపోర్టు మళ్ళీ నేను చదివాను 4 వ తేదీన ఆయన గూడూరు పోయినప్పుడు ఆయనకు రిపోర్టు వచ్చిందని తెలిసింది. కాబట్టి నేను అది కరెక్టు చేసుకొంటున్నాను. ఆనాడు సూపరింటెండెంటు అఫాయిత్యం కాని రేప్ జరిగిన వివరాలు కాని చెప్పనందువల్ల ఆయన సూపరింటెండెంటు పైన వెంటనే చర్యలు తీసుకొనలేకపోయానని, మెడికల్ ఎగ్జామిన్ చేసేదానిలో ఆలస్యం అయిందని కలెక్టరు అన్నారు. కలెక్టరుకు 4 వ తేదీన ఆ సమాచారం చెప్పలేదు. 7 వ తేదీన చెప్పారవేమాట ఉంది. ఒకవేళ అదే నిజమైతే కలెక్టరుగారి ఎక్స్ప్లనేషను తీసుకుంటాను, ఆ వివరాలు తెలుసుకుంటానని మనవిచేస్తున్నాను. 7వ తేదీన ఎందుకు సస్పెండు చేయలేదు—లాంగ్ డిస్టెన్సుకు ట్రాన్స్ఫర్ చేయమనే మాట ఏదైతే అన్నారో అది చాలా పొరపాటు అది నేనూ ఒప్పుకుంటాను. వెంటనే డిస్ట్రిక్టుఉమెన్సువెల్ఫేరుఆఫీసరు ఆమె వివరాలుతీసుకొని ప్రయిమాఫసీ కేసు ఉండగా She has suggested for suspension and the Superintendent has been placed under suspension. For one day delay or the wrong discretion of the District Collector or the discretion of the Collector in giving the punishment only to transfer to long distance, as Sri Sundaraiah had said, I also feel that it is a wrong judgment but it has been rectified immediately by the District Women Welfare Officer This Superintendent has been placed under suspension

ఇప్పుడు సస్పెన్షన్ కన్నా మించి ఆమెపై వెంటనే చర్య తీసుకొని డిస్‌మిస్ చేయడానికి ప్రొసీజరు ఉంది. ఇక కన్‌సరెండు వర్షన్ గురించి, ఆమె భర్త గురించి ఉంది. శ్రీనివాసులు రెడ్డి చెప్పాడు—అతను సో కాల్డు హజ్‌బెండు అని,

శ్రీ పి. జనార్థన రెడ్డి:—ఆ సూపరింటెండెంటుకు ఎంతమంది భర్తలున్నారు?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:—నాకు ఏమి తెలుసు. ఆయనను డిఫెండు చేయవలసిన ఖర్మ నాకేమీ పట్టింది? దానిపైన ఇందాక మంత్రిగారు సమాధానం చెబుతూ యాక్షను తీసుకుంటామని చెప్పారు. దాని విషయం నేను ఇప్పుడే లా డిపార్టుమెంటువారితో సంప్రదించాను. One girl is said to be non virgin. ఈ కేసు ఎస్టాబ్లిస్ అయిందని నేను అనను, అనే అధికారం నాకులేదు. బహు కాహాస్ కూడా అట్లాగా అనుకోదు. Even under suspention, that man should be arrested. So, i will immediately issue instructions that person should be arrested and necessary prosecution and all the other action should follow. That Superintandent has been pleased under suspension. I will see that the suspention is implemented and the third thing is that between fourth and seventh. శ్రీ శెట్టరు వివిధంగా సమాచారం ఆడింది, ఏమైనదినెను కనుకుంటాను.

శ్రీ పి. జనార్థన రెడ్డి:—సూపరింటెండెంటుమీద కూడా క్రిమినల్ చార్జెస్ ఎందుకు పెట్టకూడదు? క్రయిమ్‌లో ఆమె సహాయం చేసింది కనుక ఆమెను కూడా ఎందుకు చేయకూడదు? Why not a criminal charge on the Superintendent.

Dr. M. Channa Reddy:—I thank the hon. Member for the good suggestion. She has been suspended. To that extent it is all right. Additionally; I would ask the district administration to examine to what extent she is involved in the matter and what further legal action is necessary, including prosecution, arrest and all that.

శ్రీ ఎమ్. వెంకట్రత్నానాయుడు:—మొట్టమొదటి సూపరింటెండెంటును కూడా దానిలో అబెట్టార్ గా పెట్టి చేయాలి. దానికి ఒప్పుకుంటామని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. చాలా దోషం, ఆమె సర్ అనిచెప్పబడేవారు స్నానంచేస్తూ ఉంటే ఈ అమ్మాయిలలో ఒకరిని సబ్బు

తీసుకొని, ఇంకొకరిని ఇంకొకటి తీసుకొని వెళ్ళి బట్టలు విప్పివేసి వీళ్ళందరిని తోమమని చెప్పారని ఆ అమ్మాయిలు నాతో చెప్పారు. On that account she can be added to the offence. పోతే రెండవది గౌరవనీయులైన శ్రీనివాసులు రెడ్డిగారు ఇచ్చిన పిటిషను ముఖ్యమంత్రిగారికి చేరిందో లేదో. వారు వెళ్ళవలసిన స్కూలు మూడు మైళ్ళ దూరంలో ఉంది. ఇంత గొడవ జరిగిన తరువాత 19 సంవత్సరాల లోపు ఉన్నటువంటి అనాథ బాలికలు అంత దూరం వెళ్ళడం కష్టం. రోడ్డు ప్రక్కన బాగా పెరిగిన చెట్లు ఉన్నాయి. డబ్బులు ఇస్తేనే కాన్డక్టర్ బస్‌లలో వీరిని ఎక్కించుకోరు. వారు ఆర్ఫన్స్. కాబట్టి కొంపరరీగా వారికి ఫ్రీ బస్

పాస్‌లు ఏర్పాటు చేయాలి. ఈలోగా ఈ హోంను అక్కడినుంచి షిఫ్ట్ చేసి సెంట్రల్లీ లొకేటెడ్ ప్లేస్‌లో అందరికీ నమ్మకంగా ఉండే ప్లేస్‌కు ఆ హోంను షిఫ్ట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

The very working of the Boarding Home should also be enquired into.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, ఆ సందర్భం రాలేదు కాబట్టి నేను చెప్పలేదు. నిన్న నాకు ఆ మాట కూడా చెప్పారు. ఆ చర్య తీసుకొంటున్నారు. అది చాలా విశాలమైన బిల్డింగు అని, 8 లక్షల రూపాయలలో దొరుకుతున్నదని ప్రభుత్వం కొన్నది. కొన్న తరువాత వీరికి సౌకర్యంగా ఉంటుందని ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అది చాలా దూరంగా ఉంది. దూరంగా ఉండడంవల్ల ఇబ్బంది జరిగే మాట నిజమే. కాబట్టి ఆ బిల్డింగును ఎందుకైనా ఉపయోగించుకొని దానిని షిఫ్ట్ చేయమని చెప్పే నిర్ణయం చేయబడింది. అది షిఫ్ట్ కూడా చేయబడుతుంది. వర్కింగ్ ఆఫ్ ది బోర్డింగు హోంలో ఇంకా ఏమైనా అడిషనల్ ఛార్జెస్ రావడానికి వీలుంటుందని అంటే I will certainly ask for further enquiry.

11-00 a.m. **The Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1979**

Sri M. Baga Reddy Minister for Panchayat Raj :—Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1979.

Mr. Speaker :—Motion moved.

(శ్రీ) పి. సుందరయ్య :— అధ్యక్షా, ఇది వరకే ఒక గ్రామ పంచాయతీ బిల్లు ఉంది. అది విరమించుకుంటే రెండవ బిల్లు పెట్టవచ్చు.

మిస్టర్ స్పీకర్ :— ఇది వేరే బిల్లు. ఇదివేరే ఎమెండుమెంటు. టూ డిఫరెంటు బిల్స్.

(శ్రీ) పి. సుందరయ్య :— ఇది ఒక టెక్నికల్ పాయింటు. ఒక గ్రామ పంచాయతీ బిల్లు ఉంది. దానికి సవరణ కింద అయినా రావాలి. లేకపోతే దానిని విరమించుకొని రెండవ బిల్లు అయినా రావాలి. బిల్లు ఒకటి ఉంది. మేము మూడవ బిల్లు ఇస్తాము. నాల్గవ బిల్లు ఇస్తాము తరువాత విరమించుకుంటాము అనేది, మేము ఇది విరమించుకొని—

మిస్టర్ స్పీకర్ :— ఈ బిల్లుకి ఆ బిల్లుకి సంబంధం లేదు. ఆ బిల్లు వారు విత్‌డ్రా చేసుకుంటున్నారు.

(శ్రీ) పి. సుందరయ్య :— మాకు ఎట్లా తెలుసు సంబంధం లేదని? అది గ్రామ పంచాయతీ బిల్లు, ఇదీ గ్రామ పంచాయతీ బిల్లు.

మిస్టర్ స్పీకర్ :— లెట్ మీ లుక్ ఇంటు ది బిల్. వాటీజ్ దేర్. వారు ఆ బిల్లు విత్‌డ్రా చేసుకుంటున్నారు.

The question is:

That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Third Amendment) Bill, 1978.

The motion was adopted and the Bill was introduced.

THE ANDHRA PRADESH MUNICIPALITIES (FOURTH AMENDMENT)BILL, 1978.

Sri V.Nageswara Rao:-Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Municipalities (Fourth Amendment Bill,) 1978.

Mr. Speaker:—Motion moved.

(శ్రీ) గౌతు లచ్చన్న :—ప్రొసీజర్ గురించి నిర్ణయించే అధికారం తమకు ఉన్నదిగాని మన ఎదుట రెండు బిల్లులు ఉన్నాయి. ఆ బిల్లులు గాక ఇది ఏ బిల్లో చెప్పకుండా మరొక బిల్లుకి లీవు తీసుకోవడం అనేది కొంచెం ఎనామలస్‌గా ఉంది.

మిస్టర్ స్పీకర్ :—ఆ బిల్లు చూస్తాము రెండూ ఐడెంటికల్ బిల్లులు కాదు అని.

(శ్రీ) గౌతు లచ్చన్న :—అవునో కాదో మాకు ఎట్లా తెలుస్తుంది? పేర్లు మాత్రం ఐడెంటికల్. ఇది వరకు ఇచ్చింది పొరబాటున ఇచ్చాము, అది విత్‌డ్రా చేసుకుంటాము అని ముందు అది విత్‌డ్రా యల్‌కు కోరినా మళ్ళీ ఇది గ్రహపాటున ఇచ్చాము అని చెబితే బాగుంటుంది.

Mr. Speaker;—The question is:

That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Fourth Amendment) Bill, 1978.

The motion was adopted and the Bill was introduced.

The Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill,1978

Sri M. Baga Reddy:—Sir, I am withdrawing the Bill. I beg to withdraw the Andhra Pradesh Gram Panchayats(Amendment) Bill, 1978.

Mr. Speaker:—Motion moved.

(శ్రీ) పి. సుందరయ్య :—వారు ఏ కారణంచేత విరమించుకుంటున్నారు దీనిని ?

(శ్రీ) గౌతు లచ్చన్న :—రీజన్ దయచేసి కొంచెం చెప్పాలి.

(శ్రీ) ఎం. బాగారెడ్డి :—అధ్యక్ష, అనేకమంది ఇచ్చిన సలహాలు ఇంకార్పొరేట్ చేసిన బిల్లు కొన్ని మార్పులు తెచ్చిన తరువాత ఈ కొత్త బిల్లు ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. కొన్ని ఆర్టికల్స్ ప్రొవిజనులో మార్చుచేసిన పరిస్థితిలో ఉండడం వల్ల ఎన్నెండు మెంటు కూడా మిస్ చేసే అవకాశం లేకుండా ఉండడానికి కాబట్టి కొన్ని కొత్త సెక్షన్స్ కొన్ని కొత్త ప్రొవిజన్స్ ఇంట్రడ్యూస్ చేసినాము. ఆ కొత్త ప్రొవిజన్స్ తీసుకువచ్చి బిల్లు ఇంట్రడ్యూస్ చేస్తే ఇదివరకు ఇచ్చిన బిల్లును విత్‌డ్రా చేసేందుకు పర్మిషన్ అడుగుతున్నాము.

(శ్రీ) కాటం (శ్రీనివాసులు) : మొత్తం మీద ఈ మధ్యనే పుట్టింది వచ్చినవాడు ఎంతమంది మార్పులు సూచించి మళ్ళించి. ఏ అంశాన్ని మాకుస్తున్నారు. కొంచెం ఓపిక

నివ్వండి. మాకు అర్థం కానివ్వండి. లెట్ దిపావుసు సీజ్ ఆఫ్ ది మేటర్ అండ్ ఎప్రిషియేట్ దిసిట్యుయేషన్.

(శ్రీ ఎం. భాగారెడ్డి :—అధ్యక్షా, ఈ మధ్యనే ప్రభుత్వము ఒక నిర్ణయం తీసుకుంది. 25 వేల జనాభా గల గ్రామ పంచాయతీ కమిటీలు అన్నీ కూడా ఈ మున్సిపాలిటీలు అన్నీ కూడా ఇదివరకు మున్సిపాలిటీలుగా ఉండేవి. 25,000 అంతకన్నా తక్కువ జనాభా ఉన్న మున్సిపాలిటీలు అన్నీకూడా ఇప్పుడు గ్రామ పంచాయతీలుగా మారాలి అనే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నందువల్ల ఆ పార్టీని ఇన్ కూడా ఈ బిల్లులో ఇంటర్ డ్యూస్ చేయబడ్డది. అదే కాకుండా పంచాయతీ సమితి ఎలక్షన్స్ విషయంలో కూడా కొన్ని కొత్త పద్ధతులు ఇందులో పెట్ట బడ్డాయి. కౌన్సిలర్స్‌గా ఇదివరకు గ్రామ పంచాయితీయొక్క సర్ పంచ్‌లు అందరు సమితి సభ్యులుగా ఉండేవారు. కాని కొత్త బిల్లు లోపల సర్ పంచ్‌లు సమితి సభ్యులు కాకుండా కౌన్సిలర్స్‌గా ఒకొక్క సమితిలో 20 మంది 25, 30 వరకు ఒక 5 వేలు, 6 వేలు జనాభా చుమారుగా పెట్టి ఆ సభ్యులు సమితి సభ్యులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తీరుగా దీనిలో కొన్ని ఎమెండు మెంట్స్ ఉన్నందువల్ల ఈ కొత్త బిల్లును మనం పరిశీలు చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఈ ప్రభుత్వము వచ్చే నాలుగు నెలల పైన అయింది. మంత్రిగారు ఒక బిల్లు పెట్టారు. ఈ లోపల ఆ బిల్లుమీద కొంత జరిగే. మళ్ళీ ఇప్పుడు ఆ బిల్లు విత్ డ్రా చేసి కొత్త బిల్లు పెడుతున్నాము. అసలు సమగ్ర పంచాయతీరాజ్ చట్టాన్ని అంతా ఆలోచిస్తున్నాము అన్ని మార్పు లతో కొత్తగా బిల్లు ప్రవేశ పెడతాము అని మంత్రిగారు ముఖ్యమంత్రిగారు ఇది వరకు చెప్పినట్లు మనము ఇదివరకు పత్రికలలో చదివినట్లు గుర్తు. అలాంటప్పుడు ఆ ఆలోచనలు ఒకసారే సమగ్రంగా చేసి బిల్లు పెట్టవచ్చు కదా? లేకపోతే ఇంకా మార్చి రావడానికి పైము ఉంది కాబట్టి ఈ లోపల మరల క్రొత్త ఆలోచనలు వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల మంత్రిగారు మళ్ళీ ఒకసారి కాబినెట్‌లో కూర్చుని ఆలోచించి పెట్టవలసిన మార్పులు అన్నీ ఒకసారే సమగ్రంగా పెట్టమని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—మళ్ళీ అటువంటివి ఏమీ వద్దు. కొత్తవి ఏమీ లేవు.

(శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస):—క్రిందటి సిటింగులో ఒక బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ సెషన్‌లో విత్ డ్రా చేస్తాము. ఏమిటి చెప్పండి. గవర్నమెంటుకి పదే పదే ఒక నిర్ణయం ఉండాలా వద్దా? ఒక ఆలోచన ఉండాలా వద్దా? ప్రజలకు పదే పదే పత్రికలలో ఈ పంచాయతీ రాజ్ చట్టము మీద ఎన్నో మార్పులు చేస్తున్నామని సమగ్రమైన శాసనము చేస్తున్నాము అని చెబుతూ ఉండ ఉండగానికి మనస్సు మార్చుకుంటూ ఈ రకంగా అసెంబ్లీని చాల లేలికగా చూస్తు వచ్చారు. అసెంబ్లీకి తగినటువంటి గౌరవం ఇవ్వడం లేదు. చాల చులకనగా చూస్తున్నారు. మొన్న పెట్టి ఈ రోజు తీసివేస్తున్నారు. మొన్న పెట్టినదానిలో

మార్పు ఇప్పుడు చేస్తున్నాము అన్నది, మొన్న పెట్టింది కాదు ఈ వేళ ఇంకో కొత్త ఆలోచన వచ్చింది అన్నది ఏమి సబబు, ఏమీ బాగుంది చెప్పండి. యీ రకమైనటువంటి ధోరణిలో ప్రభుత్వము వెడితే మాత్రం అసలు పంచాయతీ రాజ్ చట్టము మార్పు విషయంలో కేవలము ఎసంబ్లీనే కాకుండా ప్రజల కూడా చాల తేలికగా చూస్తున్నారు. తప్పుగా చూస్తున్నారు అని నుకోవలసివస్తుంది. ఇది బాగుండదని నేను ఇంకోమారు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

డాక్టర్ ఎం. చెన్నా రెడ్డి:—గౌరవనీయ సభ్యులు చేసే విమర్శన వివరాలి దృష్టికి పూర్తిగా పోకుండా చేస్తున్నారో ఏమో అని నాకు అనుమానం. ఇది మొన్న ఏమీ పెట్టలేదు. పోయిన సారి ఎసంబ్లీలో పెట్టాము. ఆ సందర్భములో ప్రతిపక్షనాయకులతో మాట్లాడినప్పుడు రెండుమూడు విషయాలపైన కొన్ని నిర్ణయాలు జరిగినాయి. ఒకటి 18, 21 సంవత్సరాల తేడా కలియడం వల్ల రెండవది రిజర్వేషనుమీద ఆల్టర్ నేటుగా ఒక సలహా ఉంటే దానిని కూడా ఆలోచించాము ఈ రెంటినీ ఆలోచించిన తరువాత ఈ హౌసులో ఆ బిల్లును పెట్టేదానికి మూల బిల్లుకి దీనికి కూడా వేరుగా ఉంది అనే భావముతో టెక్నికల్ కారణాలతో అది విత్‌డ్రా చేసి కొత్తది పెట్టడము గాని మనము అనాడు ఆలోచించుకొన్న నిర్ణయాలను ఇమడ్చడానికి చేసింది గాని చులకనగా గాని నిమిష నిమిషానికి మార్చడంగా గాని మరి ఏమీ లేదని భావం శ్రీరామమూర్తి గారు చెప్పినట్లు కాక పరిజనులను వారిని మేము చాల జాగ్రతగా గౌరవంగా చూస్తున్నాము. చూడడానికి ప్రయత్నం చేస్తాము అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—బిల్లు నెంబరు 7 హౌస్‌లో ఉండగానే ఒక ఎమెండుమెంటు కొత్త బిల్లు పెట్టారు. అసలు విత్‌డ్రాయల్ ముందు జరగాలా కొత్త బిల్లు ప్రవేశపెట్టడం మొదట జరగాలా? విత్‌డ్రాయల్ జరిగిన తరువాత కొత్త బిల్లు ప్రవేశపెడితే అర్థం ఉంటుంది తప్ప కొత్త బిల్లు ప్రవేశపెట్టిన తరువాత కొత్త బిల్లులో ప్రొవిజన్సు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు బిల్లు నం.7 లో ఉండే ప్రొవిజన్సుకి పూర్తిగా భిన్నంగా ఉన్నాయి కాబట్టి ఇట్ మే వాట్ బి కరెక్టు?

మిస్టర్ స్పీకర్ :—ఇటీజ్ కరెక్టు. మీరు కూర్చోండి.

Sri P. Janardhan reddy :—In rule 135 it is stated like this: "The member—in—charge of a Bill, may at any stage of the Bill, move for leave to with draw the Bill, and if such leave is granted, no further motion shall be made with refrence to the Bill. Now Assembly must grant leave.

మిస్టర్ స్పీకర్ :—ఇదివరకు లీవ్ గ్రాంటు చేసి ఉన్నారు. ఇంటర్‌డ్యూస్ చేసిన బిల్లును విత్‌డ్రా చేస్తున్నారు. There is no anomaly.

శ్రీ నిపెంచ్. కాశయ్య :— విత్‌డ్రా చేసిన తరువాత లీవ్ పర్మిషన్ అడిగితే బాగుంటుంది. You have to guide the Ministers. The Ministers are new, the Government is new.

11-10 a.m. Mr. Speaker :—Everything is in perfect order.

Sri S. Jaipal Reddy :—I would request the chair to give a ruling.

Mr. Speaker :—Everything is in perfect order.

Sri S. JaipalReddy:—Then the Chair would be obliged to explain.

Mr. Speaker :—I am not bound to explain all these things.

The question is :

That leave be granted to withdraw the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1978.

The motion was adopted and the Bill was withdrawn by leave of the House.

The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1978 (L.A. Bill No. 11 of 1978).

Sri Vadde Nageswara Rao:—Sir, I am withdrawing this Bill.

I move that permission be granted to withdraw the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1978 (L.A. Bill No. 11 of 1978).

Mr. Speaker:—Motion moved.

The questinn is:

That leave be granted to withdraw the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1978 (L.A. Bill No. 11 of 1978).

The motion was adopted and the Bill was withdrawn,

The Indian Electricity (Andhra Pradesh Amendmenti Bill, 1978 (L.A. Bill No. 20 of 1978).

పి. మందర్నయ్య :—అధ్యక్షా, మంత్రిగారు ఈ విద్యుచ్ఛక్తి బిల్లు పెట్టినప్పుడు ఇది చాలా చిన్న బిల్లు చర్చనీయాంశం చాలా లేదు అన్నారు. కానీ ఇది చాలా నష్టకరమైన బిల్లు ప్రమాదకరమైన బిల్లు. దీనిని మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. కారణం ఏమంటే ఈ బిల్లుకు పునాది ఏమిటి? విద్యుచ్ఛక్తిని ఎవరో దొంగతనం చేస్తారు, ఆ దొంగతనం ఆపుచేసి ఎలక్ట్రిసిటీ బోర్డుకు తద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కాపాడుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఉన్న బిల్లులు చాలవని, ఉన్న అధికారాలు చాలవని దొంగతనం చేసేవారికై అనంగా శిక్షలు వేసేందుకు అదనంగా అధికారాలు కావాలనే పేరుతో మొదలుపెట్టారు, కానీ వాస్తవానికి ఈ బిల్లు చూస్తే వారి దృష్టిలో ఈ విద్యుచ్ఛక్తి వినియోగించుకునే వాళ్ళు దొంగలు, దొంగతనం చేస్తున్నారు, దొంగను పట్టుకునేదానికి మా ఉద్యోగులు చేసిన ప్రయత్నాలు విఫలం అయిపోయాయి అందుచేత దొంగతనానికి అలవాటు

పడిన వినియోగదారులను గట్టిగా శిక్షించే అధికారాలు ఉంటే తప్ప ఈ దొంగతనం ఆపుచేయలేము అనే ప్రాతిపదికమీద ఈ బిల్లు తెస్తున్నారు. వినియోగదారుమీద ఈరకమైన వైఖరి తీసుకున్న తరువాత వారికి తొలగిన మార్గం ఏమిటి? దొంగతనం చేసేవారు రైతులు, ఇంటి యజమానులు, లేకపోతే ఫ్యాక్టరీ యజమానులు కాబట్టి ఒక పర్యాయం తప్పించుకొన్నా రెండోపర్యాయమైనా దొంగలను పట్టుకునేందుకు ఎంత ఎక్కువ శిక్ష వేస్తే అంత తేలిగ్గా పట్టుకుంటామని అనే ఒక తప్పు దృక్పథంతో బయలుదేరారు. వేను విద్యుచ్ఛక్తిని ఏ మేరకు సక్రమంగా వినియోగించుకున్నారో ఆ మేరకే వినియోగదారులు డబ్బు చెల్లిస్తున్నారని వాళ్ళు దుర్వినియోగం చేయడంలేదనిగాని అనడం లేదు. వినియోగదారు రేటు ఎక్కువగా ఉన్నాయి కనుక తక్కువగా కడితే బాగుంటుందనిచెప్పి ఉపయోగించుకున్నది వెయ్యి యూనిట్లయితే 500 యూనిట్లే వినియోగించుకున్నట్లు లెక్కలు చూపించి తప్పించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు కొంతమంది. అందులో పెద్ద పెద్ద వ్యవసాయదారులు ఎక్కువ విద్యుచ్ఛక్తి కట్టుకోవాలి కాబట్టి తగ్గించుకునేందుకు అనేక తప్పు మార్గాలు తొక్కుతున్నారు: ఏ కొంతమంది అనడంలో నాకు ఏమీ అభ్యంతరం లేదు. కాని అది ఎట్లా సాధ్యమవుతున్నది. మీటరు ప్రభుత్వము పెడుతుంది, సీలుకూడా ప్రభుత్వమే వేస్తుంది, తమ ఉద్యోగులు లాలూచీ పడకుండా, ఉద్యోగులు దానట్లో భాగస్వాములు కాకుండా వినియోగదారులు దొంగతనం చేయడం ఎట్లా కల్ల. విద్యుచ్ఛక్తి ఎవరైనా దొంగతనం చేస్తున్నారు అంటే కొంతమంది వినియోగదారులు దానికి భాగస్వాములు. వారితో లాలూచీ పడి అడ్డనంగా ఆదాయం సంపాదించుకోవాలనే పూనికతో పనిచేసే ప్రభుత్వోద్యోగులు కూడా అంతకన్నా ఎక్కువ బాధ్యులు. ఈ బిల్లులో ఎక్కడాకూడా వినియోగదారులతో లాలూచీపడి పరీక్షచేయ్యే ఉద్యోగస్తులమీద ఎలాంటి చర్య లేదు. వారు చాలా నిజాయితీపరులు మంత్రిగారి దృష్టిలో. వాళ్ళకు సంబంధం లేకుండా వాళ్ళను ఒక బురఖా వేసి, వారిని ముఖం తప్పించి, కళ్ళు కప్పేసి, ఈ వినియోగదారులు ఉపయోగించుకుంటున్నారు. అందుచేత ఈ దొంగతనాలు జరగకుండా చూసేదానికి మార్గం ఏమంటే వినియోగదారులమీద పదేపదే మరింత ఎక్కువ శిక్షలు వేస్తే మార్గమని వారి ఆశ. అంటే ఈ ప్రాతిపదిక ఈ పునాది చాల తప్పుడు పునాది. అందువల్ల ఈ బిల్లు నిరుపయోగం అవుతుంది. దీనివల్ల రాబోయే ఫలితం ఏమంటే ఉద్యోగస్తులకు మరింత ఎక్కువగా లంచం ఇచ్చుకునేటందుకు దారి తీస్తుందితప్ప మరేమీ లేదు. ఉద్యోగస్తులది ప్రధాన బాధ్యత, ప్రభుత్వ యంత్రాంగానిది ప్రధాన బాధ్యత. ఒక నేరం చేస్తే ఆ నేరం ఎట్లా పట్టుకోవాలి. అది జరగకుండా ఎలా చేయాలి, దానికి మార్గాలు ఏమిటి అని ఆలోచించకుండా, ఎందుకు విఫలం అయ్యారు. ఎందుకు లాలూచీ పడుతున్నారు, ఉద్యోగస్తులమీద ఎలాంటి కఠిన శిక్షలు తీసుకోవాలి అనేది ఆలోచించడం లేదు. ఈ దొంగతనం జరగకుండా విద్యుచ్ఛక్తి సక్రమంగా ఎంత ఖర్చు అవుతున్నదో అంతా తీసుకోవడానికి తగిన చర్యలు తీసుకోకపోతే ఆ ఉద్యోగస్తులు పనికిరాని వారని, వారిపై తగిన చర్య తీసుకొని, ఆ బాధ్యతను చి తొలగించి ఇంకో ఉద్యోగం

ఇవ్వాలిగాని మా ఉద్యోగస్తుల చేతకాదు, చాంట్లో లాలూచీ పడుతున్నారు. మా ఉద్యోగస్తులను మేము పట్టుకోలేము ఇక దొరికింది ఎవరంటే మీటరు పెట్టుకునే రైతు, మీటరు పెట్టుకునే గృహ యజమాని, ఫ్యాక్టరీ యజమాని కాబట్టి వారిమీద అదనంగా శిక్షలు వేస్తాము అంటారు. ఏ రకంగా ఆపుచేస్తారో అదనంగా శిక్షలు వేసి నాకు తెలియదు. ఉద్యోగస్తులు వీళ్లను పట్టుకుంటే, బెదిరిస్తే ఎందుకు లంచం యివ్వాలి అంటారు మంత్రిగారు. లంచం ఇవ్వకపోతే ఉద్యోగస్తులు తీసుకోరుగా. అందుచేత ఎలక్ట్రిసిటీ తగ్గిందంటే లంచం పెట్టి తక్కువ చేసేదానికి వినియోగదార్లు పని చేశారు కాబట్టి ఈ వినియోగదారులపై అదనంగా శిక్షలు వేయవలసివుంటుంది. ఈ లంచం ఆడిగిన ఉద్యోగస్తులను నేను లంచం ఇవ్వను నువ్వు ఏమున్నా చేసుకో అని ధిక్కరించలేరు కాబట్టి ఇతనిమీద అదనంగా పన్ను వేస్తాము అని చెప్పడం చాలా తప్పుమాట. నా ఉద్యోగస్తులను కంట్రోలులో పెట్టుకోలేక, నిజాయితీపరులను చేయలేక అతనిని మంత్రిగానీ, డిపార్టుమెంటులోని ఉన్నత ఉద్యోగస్తులుగాని ఏమీ చేయలేక, రైతులు తిరగబడ్డాట, వినియోగదారు తిరగబడ్డాట, నేను లంచం ఇవ్వను. విద్యుచ్ఛక్తి వున్న రేటుప్రకారం ఇవ్వాలి అని రైతు దెబ్బలాడాలట. మనకు చేతకాదు. రైతు కావాలి. ఆ దెబ్బలాడనందుకు రైతుమీద పన్ను వేస్తున్నామని చెప్పి, అపరాధం చేస్తున్నామని చెప్పి ఈ బిల్లు తేవడం ఉద్యోగస్తులకు మరింత లంచాలు ఇచ్చుకొనేదానికి, వినియోగదారుని మరింత పీడించేదానికి దారితీస్తుందేతప్ప ఏమీలేదు. మీ ఉద్యోగుల బృందాన్ని ఎలా చెక్ చేసుకోవాలి, ఈ దొంగతనం జరగకుండా ఏమి చర్యలు తీసుకోవాలి? మీ ఉద్యోగస్తుల చేతకాకపోతే ఎక్కడికక్కడ పీపుల్స్ కమిటీలు పెట్టండి, వార్డు వార్డుకు గ్రామ గ్రామానికి ఆ మీటర్లు సక్రమంగా పని చేసేందుకు, చెక్ చేయడానికి అన్ని పార్టీల వారితో కూడిన కమిటీలు పెట్టండి. ఆ రకంగా సక్రమంగా వినియోగం చేయవచ్చుగానీ, ఈ రకంగా శిక్షలు వేస్తాము అంటే అది ఉద్యోగస్తులకు మరింత లంచాలు యిచ్చుకునే దుక్కా, ఉద్యోగస్తులు మరింత ప్రజలను బాధ పెట్టేందుకు దారితీస్తుందో తప్ప దొంగతనాన్ని రక్షించేందుకు ఏమాత్రం పనిచేయదు. అసలు అజంప్షనే వినియోగదారు దొంగ, అతన్ని పట్టుకోవాలి, పట్టుకొని మరింత జుర్మానాలు వేస్తూ వుండాలి అనే పద్ధతే చాలా తప్పు పద్ధతి ఈ మీటరు ఇంటిలో పెడితే ఇంటి యజమాని లేక రైతు ఉద్యోగస్తుడు లాలూచీ పడి దానిని మార్చివేశాడు సరయిన రీడింగు రాదని, అందుచేత మంత్రిగారు కొత్త ఉపాయము చెప్పారు. మీటరు ఇంటిలో పెట్టకుండా బయట పెడతారట. అప్పుడు ఉద్యోగస్తులు స్వేచ్ఛగా బయట ఏమన్నా చేసుకోవచ్చు. బయట చేసుకున్నదానికి ఇంటి యజమాని మీద శిక్ష వేయవలసిన అవసరం ఏమి ఉంది? నా ఇంటి మీటరులో ప్రభుత్వ సీలు ఉన్న మీటరులో 500లు కనపడుతూ ఉంటుంది. బయట వెయ్యి ఉంటుంది. దానికి నా బాధ్యత ఏమిటి? మీ ఉద్యోగస్తులు దానిని తీసి వెయ్యి చూపిస్తే నాకు శిక్ష ఏమి ఉంది? మీరు దానిని ఆధారంగా చేసుకొని ఇంట్లో ఉన్న మీటరును ట్రోసిపారేసి, నేను ఎక్కువ ఖర్చు పెట్టుకొన్నానని, ఇక్కడ తక్కువ ఉందని చెప్పి నా మీద జరిమానా వేసే పద్ధతి చాలా విచిత్రమైన పద్ధతి. ప్రభుత్వ ఉద్యోగస్తులు వచ్చి సీలువేసిన మీటరును

అక్కడ మీరు పట్టుకోకుండా, అక్కడ మీ ఉద్యోగస్థులు లాబూచీ అయితేనే తగ్గుతుంది. లాబూచీ అయిన ఉద్యోగులు ఇంటిలో ఉన్న మీటరు బట్టి వేయకుండా బయట పెట్టిని మీటరు రీడింగును ఇంటి యజమానికి, రైతుకు సంబంధం లేకుండా దానిమీద ఆ ఉద్యోగస్తులు ఏమి చెబితే ఆ రీడింగునుబట్టి శిక్ష వేస్తాను అని చెబితే ప్రతి రైతు కూడా, ప్రతి ఇంటి యజమాని కూడా ఆ బయట పెట్టిన మీటరు ఇష్టం వచ్చినట్లు మార్పు చేసేందుకు వీలుంది, వీలు ఉంది. ఎలాంటి చెక్ అవీ లేని ఉద్యోగస్తుల మాటలు విని వీరి మీద జరిమానాలు వేస్తాము అని చెప్పే పద్ధతి ఇది మరింత దారుణమైన పద్ధతి పోనీ ఇద్దరూ కలసి దొంగతనము చేస్తే చెరి సగము వేసినా కొంత అర్థము ఉంది. అప్పుడు ఉద్యోగస్తుడుకూడా జాగ్రత్తగా ఉంటాడు. 11-20 a.m.
లేకపోతే ఉద్యోగస్తుడి మీద ఏమీ ఉండదు దీనివల్ల మీరు ఉద్యోగస్తునికి ఇంకొక అవకాశము ఇస్తున్నారు. రైటు మీటరు ఉంది, ఆ మీటరు మీద చెక్ లేదు. అతను మార్చి వేస్తే రైతు ఎందుకు మీకు మొక్కాలి. ఇది చాలా మిస్‌యూజ్ అవుతుంది. అందుచేత మంత్రిగారి ఉద్దేశము పరస్పర విరుద్ధము అవుతుంది. ఉద్యోగస్తులు సహజంగా వినిమయదారుల మీటరు యూనిట్లు చూడకుండా రైటు పెట్టిన దానిని చూడడం వల్ల వినిమయదారులను బాధించడానికి వీలవుతుంది. కనీసం ఆ క్లాజు అయినా మానుకోవాలి. మీరు ఉద్యోగస్తులకు ఇప్పటికే చాలా అవకాశాలు ఇచ్చారు. మరల ఈ అవకాశం ఇవ్వడం అనవసరం. దీనిని ఆలోచించమని కోరుతున్నాను అంతే కాకుండా మంత్రిగారు ఎలక్ట్రిసిటీ వైరింగు, లైసెన్సులు విషయంలో మన రైతులు విజ్ఞానము లేని వారిచేత చేయించుకుంటున్నారు; దానివల్ల చాలా మరమ్మత్తులు జరుగుతున్నాయంటున్నాడు. అసలు 87వ క్లాజులో ఏమి చిక్కులు ఉన్నాయో, హైకోర్టు దానిని ఎందుకు కొట్టేసిందో, ఎవరు హైకోర్టుకు వెళ్ళారో మొదలగు వివరాలు నా దగ్గర లేవు కాబట్టి ఆ క్లాజు మంచిదో లేక ప్రమాదమైనదో నేను చెప్పలేను. మంత్రిగారు సమాధానము ఎప్పుడు దాని గురించి చెపుతారు. బిల్లులో 87వ క్లాజులో మొదటి పర్యాయము జరిమానా వేస్తామన్నారు. ఇంకా చేస్తూనే ఉంటే జరిమానా, రెండు నెలలకు తక్కువ కాకుండా శిక్ష అన్నారు. జరిమానా కట్టిన వాడు రెండు నెలలు ఎక్కడ ఆగుతాడు అసలు ఈ దొంగతనము రైతు కాని యజమాని కాని చేస్తున్నాడా? ఇద్దరూ ఉద్యోగస్తులతో లాబూచీ పడితే కదా ఇది జరిగేది. మీరు ఉద్యోగస్తులను కంట్రోలు చేయకుండా దీనిని ఎట్లా కంట్రోలు చేసారు. రెండు నెలలు శిక్ష వేసినా చిన్న చిన్న వారికే పడుతుంది. పెద్ద పెద్ద వారికి జరిమానా వేసినా, శిక్ష వేసినా మీరు అమలుపరుచలేరు ఆవి మీకు చేతకాదు. మాకూ చేతకాదు. వారు అందరినీ కొనేస్తారు. ఏమయినా చేయగలిగితే వారి ఆస్తి కనబడుతూ ఉంటుంది. నిజముగా పెద్దవారు చేస్తుంటే వారి ఆస్తి మీరు జప్తు చేయండి. వారి మీద మీరు శిక్ష ఏమయినా వేయండి. రెండు నెలలు వారికి జైలుశిక్ష అంటే వారు ఆ జైలును ఇంద్రభవనములా చేసేస్తారు. ఎప్పుడూ కూడా వారు ఆసుపత్రులలోనే ఉంటారు. అన్ని వ్యాపారాలు వారు జైలునుంచే చేస్తూ ఉంటారు. జైళ్ళను వారు తమ స్వంత భవనాలులా చేసుకుంటారు. రెండు నెల

జైలు చేయడం కూడా కష్టము. ఏ సబ్ మేజిస్ట్రేటు వారు నీకు రెండు నెలలు జైలు శిక్ష వేస్తే ఏమి వస్తుంది మేము రెండు వేలు ఇస్తాము అని కేసు కూడా కొట్టివేయించు కోగలరు. జైలు అనేది చిన్న చిన్న వారిని బెదిరించే దానికి పనికి వస్తుంది. ఆ చిన్న చిన్న శిక్షలు నేరము చేసినట్లు బుజువయితే రెండు నెలలు శిక్ష వేస్తాము అంటే అర్థము లేదు. శిక్ష వేస్తాము అంటే పెద్ద వారి మీద వేయండి. వారి మీద ప్రాసిక్యూషను పెట్టండి. ఈ బిల్లు మొత్తముగా చూస్తే ఇది ఉద్యోగస్తులు వినిమయదారులను బాధించేదానికి ఉపయోగ పడుతుంది. అందుచేత 87 వ క్లాజుకు సంబంధించినటువంటి 4వ క్లాజు తప్ప మిగిలిన 2, 3, 5 క్లాజులన్నీ అర్థములేని క్లాజులు. ఇప్పుడు ఉన్న అధికారులవల్ల దొంగతనాలు, దుర్వినియోగము జరుగుతోందని బుజువయినందు వల్ల మీరు పీపుల్స్ కమిటీలను వేయడమే మంచి మార్గము, అంతేకాని ఈ రకంగా చట్టాలు చేస్తాము అంటే ఏ రకంగా ఉపయోగము లేదు. కాబట్టి మంత్రిగారు ఆలోచించి మిగిలిన మూడు క్లాజులు విరమించుకొని 87వ క్లాజు మాత్రమే అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెట్టే ఉద్దేశము చెపుతూ పిలఫరేజ్ అంటే విద్యుశ్శక్తి చోరీ పెద్ద ఎత్తున సాగుతూ ఉన్నది, దానిని అరికట్టి విద్యుచ్ఛక్తిని పొదుపు చేసి సద్వినియోగము చేసే దానికి ఈ సవరణ ప్రధానంగా తీసుకోబడ్డది, మిగతా 1, 2, సవరణలు లైసెన్సులు ఇచ్చే అధికారం పొందడానికి అని అంటున్నారు. లైసెన్సులు ఇచ్చేటటువంటి ప్రొసీజరు విషయములో హైకోర్టు ఇచ్చిన తీర్పును అధిగమించడానికి ప్రభుత్వము వారు ఏమయినా సవరణలు తీసుకవస్తే వాటి విషయంలో నాకు సూత్రప్రాయంగా అభిప్రాయ భేదము లేదు. కాని ఇక్కడ విద్యుచ్ఛక్తి చౌర్యము అనేటటువంటి పేర ఒక సవరణ తీసుకవస్తున్నారు. చాలా మందికి కొత్తగా మీటర్లు ఏర్పాటు చేసి, ప్రిమిసెస్ బయట కూడా మీటర్లు ఏర్పాటుచేసి ఈ దొంగతనము చేసేవారిని దొంగలుగాపట్టుకొని వారిని పెద్దఎత్తున పెనాల్టీలు వేసేటటువంటి అవకాశాన్ని, అధికారాన్ని ఈ బిల్లు ద్వారా అధికారులకు కట్ట బెడుతున్నది, ఇదివరకే చాలా అధికారాలు ఉన్నాయి. సహజముగా మంత్రిగారు వారి బిల్లు సక్రమంగా ఉందని ఆలోచిస్తూ మాట్లాడతారు. ఒకసారి వారి దృష్టిని ఇండియన్ ఎల్క్ట్రిసిటీ చట్టం 1910 కి మళ్ళించమంటున్నాను. అప్పుడు ఏ పరిస్థితులలో ఈ విద్యుచ్ఛక్తి సప్లయి పర్యవేక్షణ చట్టం వచ్చింది, ఇప్పుడు ఉన్న పరిస్థితులు ఎమిటి, ఎటువంటి మార్పు ఇప్పుడు వచ్చింది అన్న విషయం మంత్రిగారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఇదివరకు 1910 లో ఈ చట్టం బ్రిటిష్ వారు తయారు చేశారు, ఇప్పుడు విద్యుచ్ఛక్తిని వ్యవసాయానికి, అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగిస్తూ విద్యుచ్ఛక్తి, అనేటటువంటిది ప్రజల దైనందిన కార్యక్రమాలలో ఒక భాగమై పోయింది. ఒక బాధ్యతగా మనము చట్టాన్ని తయారు చేసేటప్పుడు

ఆలోచించాలి. ఆ బాధ్యత అప్పుడు 1910 లో లేదు, వినిమయదారుల పట్ల ప్రభుత్వ వైఖరి ఏమిటి ? ఇది అంతా దుర్మార్గంగా దుర్వినియోగము చేస్తున్నారు అన్నప్పుడు అనేక సెక్షనులు, ఉప సెక్షనులు కూడా పెట్టడం జరిగింది. ఈనాడు పెద్ద ఎత్తున చోరీ జరుగుతోంది అంటే ఎవరు నిర్ణయించేది. ఇది ఒక టెక్నికల్ అంశము. మీటరు అనే ఒక యంత్రము ఉంటుంది ఆ మీటరును ప్రతివారు అమర్చుకుంటారు. తరువాత ట్రాన్స్‌ఫార్మర్స్ ఉంటాయి. లైన్ లాసెస్ ఉంటున్నాయి. విద్యుత్తుకి డిపార్టుమెంటు వారు తమ యంత్రాలను సరిగా అమర్చకపోవడం వల్ల, పరికరాలను సరిగా ఉపయోగించక పోవడం వల్ల, అతీగ ను బాగా బిగించక పోవడం వల్ల, ఇంకా అనేక కారణాల వల్ల రైతుకు నష్టము వస్తూ ఉంటే మరి రైతు మీకో కంప్లెంట్ పెట్టుకుంటున్నాడు. ఆయనకు నిరాటంకముగా విద్యుచ్ఛక్తి ఇస్తున్నారా? దినానికి 10, 12 గంటలు గారంటీగా సరఫరా చేస్తున్నారా? చేయ పోతే నష్టాలు వస్తే, ఆయన మోటారు కాలిపోతే, మీటరు కాలిపోతూ ఉంటే తిరిగ వందలు, వేల రూపాయలు కట్టమంటే రాత్రింపగళ్లు వ్యవసాయము నష్టము చేసుకొని బాధపడుతున్నాడే. ఈనాడు ఇవి అన్నీ ఆచరణలో చూస్తున్నాము. మంత్రిగారు కూడా విద్యుచ్ఛక్తి వినిమయదారుడే మేమంతా కూడా విద్యుచ్ఛక్తి వినిమయదారులమే అనుభవములో చూస్తే ఈ మీటర్ల వల్ల వస్తున్నటువంటి అనర్థకాలు. రైతులకు జరుగుతున్నటువంటి నష్టాలు ఇంత అని చెప్పడానికి వీలులేదు, మీటరుకు డబ్బు పుచ్చుకుంటారు. దాని బాధ్యత ఎవరిది? బోర్డు వారిది. ప్రభుత్వము వారిది. మీటరులో రెండు, మూడు కాయిల్సు ఉంటాయి. ఒక కాయిల్ కాలిపోయింది అంటారు రెండు కాలిపోయాయి అంటారు, మూడు కాలిపోయాయి అంటారు. ఒకసారి ఒకటి కాలిపోయింది అంటే వెయ్యిరూపాయలు వినిమయదారులపైన పెనాల్టీ వేశాము అంటారు. మరల మూడు కూడా కాలిపోయాయి, 3 వేలు రూపాయలు పెనాల్టీ కట్టమని పంపిస్తారు. ఇలాంటి ఆర్ బిట్రరీ అధికారాలు అక్కడి డివిజినల్ ఇంజనీరుకో, అసిస్టెంటు ఇంజనీరుకో ఇచ్చినట్లయితే వారు రైతులను హెరాస్ చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. ఈనాడు మీటరు వల్ల అనేక నష్టాలు వినిమయదారులకు జరుగుతున్నాయి, వందలు. వేల రూపాయల నష్టం వారు భరించవలసి వస్తోంది కాబట్టి ఈ మీటరు అనే దయ్యాన్ని తొలగించి దాని స్థానే కన్‌స్యూమర్ వాడే మెచ్. వీని బట్టి ఒక ఫీజుడు రేటు ఏర్పాటు చేసి ఈ నాడు జరుగుతున్నటువంటి ఈ నష్టాలను అరికట్టాలి. అంతేకాని ఆర్థికము లేకుండా అధికారులు ఏమను తీసుకొనే దానికి ఇంకా ఎక్కువ అధికారులు ఉపయోగించకుండా చేయడానికి ప్రభుత్వము చట్టాలను తీసుకువచ్చి ఇంకా 11-30 a.m.
ఎక్కువ అధికారాలు ఇవ్వడం అన్నది ఈసమస్య పరిష్కారము కాకుండా సమస్యను ఇంకా మరీ క్లిష్టము చేసి వినియోగదారులపట్ల ప్రభుత్వము మరి వెట్టుబాటువంటి ఒక న్యాయమైనటువంటి పద్ధతి కాకుండా అన్యాయమైన వంటి, అవాస్తవమైనటువంటి వైఖరి మానుకోవాలని ఈ బిల్లును ఆ పద్ధతిలో తిరిగి ప్రవేశపెట్టాలని ఈ పద్ధతిలో పనికిరాదని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. శివరామకృష్ణరావు (బద్వేల్) :—అధ్యక్షా, ఈ ఎలక్ట్రిసిటి బిల్లుపై పెద్దలంతరు మాట్లాడినారు. మాకు తెలుసునంతవరకు యిది చాల అనవసరమైన బిల్లు అని చెప్పడానికి ఎలాంటి అభ్యంతరం లేదు అనుకుంటాను. చిన్న తప్పు చేస్తే కన్‌స్యూమర్‌కు డిస్‌కనెక్షన్ యిస్తున్నాం. దాని తరువాత ఫైన్ వేస్తున్నాము. అదికూడ గాక యింప్రిసన్‌మెంట్ పెట్టి కన్‌స్యూమర్‌ను భయపెడుతున్నారు. గ్రామాలలో ఉండే కనూస్యూమర్స్ ఎలక్ట్రిసిటిని తీసుకోవాలంటే భయపడుతున్నారు అటువంటప్పుడు మళ్ళీ యింప్రిజన్‌మెంటు యింకా భయపెడుతున్నాం. Theft of energy, absence of mechanical deviser అనేది మెకానికల్ డివైజ్ ద్వారా కనిపెడుతున్నామని మెకానికల్ డివైజ్ ఎంతవరకు పని చేస్తున్నాయి? మెకానికల్ పవర్స్ దండగా ఉండే పరిస్థితి కనబడుతున్నది. టెక్నికల్ పీపుల్ చేయలేని పని మెకానికల్ devisers ద్వారా చేస్తామని అంటే ఎంత వరకు చేస్తామో తెలియడం లేదు. మంత్రివర్గం ఏ విధంగా నిర్ణయించిందో తెలియలేదు. "Theft of energy is also punishable under 379 of I.P.C. దీనిని గురించి ఎనాక్టుమెంటు తీసుకురావడంలో న్యాయంలేదు. గ్రామాలలో కనెక్షన్స్ యిచ్చినప్పుడు వోల్టేజ్‌లో ఫాల్టు వల్ల లీకేజ్ వల్ల మీటర్స్ చెడిపోయినట్లయితే ఆ చార్జెస్ కన్‌స్యూమర్ భరించాలి అంటున్నారు. పెట్టేటటువంటి మీటర్స్ కన్‌స్యూమర్ భరించాలా, గవర్నమెంటా అనే ప్రొవిజన్ కన్పించడములేదు. అగ్రికల్చరల్ కన్‌సూమర్స్‌కు యిప్పటికే మినిమమ్ బిల్లు వే చేయాలనేటువంటిది వున్నది తరువాత కెపాసిటర్స్ పెట్టడం అనేది సమంజసమైన పనికాదు. అగ్రికల్చరిస్ట్స్‌కు వారికి వచ్చే ప్రొడ్యూస్‌కే ధరలేదు. అటువంటప్పుడు ఎలక్ట్రిసిటికి సంబంధించి యిన్ని నిబంధనలు పెట్టడం న్యాయంకాదు. థెఫ్ట్ ఆఫ్ ఎనర్జి పెద్దపెద్ద యిండస్ట్రీస్‌లో పెద్దగా జరుగుతున్నది. గాని హౌస్ కన్‌స్యూమర్స్‌లో అగ్రికల్చర్‌లో జరగడంలేదని మనవి చేస్తున్నాను. మీటర్స్ పోవడం, థెఫ్ట్ ఆఫ్ ఎనర్జి పీటన్నిటిని ఆలోచన చేస్తే కొత్తగా పెట్టాల్సింది ఏమి లేదు. లైసెన్సులు యిచ్చే దానివల్ల ప్రమాదం జరుగుతున్నది అంటే ఆక్లాజు పెట్టవచ్చు. మిగతా క్లాజులు ఏ మాత్రం సమంజసంగా లేవని విరమించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కాట్టం శ్రీరామమూర్తి (పరవాడ) :—అధ్యక్షా, బిల్ ఫరేజ్ ఉంటే దానిని సమర్థిస్తూ ఎవ్వరూ సభలో మాట్లాడరు. ఆ బిల్ ఫరేజ్ అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకొనే చర్యలు ఎమిటి ? దానికి యిచ్చే శిక్ష ఏమిటి? కన్‌స్యూమర్స్ మీద ఏమి చర్య తీసుకోవాలో దానిలో వున్నది. ఆ చర్య తీసుకోవడమైనా ? దానిని అరికట్టే మార్గం ఇంకా ఏమైనా పద్ధతి వున్నదా డిపార్టుమెంట్ తీసుకొనే చర్యలు ఏమైనా ఉన్నాయా ? ఉంటే ఏమిటి ? దానిని గురించి ఏమైనా చెబుతారా ? ఏమైనా ఉంటే తీసుకుంటే తీసుకోవచ్చుగాని జైలుకు పోవడం విషయంలో కన్‌స్యూమర్ నెత్తిమీద పెట్టడం యిదే వారికి ఉన్నటువంటి వజ్రాయుధం. బ్రహ్మాయుధం. చిన్నదికాదు. బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్నారు. రాజారామ్‌గారు పవర్ తీసుకొన్నతరువాత వారికి ఉన్న పవర్ దీని మీద ఉపయోగిస్తున్నారు. ఎలక్ట్రిసిటి ఉన్నచోట వానికి లేకుండా రాకుండా అన్నుచేయడానికి మాత్రం లేదు. ఇది ఫండమెంటల్ రైట్. ఎలక్ట్రిసిటి

లేకపోతే నాగరికత లేదు. అభివృద్ధి లేదు. అంతఅవసరమైన ఎలక్ట్రిసిటిని యిచ్చిన వారికి తీసివేస్తాము. యిటువైన యివ్వము, మొత్తం లేకుండా చేయగలుగుతాము అంటున్నారు. ఇటువైన యివ్వడానికి నిరాకరించవచ్చు ఎంతకాలం అయినా చేయవచ్చు. కైము వారి యిష్టం. ఈ రకమైన పరిస్థితి మనకు చిక్కదు. ఈరంగా నిరాకరించే పద్ధతి సిద్ధాంత రీత్యా మంచిదికాదని మనవి చేస్తున్నాను. వీరికి జైలు శిక్ష వేస్తే ఈ డబ్బు కు రదని లెక్కవేశారు. మొత్తం ప్రాణం మీదకు తీసుకువస్తేగాని లొంగరు పిల్ఫరేజ్ చేసే వారికి చేస్తే వాస్తవమే. అట్టడుగున్న ఉన్న వారే కాకుండా పెట్టుబడిదారులు యి డస్ట్రియలిస్ట్స్ ప్రతి ఒక్కరు దీని క్రిందకు వస్తారు. సామాన్యంగా ధనవంతులు, పెట్టుబడి దారులకు యిటువంటివి రావడం తక్కువ. వచ్చినా తప్పుకు పోవడం తేలిక, అటువంటి ఘటనలు ఉన్నచోట లేదు. సామాన్యంగా భయపడేది అట్టడుగున ఉన్న మనిషిని కైతును ఇది చట్టంచేసిన వెంటనే కైతును జైలులో పెట్టే దాని కోసం అధికారం తీసుకుంటున్నారు. కైతు గరించికాదు అని మంత్రిగారు అంటున్నారు. కైతు గురించి లేదు అని మీరు తీసుకొనె ఆయుధం కేవలం కైతాంగం మీదనే ప్రయోగించే ప్రమాదం వున్నది. ఇవ్వాళ ఉన్నటువంటి అధికారాలలో ముఖ్యమైనటువంటిది కైతాంగాన్ని జైలులో పెట్టేది. అటువంటి పరిస్థితి ఏర్పడుతున్నది కాబట్టి మనవి చేస్తున్నాను. చిన్న విషయంగా తీసుకోవడానికి వీలులేదు.

1. డిస్ కనెక్టు చేయడం. 2. ఇవ్వము అని నిరాకరించడం. జైలులో పెడతాము అని చెప్పేదానికి ఒక సూచన చేస్తున్నాను. ఇంత డబ్బు యిన్వాల్వ్ అయిన చోట ఈ ఆయుధాన్ని ప్రయోగిస్తామని అనడం అవసరం. సాధారణ కుటుంబీకులకు, కైతుకు, యింకా ప్రతి ఒక్కరి మీద ఈ ఆయుధం పెట్టకపోవడం మంచిది కాదు.

శ్రీ గొతు లచ్చన్న :— అధ్యక్షా, ప్రతిపక్షసభ్యులు చాలా మంది చాలా విషయాలు చెప్పారు. నేను అదనంగా ఆ విషయాలలోకి వెళ్ళకుండా ముఖ్యమైన విషయాలు మాత్రంటున్నాను. ఒక ప్రాంతాన మినిమమ్ గ్యారంటీ అనేదానికి సంబంధించి కన్స్యూమర్ వద్ద ఒక డాక్యుమెంటు తీసుకుంటున్నారు. తమకు తెలుసు—ఆ మినిమమ్ గ్యారంటీ డాక్యుమెంటు తీసుకుని, మినిమమ్ రేట్ చార్జ్ చేస్తున్నారు. అయితే మినిమమ్ వర్ గనక సప్లయ్ చేయకపోయినట్లయితే మంత్రిగారిని ప్రాసిక్యూట్ చేయడానికి యిందులో ప్రొవిజన్ లేదు. ఒక హామీ యిచ్చిన తరువాత దానిని ఫుల్‌ఫిల్ చేయకపోయినట్లయితే—మంత్రిగారిపై కాకపోతే ఆ డిపార్టుమెంటుపైన అయినా చర్య తీసుకోవడానికి ప్రొవిజన్ వుండాలిగదా. మాము యిచ్చిన హామీలే మాము ఉల్లంఘించినప్పుడు మనకేమీ శిక్ష లేదట, ఎవరో చేసినదానికి వారివి శిక్షిస్తారట అందుకుగాను తమకు అధికారం కావాలి అంటున్నారు ఒక కైతు యొక్క మీరును మోసంచేసో కృత్రిమంగానో వుపయోగించుకునే అవకాశం వుంటుందని మంత్రిగారు ఆర్డ్యూ చేస్తున్నారు మంత్రిగారు ఎప్పుడూ సభ్యుల్ని వదిలి దూరంగా వెళ్ళరని నాకు తెలుసు! ఈ డిపార్టుమెంటు యొక్క ఉద్యోగులు లేనిదే యీ మంత్రము,

తంత్రమూ జరగదు. ఫిల్ఫరేజ్ అనేది ఒక ఇన్నొసెంటు రైతు తనంతట తానుగా ఎక్కడా చెయ్యలేదు. దానికి టెక్నికల్ ఎయిడ్ కావాలి, ఆ టెక్నికల్ ఎయిడ్ మంత్రిగారి డిపార్టుమెంటు యివ్వాలి, మరొకరు కాదు. అందువలన, దీనికి టెక్నికల్ ఎయిడ్ యివ్వడమనేది వున్నదనేది ఒక సమస్య, అటువంటప్పుడు వారిపై వేస్తామనడం ఎంవరకు సరియైనదో తమరు ఆలోచించాలి. రెండవది - ఏ డిపార్టుమెంటు అయితే యీ సర్వీసు యిస్తున్నదో ఆ డిపార్టుమెంటు అధికారే న్యాయాధికారా ? ఎప్పుడయినా సరే జ్యుడిషియల్ అనేది సెపరేట్‌గా, ఇండిపెండెంట్‌గా వుండాలి. ఒక ఆఫీసరును నియమించి, అతనికే సర్వాధికారాలు యిస్తే ఆ అధికారాలు ఎవరికి వుపయోగపడతాయి ? అవసరమైతే చివరకు, పార్టీ ఎలక్షన్సుకు పనికివచ్చే విధంగా తయారవుతాయి. అది కాదని తమరు అనగలరా ? అసలు యిన్ని అధికారాలు యివ్వడం తప్పు. అంతేగాక, ఎవరు తప్పు చేశారు, ఏమి తప్పు చేశారు, ఎట్లా చేశారు అనేది నిర్ణయించడానికి ఒక ప్రత్యేక ప్రొసీజరు, ఇండిపెండెంటు సంస్థ వుండాలి. అంతేగాని, దీనిని ఒక ఆఫీసరుకు పదిలిపెట్టడం సరికాదు. ఎందుకంటే, దిగువ ఆఫీసరు చేసిన పొరబాట్లు పై ఆఫీసరు కప్పిపుచ్చడం అనేది సాంప్రదాయంగా వస్తున్నది. అందుచేత దీనిని తేలిగ్గా కాకుండా సీరియస్‌గా తీసుకుని ఆలోచించాలి.

ఒక తప్పుకు ఒకేసారి మూడు శిక్షలు విధిస్తున్నారు. ముందు ఫలానా అచ్చన్న తప్పు చేశాడు, అతని మీటర్‌లో తప్పు జరిగింది కాబట్టి పెనాల్టీ వెయ్యండి అని తరువాత డిస్‌కనెక్టు చేయ్యడం, తరువాత ప్రాసిక్యూట్ చెయ్యడం ఇన్ని అధికారాలు మీకు ఎవరిచ్చారు ? ఎక్కడయినా ప్రపంచంలో యీ విధంగా వుందా ? యిన్ని అధికారాలు మీకు ఎందుకు ? ఇప్పుడు వున్న అధికారాలతోనే చస్తున్నాం మీరూ, మేమూ చస్తున్నాం. అవసరమైతే మీపై కూడ పిల్ఫరేజ్ చార్జ్ పెట్టే అవకాశం వుంటుందా, లేదా ? అందుచేత, దయచేసి దీనిని నవ్వుతాలుగా తీసుకోకండి. దీనిని తప్పనిసరిగా మీరు పునరాలోచించాలి. మీరు యిప్పుడు పాస్ చేసుకోవాలంటే పాస్ చేసుకోగలరు, కాని వుత్తరో త్తరాయిది రైతాంగంపై కఠు సాధింపు చర్యగా అవుతుంది. అంతేగాక, అంచగొండితనం పెంచడానికిగాను అలోచించి మీరు యీ ప్రొవిజన్ పెట్టారు అని అంటే అది మర్యాదగా వుండదు. దానికి నాకు సాహ్యం లేదు. నేను ఆ మాట కూడా అనలేను. కాని, మొత్తం మీద యిది చాలా అన్యాయం. అధ్యక్షా, తమరు న్యాయవాది, తమరు ఆలోచించండి. ఒక నేరానికి మూడు శిక్షలు వేస్తున్నారు. పెనాల్టీ, డిస్‌కనెక్షన్, ప్రాసిక్యూషన్. అందువల్ల, ముఖ్యంగా మినిమమ్ గ్యారంటీ ప్రకారం పవర్ యివ్వకపోయినప్పుడు మంత్రిగారికి శిక్ష వేసే అధికారం, ఆ ప్రొవిజన్ కూడా యిందులో కలపాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. రాజారాం :— అధ్యక్షా, నేను యీ సవరణ బిల్లు ప్రవేశపెట్టి చర్చలోకి తీసుకురాదలచుకున్నప్పుడు క్లుప్తంగా పరిమిత మైన ఉద్దేశాలే నేను ప్రస్తావించాను. నాకు తెలుసు యీనాడు విద్యుచ్ఛక్తి యొక్క అవసరం. దాని యొక్క ప్రాధాన్యత ఎంత వుంది? అనే విషయంలో గౌరవ సభ్యులకు వున్న పరిజ్ఞానం నేను తెలుసుకున్నాను, కాని యీ బిల్లు పరిమితిని దాటి వారు చాలా

విషయాలు సెలవిచ్చారు. రేపు బడ్జెట్ డిమాండ్స్‌లో పవర్ డిమాండు కూడా వస్తుంది. పవర్ డిమాండుపై డిస్కస్ చేసేటప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డులోగాని, జరుగుతున్న అవినీతికి సంబంధించిగాని, రైతులు, యితర వినియోగదార్ల అవసరాలు, వారి బాధలు మొదలయిన విషయాలన్నీ వివరంగా చెప్పవచ్చు. అప్పుడు వాటికి నేను క్లుప్తంగా సమాధానం చెప్పవచ్చు. ఇప్పుడు పరిమితమైన లక్ష్యాలతో దీనిని తీసుకురావడం జరుగుతున్నది. ఇందులో కొత్తగా ఏమీలేదు. రెండు వుద్దేశాలు మాత్రమే,అన్ లైసెన్స్‌డ్ కాంట్రాక్టర్సు, వైర్‌మన్,లైన్‌మన్ పనిచేస్తున్నారు కాబట్టి, హైకోర్టు రెండుసార్లుకొట్టివేసింది కాబట్టి, కేంద్రవిద్యుత్ సంస్థవారు సూచించారు. కాబట్టి అమెండు చేస్తున్నాం.

(శ్రీ ఎం. ఓంకార్ :—దానినెవరు ఆక్షేపించారు; ఆక్షేపించనివాటి గురించి మంత్రిగారు ఎందుకు చెబుతున్నారు. ఆక్షేపించినవాటి గురించి చెప్పండి.

(శ్రీ జి. రాజారాం :—విద్యుచ్ఛక్తి అపహరణ విషయం సెలవిచ్చారు. 11-50 a.m.
ఇందులో మేము కొత్తగా చేస్తున్నది ఏమీలేదు. ఇదివరకు ప్రతిపక్షనాయకులు గౌతు లచ్చన్నగారు ఎలక్ట్రిసిటీ మంత్రిగా వున్నారని నాకు జ్ఞాపకం, వారు వున్నప్పుడు వున్న యాక్టే యిప్పుడు వున్నది. అందులో ఏమీ మార్పులేదు. అప్పుడు వారిని పిల్‌ఫరేజ్ క్రింద శిక్షిస్తే యిప్పుడు నన్ను శిక్షించినా ఫర్వాలేదు. కాని, యిప్పుడు యిందులో చేసే మార్పులు ఏమీలేవు. ఒకటే ఒకటి—యిదివరకు విద్యుచ్ఛక్తి అపహరణ చేస్తే ఏమి సెక్షన్ యిదివరకు యాక్టులో వున్నదో అదే తప్ప మేము కొత్తగా ఏమీ చేసేది లేదు. ఐ.పి.సి. క్రింద వారికి ఏమేమి వున్నవో అవే వున్నవి. ఒకటి మేము అదనంగా... ...

(శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు :—ఇందులో నేర నిర్ణయం చేసేది ఎవరు ?

(శ్రీ జి. రాజారాం :—చెబుతాను. ఈ యాక్టులో యిదివరకే థెఫ్ట్ ఆఫ్ ఎనర్జీకి సంబంధించి కొన్ని అధికారాలు బోర్డుకు, గవర్నమెంటుకు ఐ.పి.సి. క్రింద వున్నాయి. ఈనాడు రెండు సవరణలు చేస్తున్నాం. ఒకటి ఇంట్లో వున్న మీటర్‌కు సంబంధించి అధికారం లేదు కాబట్టి, దానిని చెక్ చెయ్యడానికి ఆ ప్రెమిసెస్‌లో బయట బోర్డు ఖర్చుతోనే ఒక మీటర్ పెట్టదలచుకున్నాము. ఆ రెండూ టాలీ అవుతున్నాయో, లేదో తెలుసుకోవడంకోసం, అంతకంటే ఇందులో యింకేమీ లేదు. దీనిలో బాధాకరమైన విషయమేమిటో నాకు అర్థం కావడం లేదు. సెక్షన్ 28B లో from the words 'placed upon such premises' the words 'placed upon or outside the premises' should be there. అంటే, బయటపెట్టే మీటర్ ఖర్చు కన్స్యూమర్‌పై వుండదు. బోర్డువారే భరిస్తారు.ఆ విధంగా ఎర్పాటుచేయడానికి మాత్రమే అధికారం తీసుకుంటున్నారు.

ఇంక, అన్నింటికంటే బాధాకరంగావున్నట్లు గౌ. సభ్యులు చెబుతున్నది— రెండు నెలల జైలు శిక్ష. అధ్యక్షా, థెఫ్ట్ ఆఫ్ ఎనర్జీ విషయంలో డిస్‌క్వెస్ట్ చేయడం యాక్టులో యిదివరకే వున్నది. ఎట్లా చెయ్యాలనేదానికి సంబంధించి

ప్రాసీజర్ వుంది. డి.ఇ. నుంచి యస్.ఇ. చీఫ్ ఇంజినీరు, బోర్డు తాను నేరస్థుడిని కాదని రుజువు పరచుకోవడానికి యీ విధంగా అనేక స్థాయిలు వున్నాయి. చివరికి ప్రభుత్వం వరకూ రావచ్చు. కోర్టుకు కూడా పోవొచ్చు. విద్యుచ్ఛక్తి అపహరణ నేరాలకు సంబంధించి యిదివరకు హైకోర్టువరకూ వెళ్ళినవారు ఎవరూ గెలవలేదు. అందువల్ల పూర్తిగా ఫుల్ ఫ్రూఫ్ అయితేనే నేరస్థుడిగా తీసుకోవడం జరుగుతుంది. ప్రతివారినీ అనడం సరికాదు. అపహరిస్తే పెనాల్టి, డిస్‌కనెక్షన్ యీ ప్రాసీజర్ అంతా యిదివరకే వున్నది. కొంతమంది విషయంలో మూడు నాలుగు సార్లు డిస్‌కనెక్షన్లు పెనాల్టీలు వేసినప్పటికి కొనసాగిస్తూనే ఉంటారు. అటువంటి, హాబిట్యుయల్ అఫెండర్ను విషయం దీని క్రింద వస్తుంది. Every first offender is not going to be prosecuted.

(శ్రీ పి.జనార్దనరెడ్డి:—చట్టంలో అట్లాగే పెట్టవచ్చును కదా.

(శ్రీ జి. రాజారాం: అట్లాగే ఉంది. ప్రతి ఒక్కరిని జైలుకు పంపాలని కాదు. రైతుల సహకారంతో బలంతో అభిమానంతో ప్రభుత్వంలోనికి వచ్చిన వారం మేము. వారిని హరాస్ చేయాలని మాకు ఎందుకు ఉంటుంది ? ఐతే సమాజంలో జరుగుతున్న అపహరణ దురాచారం కొంత అరికట్టవలసి ఉంది. సుందరయ్య గారు చెప్పినట్లుగా, అలవాటు ప్రకారం చేసే వారు ఉన్నారు. వారికి ఇంతవరకు శిక్ష లేకుండె. అది కూడా ది కోర్ట్ మే అన్నాం.

(శ్రీ భాట్టం (శ్రీరామమూర్తి:— వారికే కన్‌ఫైన్ చేయండి.

(శ్రీ గౌతు లచ్చన్న:—అటువంటి అనుభవం కలిగిన వారిని చేర్చి తెలుసుకుంటే ఏమైనా తెలుస్తుందేమో.

(శ్రీ జి. రాజారాం:—ఏమైనా హాబిట్యుయల్ గా ఐనప్పుడే. నేను అనవసరమైన విషయాల్లోకి పోను. పవర్ డిమాండు వచ్చినప్పుడు సంపూర్ణమైన జవాబు అన్నింటికి చెబుతాను. పీపుల్స్ కమిటీల గురించి సుందరయ్య గారు చెప్పారు. పంపిణిమొత్తం వినియోగదారులకే ఇవ్వాలనేది ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వలక్ష్యం. సిర్సిల్ల, రాయఛోటి ఎన్నో చోట్ల కోఆపరేటివ్ సొసైటీలకు ఇచ్చాం.సిద్ధంగా వినియోగదారులుంటే సెంట్రల్ పాయింటుకు సప్లయి చేయదలచుకున్నాం. సహకార సంఘాలు పెట్టుకుంటే సంతోషంగా అంగీకరించి వినియోగదారులకు పంపిణీ అప్పగించడానికి సిద్ధంగాఉన్నాం. ఎవరినో ఎదో సాధించాలని బాధించాలని కాదు. ఈ విధంగా దొంగశనర చేయడం అలవాటు పడిన వారికి భయం ఉండాలి. ఆ ఉద్దేశంతో తెచ్చిన బిల్లు తప్ప ఎవరిని హరాస్ చేయాలని కాదు.This will not lead to unnecessary harassment of any consumers. This will be used very sparingly, very discreetly and if a consumer is found in the habit of pilfering, inspite of warnings and penalties and if he does not mind himself, then only the prosecution will come

అంతగా బాధ పడవలసిందేమీ లేదు. రైతులపై కక్షతో తెచ్చినబిల్లు కాదని చెబుతూ దీనిని గౌరవ సభ్యులు ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— మరొక సారి మంత్రి గారికి ఇది చాలా ప్రమాద కరమైన బిల్లు అని మనవి చేస్తున్నాను. లంచగొండి ఉద్యోగులకు మరింత అధి కారాలిచ్చి పోలీసులు ఏ విధంగానైతే ఏకపక్షంగా వ్యవహారం చేసుకొనే పరిస్థితి ఉందో అదే పరిస్థితిలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారికి సర్వ అధికారాలు ఇస్తు న్నారు. సె. 87 కు తెచ్చిన సవరణకు మేము ఆక్షేపణ తెలపడం లేదు. మిగతా సవరణలు ఉపసంహరించుకోవాలని ఇప్పటికైనా ఆలోచించాలని కోరుతున్నాను.

Mr. Speaker:—The question is;

"The Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 1978 be taken into consideration".

Sri G. Latchanna pressed for division and the House then divided

Ayes; 86 Noes: 48 Neutrals: Nil

The Motion was adopted and the Bill was considered.

CLAUSE (2)

Sri M. Omkar:—Sir, I beg to move:

"For the existing proviso to clause 2 substitute the following;—

"Provided further that wherever pilferage of energy takes place the concerned officer or officers who are made responsible under rules of the Act shall be exclusively held responsible for it and liable for punishment including fines, penalities and prosecution".

Mr. Speaker:—Amendment moved.

(Pause)

The question is:

"For the existing proviso to clause 2 substitute the following;—

"Provided further that wherever pilferage of energy takes place the concerned officer or officers who are made responsible under rules of the Act shall be exclusively held responsible for it and liable for punishment including fines, penalities and prosecution."

Sri P. Sundarayya pressed for division and the House thus divided thus

Ayes: 48 Noes; 86 Neutrals; Nil

The Amendment was lost.

Mr. Speaker:—The question is:

"That Clause 2 do stand part of the Bill."

12-00 noon The Motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE (3)

Sri M. Omkar: —In view of the assurance given by the Hon. Minister I am not moving the amendment.

Mr. Speaker:—The queston is:

"The Clause 3 do stand part of the Bill."

(Sri P.Sundarayya pressed for division and the House thus divided).

Ayes: 88 Noes: 55 Neutrals: nil

the Motion was adopted, and Clause 3 was added to the Bill.

CLAUSE 4

Mr. Speaker:—The question is:

"That Clause 4 do stand part of the Bill."

The Motion was adopted and Clause (4) was added to the Bill.

CLAUSE (5)

Sri M. Omkar :—Sir, I beg to move: " Delete Clause 5." and "Add the following as new clause: "the electricity rates for agriculturists shall not exceed Rs. 0.12 paise per unit."

Mr. Speaker:—Amedments moved.

(Pause)

The question is: "Delete Clause 5."

(Sri P. Sundarayya pressed for division and the house then divided)

Ayes: 55 Noes: 88 Neutrals: Nil

The Amendment was lost.

Mr. Speaker :—The question is:

"Add the following as new clause." "the electricity rates for agriculturists shall not exceed Rs. 0.12 paise per unit."

Sri P. Sundarayya pressed for divison and the House divided thus

Ayes: 55 Noes: 88 Neutrals: Nil

The Amendment was lost.

Mr. Speaker :—The question is :

"That Clause 5 do stand part of the Bill".

The Motion was adopted and Clause 5 was added to the Bill.

CLAUSE (1), ENACTING FORMULA & LONG TITLE

Mr. Speaker :—The question is :

"That Clause (1), Enacting Formula and Long Title do stand part of the Biil."

The Motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri G. Rajaram :—Sir, I beg to move :

"That the Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 1978 be passed."

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్ష, ఏమైనా బిల్లు మెజారిటీతో పాస్ అపుతోంది. కాని దీనిని అమలుచేసేటపుడు అయినా ఇది ఎసేబ్లింగ్ క్లాజు కాబట్టి జాగ్రత్త తీసుకోవాలి. ప్రభుత్వము డబ్బు ఖర్చుపెట్టి బయట మీటర్లు పెట్టే బదులు ఆసలు పెట్టకుండా వుంటే వారికి లాభము వుంటుంది. ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుంది. మీటర్స్ బయట పెడుతున్నారు. ఇంట్లో వున్న మీటరుకు బయట వున్న మీటరుకు తేడా వస్తే బయట మీటరు ఎంత ఎక్కువ చూపిస్తే దానిప్రకారము వేస్తాము. అంటున్నారు. బయట మీటరుమీద ఎవరి కంట్రోల్ వుంటుంది ? ఉద్యోగులకే వుంటుంది. మీటర్స్ బయట పెట్టకుండా వుండాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి డబ్బు మిగులుతుంది. ఉద్యోగులకు ఆనవసరమైన అవకాశము. యిచ్చేది లేకుండా పోతుందని మనవిచేస్తున్నాను. రైతులు కాని, వినియోగదారులు కాని దొంగతనము చేస్తారని తేలికగా చెబుతున్నారు. అమలు చేసేటపుడు వారి ఉద్యోగులు ఎందుకు అపు చేయలేక పోయారు అనేది చూపించాలి కాని నోటీసు లేకుండా డిస్‌కనెక్ట్ చేస్తారని అనడము న్యాయము కాదు. నోటీసు లేకుండా డిస్‌కనెక్ట్ చేసే అధికారాన్ని వినియోగించవద్దు అని నా కోరిక. నోటీసు యివ్వండి. వారము రోజులో, 15 రోజులో నోటీసు యిచ్చి డిస్‌కనెక్ట్ చేయాలి తప్ప దొంగతనము చేస్తున్నారని తోచినది కాబట్టి నోటీసు లేకుండా, రిప్రజెంటేషన్ లేకుండా డిస్‌కనెక్టు చేయవద్దని, మనవిచేస్తున్నాను. శిక్ష వేసే దానికి సంబంధించి ఇక్కడ మంత్రిగారు ఒకటి చెప్పారు. ఇక్కడ మంత్రిగారు చెప్పినదానికి కోర్టు లక్ష్యం చేయదు ఏదైనా కాగితం పైన వుండాలి. అలవాటుగా చేసే వారిపైన చేస్తాము అంటున్నారు. వేలు లక్షలు వున్నవారిమీద రెండు నెలలు కాదు, 2 సంవత్సరాలు శిక్ష వేసినా మాకు అభ్యంతరం లేదు. అధికారం వుంది చిన్నవారిపైన శిక్ష వేసే పద్ధతి మొదలు పెట్టవద్దు.

(శ్రీ) గౌతు లచ్చన్న :—అధ్యక్షా, చెప్పినది చెబుతున్నారు అంతే నేను సమాధానము చెప్పలేను కాని పిల్ ఫరేజి అని నిర్ణయము ఎక్స్‌పార్టీగా తీసుకునే ప్రొసీజరు వుంది. దానికి సంబంధించిన ఆధికారి ఎవరైనా తన ఆధికారాన్ని వినియోగించడానికి అవకాశము లేదని మంత్రిగారు చెప్పలేరు వారికి సంపూర్ణమైన అధికారము యిచ్చారు. నోటీసు ఏమి లేకుండా పిల్ ఫరేజి చేస్తున్నారని డిస్‌కనెక్టు చేయడం, పెనాల్టీలు వేయడం, ప్రాసిక్యూషన్ లాంచ్ చేయడం అనే పద్ధతి తీవ్రమైన పరిస్థితి తీసుకురావడానికి దారి తీస్తుంది. అసందర్భమైన పరిస్థితులు వస్తాయి. అందువల్ల మంత్రిగారు దీనిని పునరాలోచన చేయవలసిన ఆవసరము వుంది. చూకు మెజారిటీ వుంది, పాస్ చేసుకుంటాము అంతే ఆది వేరు విషయం కాని దీనివల్ల చాలా తప్పులు జరుగుతాయి. ఇటువంటిదానిలో డిపార్టుమెంటుకు సంబంధము వుందా లేదా అని పరిశీలన చేయవలసిన ఆవసరం లేదని మంత్రిగారు చెలవివ్వగలరా? డిపార్టుమెంటులోని ఏ లెవెల్‌లో అయినా ఎవరి సహాయము లేనిదే ఇది జరుగుంతుందా? దొంగతనము జరగాలని ఎవరు సమర్థించరు. తప్పకుండా దొంగతనము జరిగినప్పుడు పట్టుకోవాలి. ఏ స్థాయిలో జరిగినా పట్టుకోవాలి. దొంగతనమును పట్టుకొనడము న్యాయమే. కాని దొంగతనాన్ని ఆరికట్టడానికి దీనిని చేస్తున్నామని చెప్పి దొంగతనము చేసేపద్ధతికి దారి తీస్తుందేమో పునరాలోచన చేయవలసిన ఆవసరము వుందని మనవి చేస్తున్నాను.

12-10 p.m.

(శ్రీ) పూల సుబ్బయ్య :—అధ్యక్షా, ఈ చట్టం ద్వారా అధికారం పొందుతున్నారు. కాని ఈ అధికారం మంత్రిగారికి దఖలు కావడంలేదు. క్రింద పనిచేసే అధికారులకు దఖలు అవుతున్నది. ఇక్కడ హామీ ఇచ్చినా అక్కడ జరిగే చర్యలకు మంత్రిగారు ఏమి చేస్తారో అర్థం కావడంలేదు. రెండవది, పార్సికూట్ చేసే అధికారం తీసుకుంటున్నారు. ఇది చాలా ప్రమాదకరమైన చర్య. కన్‌జ్యూమర్ రిప్రజెంటేటివ్స్, గవర్నమెంటు ప్లీడర్, ఉద్యోగులు వీరి ముగురిని కలిపి ఒక సంఘాన్ని ఏర్పాటుచేసి, ఆ సంఘం ఒప్పుకున్న తరువాత పార్సికూట్ చేస్తే సరిపోతుంది కనుక ప్రభుత్వం దీనిని తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను. దొంగ అనేది తేల్చడం అధికారులమీద వదలడం సబబుకాదు కనుక ఈ ముఖ్యమైన సూచనను మంత్రిగారు ఆమోదించాలని కోరుతున్నాను.

(శ్రీ) వల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, క్లాజు రెండులో శిక్ష విధిస్తున్నారు. ఎవరు ట్యాంపర్ చేసినా రైతు బాధ్యుడు అయ్యే పరిస్థితి వుంది. ఏ అధికారికి అయినా రైతుమీద కోపం వుంటే ఆ అధికారే ట్యాంపర్ చేసి రైతు తప్పు చేశాడవచ్చు. కనుక రైతుకు రక్షణ కల్పించవలసిన బాధ్యత మంత్రి గారిపై వుంది. దానిని ఏ విధంగా కట్టుదిట్టంగా చేస్తారో మంత్రిగారిని క్లారిపై చేయవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ) కె. (శ్రీ)రామమూర్తి :—మేము చెప్పింది ఒప్పుకోకపోయినా (శ్రీ)వాసులు రెడ్డిగారు చెప్పినదానిని మంత్రిగారిని ఒప్పుకోమనండి. మంత్రిగారు ప్రివిలేజ్‌ను సాధించారు కాని దానిని ఏమ్మకమీద వేయకండి.

(శ్రీ) జి. రాజారాం :—గౌరవ సభ్యులు ఇదివరకు పాసిక్యూషన్ అధికారం లేదని అంటున్నారు. అది వుంది.

(శ్రీ) పి. జనార్దన రెడ్డి :—ఇదివరకు లేదు, ఎందుకు అబద్ధాలు చెపుతారు? రెండు నెలలు శిక్ష వేయడం ఇదివరకు లేదు.

(శ్రీ) గౌతు లచ్చన్న :—అబద్ధం అనేమాట పార్లమెంటరీ కాకపోయినా వర్లెటూర్లనుండి వచ్చినవారు అసత్యం అనేమాట వాడలేరు. అబద్ధం అనే అంటారు.

(శ్రీ) జి. రాజారాం:—ప్రాసిక్యూషన్ క్లాజు కొత్తగా ఏర్పాటు చేశామని కాదు. ఇట్ ఈజ్ ఆల్ రెడీ దేర్. ఒక ప్రొవిజో పెట్టాము. Provided that in the case of a second or subsequent conviction and not the first. అలవాటు పడిన వాడిపై కఠిన చర్య తీసుకోటానికి అధికారం వుండాలని పెట్టాం. ఇంతవరకూ రైతులను, వినియోగదారులను అనవసరంగా ఎలా హెరాస్ చేయలేదో ఇదే పాలసి కంటిన్యూ అవుతుంది. (శ్రీ)నివాసులు రెడ్డిగారు ఉద్యోగుల గురించి చెప్పారు. అలాంటి ఉద్యోగులను నేను రక్షించటానికి సిద్ధంగా లేను. ఉద్యోగిది తప్పు అని రుజువు అయితే సస్పెండ్ చేస్తున్నాము. ఉద్యోగి 12 వ తేదీ వెడతాడు. అప్పుడు మీటర్ సక్రమంగా వుంటుంది. కన్స్యూమర్ 15 వ తేదీ తెస్ట్ చేస్తాడు. మీటర్ 15 వ తేదీ టాంపర్ చేస్తాడు. అప్పుడు ఆఫీసర్‌ను ఎందుకు సస్పెండ్ చేయాలనికొంతమంది అడుగుతున్నారు. కొల్యూజన్ ఎక్కడ వున్నదో అక్కడ కఠిన చర్యలు తీసుకుంటున్నాము. కొన్నిచోట్ల సస్పెండ్ చేశారు. డిస్మిస్ అయిన వారు కొందరు వినియోగదారుల వద్దకు వెళ్ళి ఎలా టాంపర్ చేయాలో కూడా చెబుతున్నారు.

(శ్రీ) గౌతు లచ్చన్న:—డిస్మిస్ మానేసి జైలుకు పంపండి.

(శ్రీ) జి. రాజారాం:—(శ్రీ)నివాసులు రెడ్డిగారు చెప్పినట్లు కక్షతో ఉద్యోగి ఏదైనా చేస్తే అది ఫిల్పరేజ్ క్రిందకు రాదు. He has got every right to prove himself that he is innocent. ఆయన గతంలో ఎంత ఖర్చు చేశాడు, ఎంత బిల్లు కట్టాడు చూసి ఆ ప్రకారమే ఈ సంవత్సరం కూడా కడుతున్నాడని రుజువు చేసుకోంటే శిక్ష వేయలేదు. ఆ రక్షణ వినియోగదారుకు వుంది.

(శ్రీ) గౌతు లచ్చన్న:—ఫెల్యూర్ ఆఫ్ సప్లయి వున్నప్పుడు ఏమి చేయాలి.

(శ్రీ) జి. రాజారాం:—ఆ ఖాళీ నాది కాదు.

Mr. Speaker:—The question is:

That the Indian Electricity (Andhra Pradesh Amendment) Bill, 1978 be passed.

The motion was adopted and the Bill was passed.

THE ANDHRA PRADESH CO-OPERATIVE SOCIETIES (AMENDMENT) BILL, 1978.

The Minister for Co-operation (Sri N. Amarnath Reddy) :— Sir, I beg to move :

That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 1978 be taken into consideration.

Mr. Speaker :—motion moved.

(శ్రీ) సిహెచ్. పరశురామ నాయుడు :— అధ్యక్షా, నేను బి. ఎ. బి. ఎల్. సీనియర్ ఎడ్వకేటును. మీరు కూడా ఎడ్వకేటుగా వున్నారు. ఈ బిల్లు ఒరిజినల్ యాక్టు ఇక్కడ ఇవ్వకపోతే ఎలా అర్థం చేసుకోవాలి. అసలు ప్రొవిజన్ ఏమిటో, ఎమెండ్ మెంటు ఏమిటో తెలుసుకోవడం కష్టం. ఆ చార్ట్ మాకు అందచేయలేదు.

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి :— ఈ బిల్లును ఇదివరకు మూడుసార్లు ప్రవేశ పెట్టారు. ఇది నాల్గవసారి.

(శ్రీ) సిహెచ్. పరశురామ నాయుడు :— ఎన్నిసార్లు పెట్టినా ఇప్పుడు పెట్టాలని కోరుతున్నాను. ఈ బిల్లును కన్సిడరేషన్‌లోకి తీసుకోబోయే ముందే ఇది డిఫెక్టివ్‌గా వుందని మనవి చేస్తున్నాను. మాకు కావలసిన ఇన్ఫర్మేషన్ ఇక్కడ లేదు. ఇక్కడ మూవ్ చేసే బిల్లు సమగ్రంగా వుండాలి, సభ్యులకు అర్థమయ్యేట్లు వుండాలి. ఇది ఎవరికి అర్థమయిందా అని చెప్పండి. ముందు మనకు అర్థం కావాలి కదా.

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి :— తెలుగులో ఇవ్వడం జరిగింది, ఇంగ్లీషులో ఇవ్వడం జరిగింది. ఎందుకు ఎమెండ్ చేయవలసివచ్చిందో చెప్పడం జరిగింది. నాలుగుసార్లు పెట్టటం జరిగింది.

(శ్రీ) గాతు లచ్చన్న :— గౌరవ సభ్యులు రెయిజ్ చేసిందేమంటే, బిల్లు ప్రతిపాదించేప్పుడు ఒరిజినల్ క్లాజెస్ వాటి అమెండుమెంట్సు తెలియజేసే సభ్యులు చదివి అర్థం చేసుకోడానికి వీలుటుందని. ఆ విధంగా తెలియజేయ లేదు. ఉపన్యాసములో చెబుతామంటే మీ అబ్జర్వేషన్సు మీకు అనుకూలంగా వుంటాయి. ఎగ్జిస్టింగ్ క్లాజెస్, వాటికి వచ్చే అమెండుమెంట్సు రెండు స్పెసిఫిక్‌గా వుండాలనేది సభ్యులు చెప్పినటువంటి విషయం.

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి :— ఇంటర్‌డ్యూస్ చేసేప్పుడు పెట్టడం జరిగింది. ఇది మూడు సార్లు పోస్ట్‌పోన్ అయింది. ఇది నాలుగవ సారి.

(శ్రీ) సిహెచ్. పరశురామ నాయుడు :— ఆ అమెండుమెంట్సు, ఒరిజినల్ క్లాజెస్ వున్నవి మీ వద్ద కాపీ వుంటే యివ్వండి.

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి :— అలాగే. పోతే, అధ్యక్షా, ఈ బిల్లు గౌరవ
12-20 p.m. సభ్యులందరకు తెలుసు. ఇది మూడు సార్లు పోస్ట్‌పోన్ అయింది. నాలుగవసారి ప్రతిపాదించే అవకాశం నాకు వచ్చినందుకు సభకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఈ ప్రభుత్వము పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఎన్నో మార్పులు తీసుకురావాలని, సహకార సంస్థలలో పరపతిసౌకర్యాలలో మార్పులు తీసుకురావాలని, సహకార రంగములో మార్పులు తీసుకువస్తే ఆహారోత్పత్తి పెరుగుతుందని, అన్ని విధాల పేదవారికి పరపతి సౌకర్యములు కలగజేయాలని ఎన్నో చర్యలు తీసుకుంటున్నది. అందులో మొదటిది, సీక్రెటు బేలెట్ రూల్స్ ఫ్రేం చేసుకోడానికి తమ ముందు పెట్టడం జరిగింది. ఇంతకుముందు చట్టములో వున్న రీతిగా సుమారు 20 వేల సహకార సంస్థలలో చేతులు ఎత్తే పద్ధతి వుంది. ఈ ప్రభుత్వం పదవీ బాధ్యత స్వీకరించిన పిమ్మట యీ రహస్య పద్ధతిన ఎన్నికలు జరిపేదానికి రూల్స్ ఫ్రేం చేసి తమ ముందు పెట్టడం జరిగింది. ఇంతేగాకుండా యీ చట్టములో ఎన్నో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరిగింది. మూడు సార్లు యీ బిల్లును ప్రతిపాదించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఈ బిల్లు తమ ఆమోదము పొందితే త్వరలో ఎన్నికలు జరపడానికి అవకాశం వుంటుంది. ఎన్నికలు జరిగితే యీ సహకార సంస్థలలో ప్రజా ప్రతినిధులు అధికారములోకి వచ్చే అవకాశం వుంటుంది ప్రజా సంస్థలను పటిష్టవంతం చేయడానికి వుపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. మొదటిది 21 ఎ. ప్రస్తుత చట్టములో ఎన్నో డిస్ క్వాలిఫికేషన్సు వున్నవి. డిఫాల్టర్సు, గ్రుడ్డివారు, మూగవారు, కుష్టువారు, యిలాంటివారు పాలకవర్గములో వుండడానికి లేదని, వారు అనర్హులని వుంది. జనరల్ బాడీకి సంబంధించి అనర్హతలున్నవి. 1955 వ పౌర హక్కుల చట్టము క్రింద అంటరానితనం క్రింద నేరం చేసి వుంటే ఆ నేరస్తుడిని కూడ యీ అనర్హుల క్రింద చేర్చడం జరిగింది. ఇది 21—ఎ కు సంబంధించినంతవరకు. ఇక 21-సి, ఇది పాలకవర్గానికి సంబంధించిన విషయం. రెండు టర్మ్స్ కంటే ఎక్కువ పాలకవర్గములో వుండకూడదని. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు గాకుండా కార్యవర్గములో ఎవరు కూడ రెండు పర్యాయాలపైన పాలకవర్గములో వుండకూడదని ప్రస్తుత చట్టములో వుంది. పాలక వర్గములో అధ్యక్షులు గాకుండా మిగతా వారికి వర్తించాలని సవరణ తెచ్చాము. బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో సంప్రదించిన తరువాత గౌరవనీయ లచ్చన్నగారు, సుందర్యగారు, మిగతా అపోజిషను లీడర్సు. ప్రస్తుతము వున్న చట్టమే బాగుంది ఆ నిబంధనలే పెట్టాలన్నారు. పాలక వర్గములో ఎవరు వుండకూడదు అని చెప్పినప్పుడు ఆ సవరణకు అమెండుమెంటు యిచ్చేదానికి గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఒప్పుకోవడం జరిగింది. 21-సి అమెండుమెంటు డిలిట్ చేసేదానికి అఫిషియల్ అమెండుమెంటు మూవ్ చేస్తున్నాము. 26 (4) గ్రామ స్థాయిలో గాని తాలూకా స్థాయిలో గాని ఆయా సహకార వ్యవస్థల ప్రెసిడెంట్సు వున్నప్పుడు ఆ పై స్థాయిలో రిప్రజంటు చేయాలన్నప్పుడు డెలిగేటు రిప్రజంటు చేస్తున్నారు. ఈ అమెండుమెంటు పరికారము ఎన్నిక అయిన ప్రెసిడెంటే పై స్థాయిలో వుండే వ్యవస్థకు డెలిగేటుకు బదులు రిప్రజంటు చేస్తాడు. ఎన్నికయిన ప్రెసిడెంటు అయితేనే తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడానికి వీలుంటుంది. డెలిగేటు అయితే తన పని తాను చేసుకొని పోతాడు. డేటు టు డే ఆడ్మినిస్ట్రేషనుకు బాధ్యత అతనికి వుండదు.

చెప్పిడెంటే డెలిగేట్ అయితే బాగుంటుందని సవరణ పుద్దేశము. ఇక 81-బి చాల ముఖ్యమైనటువంటి సవరణ. శాసనసభలో చాల మంది పెద్దలు వున్నారు. ఇంతకుముందు ప్రభుత్వము 81-బి లో కొన్ని మార్పులు తెచ్చారు. దానికి కొన్ని డెఫినేషన్సు పెట్టడమే దీని వుద్దేశము. 81-బి లో వీకరు సెక్షన్సుకు నూటికి 50 శాతం కేటాయించడం జరుగుతుందని యింతకుముందు చట్టములో చెప్పడం జరిగింది. వీకరు సెక్షన్సును జనరల్ బాడి ఎన్నుకోకపోతే రిజిస్ట్రారుకు నామినేట్ చేసే అధికారం వుంది. ఇప్పుడు నామినేషను గాకుండా కోఆప్షన్ పెట్టడము జరిగింది. 35-బి - 2:1:2 అంటే 2 భాగాలు షెడ్యూల్డు కులాలకు, ఒక భాగం షెడ్యూల్డు ట్రైబ్స్‌కు, రెండు భాగాలు బేక్‌వర్డు క్లాసువారికి. 50 పర్సంటు వీకరు సెక్షన్సుకు అనేదానికి డిఫినేషను చెప్పడం జరిగింది, రిజర్వేషను సగానికి మించకుండా వుండాలని వుంది. అడ్వకేటు జనరల్ ఒపీనియను, లా

12-30 p.m. డిపార్టుమెంటు ఒపీనియన్ ప్రకారము సగానికి మించకుండా రిజర్వేషను వుండాలనేది దీనిలో కోడీకరించడం జరిగింది. నియోజక వర్గాలు కాన్‌స్టిట్యూట్ చేసే విషయంలో, అవి ఐడెంటిఫై చేసే విషయంలో రూల్సు చేసేదానికి అధికారం తీసుకొనడం జరిగిందని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. ఇటీవల నేను వివిధ జిల్లాలు పర్యటించినప్పుడు గౌరవ సభ్యులు చాలామంది అనేక విషయాలు చెప్పారు. వయబిలిటీ ఉన్న 1705 సంఘాలను 5,600 సంఘాలు చేయడం జరిగింది ఈ 5,600 సంఘాలు క్రోడీకరించి వయబిలిటీ కార్యక్రమాన్ని అమలు జరుపుకునేప్పుడు ఎన్నో ఇబ్బందులకు ప్రభుత్వంలోను కావలసి వచ్చింది. ఎంతోమంది పాలక వర్గంలో ఉన్నవారు. ఎంతో మంది అధ్యక్షులుగా ఉన్నవారు. ఎంతోమంది పదవి పోయిన వారు ఈనాడు ఆ పుస్తకాలను మనకు స్వాధీనం చేయలేని పరిస్థితులలో ఉన్నారు. ఆ పుస్తకాలు కాని, అక్కడున్న రికార్డు కాని, ఆఫీసుకు సంబంధించిన డాక్యుమెంట్సు కాని అవన్నీ వారి చేతులలో పెట్టుకొని ఉన్నారు, ఎంతోమంది మిస్‌ప్రోప్రియేషను చేసినవారు. ఎంతోమంది ఈ సంస్థలను తమ స్వంత సంస్థలుగా వాడుకున్నవారు ఉన్నారు. ఈనాడు 1500 వయబిలిటీ ఉన్న సంఘాలలో పుస్తకాలు రానివరిస్థితి ఉంది. దీనివల్ల పరిశుభ్రత్వానికి ఎంతో ఆవేదన ఉందని మనవిచేస్తున్నాను. 117 వ సెక్షను గురించి (శ్రీ) వరకురామనాయుడుగారికి బాగా తెలుసు. ఇప్పుడున్న చట్టంలో రిజిస్ట్రారు సర్టిఫికేట్ తీసుకొని ఫస్టు క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో వేయాలి. ఫస్టు క్లాసు మెజిస్ట్రేట్ వారయిదాలు ఇచ్చిన తరువాత రిసీవరును అప్పాయింట్ చేస్తారు. ఆ రిసీవరు పోలీసు సహాయంతో పోతే ప్రెసిడెంటు అక్కడ ఉండడు. మళ్ళీ రిసీవరు కోర్టు ఎక్కడైతే ఉందో అక్కడికి పోయి మరల ఇంకొక వాయిదా వేసుకుంటాడు. ఈ రకంగా కాలయాపన జరుగుతున్నది. కార్యక్రమం జరగడం లేదు. పరపతి సొసైటీలు ఎక్కడికక్కడ స్థంభించి పోయాయి. ఈనాడు 1500 సంఘాలకు పరపతి ఇవ్వలేని పరిస్థితులలో ఉన్నదనే ఉద్దేశంతో 117 సెక్షనుకు అమెండమెంటు తీసుకొని రావడం జరిగింది. ఈ అమెండుమెంటువల్ల రిజిస్ట్రారుకు అతని అనుమతి పొందిన అధికారులకు ఈ 117 వ సెక్షనువల్ల అధికారం ఇవ్వడం

జరిగిందని మనవిచేస్తున్నాను. మెజిస్టీరియల్ పవర్సు అన్నీ ఇవ్వడం లేదు. పుస్తకాలు స్వాధీనం చేసుకునేదానికి ఈ అధికారం ఇవ్వటమైనదని ఈ అమెండుమెంటు సారాంశం. ఇటువంటి అధికారాలు ప్రభుత్వ అధికారులకు ఇస్తే వారు దుర్వినియోగం చేస్తారని గౌరవసభ్యులు చెబుతారని నాకు బాగా తెలుసు. నిజంగా టడిపోయినవారి దగ్గరకాకుండా అధికారంలో ఉన్నటువంటి ఎలెక్టెడ్ బాడీ దగ్గర కూడా వారు పుస్తకాలు తీసుకుంటే గతి ఏమిటని గౌరవసభ్యులు ప్రశ్నిస్తారని కూడా నాకు తెలుసు ఎక్కడైనా అధికారాలు దుర్వినియోగం చేస్తే అందుకు ఒక అప్పీలు పెట్టడం జరిగింది. ఎక్కడైనా అలాగ దుర్వినియోగం చేస్తే దానిని చెక్ చేయడానికి రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీకి అప్పీలుకు పెట్టడం జరిగిందని అది సెక్షను 76 అని మనవిచేస్తున్నాను. సెక్షను 129 (ఎ) ఒకటి ఉంది. ఇది కొత్త సెక్షను. 5, 10 సంవత్సరాలనుంచి ఎంతోమంది ప్రజా ప్రతినిధులు చెప్పడం జరుగుతున్నది. లాండు మార్టిగేజి బ్యాంకులనుంచి, సెంట్రల్ బ్యాంకులనుంచి పరపతి సౌకర్యాలు కలుగజేసేప్పుడు మరల వసూళ్ళకు అధికారులు పోతూ ఉంటారు. పరపతి సౌకర్యం తీసుకున్నవాడు వసూలు కట్టడానికి వెనుకాడడు. ఎవరైతే మిసెప్రొప్రియేషన్ చేసారో, ఎవరైతే ఈ సంస్థలను తన స్వాతం అని భావించారో వారే అన్ని ప్రదేశాలలో ఈ కోఆపరేటివ్ అధికారులపైన దుండగాలు చేయడం జరిగింది వీరు మామూలు ప్రతినిధిగా ఎంతో బాధ్యతతోపోయినప్పుడు వారిపై దుండగాలు చేయడం, దౌర్జన్యం చేయడం ఇటువంటి అఘాయిత్యాలు జరిగాయి. దీనికి ఆతడు కోర్టులకు పోతే నీవు పబ్లిక్ సర్వెంటు కాదు. మామూలు ప్రతినిధిగా కోర్టులలో దావా వేసుకోవాలి. మామూలు పౌరునిగా నీకు ఎంత బాధ్యత ఉందో అదేవిధంగా నీవు కోర్టుకు పోవాలని చెప్పడం జరిగింది అందుకే ఈనాడు రిజిస్ట్రారుకు అధికారం ఇచ్చి రిజిస్ట్రారుకే అధికారం ఇవ్వబడిన వారికి పబ్లిక్ సర్వెంట్సుగా డిక్లేర్ చేయడానికి 129 (ఎ) సెక్షను ఇన్సర్టు చేయడం జరిగింది. ఎన్నికలు బాగా జరగడానికి, బలహీన వర్గాలవారు ప్రాతినిధ్యం వహించడానికి ఇవన్నీ మంచి అమెండుమెంట్సు అని మనవిచేస్తున్నాను. అభివృద్ధి నిరోధకమైన అమెండుమెంట్సు ఇక్కడ ఏమీ లేదు. ఇవి ఉపయోగపడే అమెండుమెంట్సు అని మనవిచేస్తున్నాను. ఈ ఆమెండుమెంట్సు అన్నిటిని ఏకగ్రీవంగా బలపరచాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(Sri A. Eswara Reddy in the chair)

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, అప్పుడప్పుడు ప్రభుత్వం కొన్ని పొరపాట్లు, మంచి పనులు చేస్తుంది. ఆ మంచి పనులలో ఈ రోజు ప్రవేశపెట్టిన ఈ కోఆపరేటివ్ బిల్లు ఒకటి అని భావిస్తున్నాను. ఇంకా తీసుకొని రావలసిన మార్పులు చాలా ఉన్నప్పటికి కనీసం ఈ కొద్ది మార్పులు అయినా ఈ కొత్త మంత్రిగారు తీసుకొని వస్తున్నందుకు చాలా సంతోషం. వారు మంత్రికి కొత్త అయినా ఈ డిపార్టుమెంటుకు చాలా పాతవారు. ఇప్పుడు అమెండుమెంట్సు ఏవైతే పెట్టారో అవన్నీ ఇప్పుడున్న పరిస్థితిని చక్కబరచడానికి ఉద్దేశించినవని భావిస్తున్నాను. ఇప్పుడు కోఆపరేటివ్ డిపార్టుమెంటులో కోఆపరేటివ్ అంటే కరప్షన్ అని ప్రజల దృష్టిలో తీరడ

ఈ కో ఆపరేషన్, కరప్షన్ అనేవి రెండూ కవలల లాంటివి. ఈనాడు మన రాష్ట్రంలో ఈ రెండిటిని విడదీయడానికి సంబంధం లేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. 1500 సొసైటీ అధ్యక్షులు తమ కాలపరిమితి దాటిపోయినా, ఈ రోజువరకు ప్రభుత్వానికి కాని తరువాత వచ్చిన కొత్త కమిటీకి గాని ప్రభుత్వ అధికారులకు కాని వారు రికార్డ్సు హాండ్ ఓవర్ చేయకుండా అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు ఇలాగ ఇబ్బందులు పెట్టినందువల్ల గ్రామాలలో నిజంగా పరపతికోసం ఎవరైతే ఎదురు చూస్తున్నారో వారికి చాలా అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. నా స్వగ్రామంలో 1978 నుంచి ఈ రోజువరకు సూపర్ సీడ్ చేయబడిన కమిటీ అధ్యక్షుల దగ్గరనుంచి పుస్తకాలు తీసుకోలేనటువంటి పరిస్థితిలో మేము ఉన్నాము. ఇంతకుముందు అనేకసార్లు మంత్రుల దగ్గరనుంచి ముఖ్యమంత్రిగారి వరకు ఈ విషయం తీసుకొని వెళ్ళడం జరిగింది. దీనిని గురించి పోయిన అసెంబ్లీలో కూడా చాలా దుమారం రేగింది. ఇన్ని జరిగినా అధికారుల అలసత్వం కారణంచేత ఒక లక్ష 90 వేల రూపాయలు కో ఆపరేటివ్ సొసైటీ డబ్బు దుర్వినియోగం చేసిన వ్యక్తినుంచి రికార్డ్సును స్వాధీనం చేసుకోలేదు. తను దుర్వినియోగం చేసినది బయట పడుతుందనే భయంతో ఆ రికార్డునంతా తన చేతులలో పెట్టుకొని ఉన్నాడు. ఈ లక్ష 90 వేల రూపాయలు డిపార్టుమెంటువారికి ఖర్చు పెట్టాడు, మొత్తం తానే తినేయలేదు. ఎప్పుడు ఎవరు వెళితే వారికి కొంత మేత వేస్తే వారు కొంత ఆపే పరిస్థితికి వచ్చింది. గత శాసనసభలో ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చినప్పుడు చాలా తీవ్రమైన వాగ్వివాదం జరిగింది. అప్పుడు అతనిమీద చర్య తీసుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని ఈనాటి వరకు ఆ వ్యక్తిమీద చర్య తీసుకున్నట్లు కనిపించలేదు. మెజిస్ట్రేట్ ముందు మాత్రం కైలు చేసారు. కైలు చేస్తే రిసీవరును అప్పాయింటు చేసి రికార్డ్సు హ్యాండ్ ఓవర్ చేసుకోమని చెప్పారు.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి :—పుస్తకాలు స్వాధీన పరచుకోని సంఘాలు పరపతి సౌకర్యాలు నిలవకూడదని, సెంట్రల్ బ్యాంకులో ఉన్న రికార్డునుబట్టి అక్కడ పరపతి సౌకర్యాలు కలుగజేయాలని శ్రీ వెంకయ్యనాయుడుగారి ముందే నెల్లూరులో ఆజ్ఞాలు ఇవ్వడం జరిగింది. ఆ విధంగా జరుపుతున్నారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—చాలా సంతోషం, ఆ ఒక్క సొసైటీయే కాదు ఈ రాష్ట్రంలో పుస్తకాలు అధ్యక్షుడు ఇవ్వలేదనే నెపంతో నిమిత్తం లేకుండా సెంట్రల్ బ్యాంకులో ఉన్నటువంటి రికార్డు ఆధారంగా ఎవరైతే డిఫాల్టర్సు కాదో, ఎవరైతే తమ అప్పులను సక్రమంగా కో ఆపరేటివ్ వ్యవస్థలో నమ్మకం ఉండి కట్టివేసారో వారందరికి వెంటనే అప్పులు
12-40 p. m. ఇచ్చేటటువంటి పరిస్థితిని మనం కల్పించాలి. ఈ కో ఆపరేటివ్ మూవ్‌మెంటు అనేది, ఈ కో ఆపరేటివ్ సొసైటీలు అనేవి కేవలం కొంతమంది వ్యక్తులయొక్క సొంత బేబు సంస్థలలాగ, తమ ఇంటిలో ఉన్నటువంటి ప్రాపర్టీగా ట్రీట్ చేస్తున్నారనే విషయాన్ని మనమందరం గుర్తించాలి.

ఒక సారి ప్రెసిడెంటు అయిన వారిని ఈ వ్యవస్థలో మళ్లీ తొలగించడం చాల కష్టం. ముఖ్యమంత్రి కాదు కదా ప్రధాన మంత్రి కూడా మళ్లీ ఎమర్జన్సీ పెట్టినా వారిని తొలగించలేరు. I have seen the emergency but the president is not removed. అందువల్ల ఈ పరిస్థితిలో ఇప్పుడు ఈ ఎమెండుమెంటుబట్టి నాకు ఏమి అనుమానం వస్తుంది అంటే, ఆ అధ్యక్షుడుటరమ్ అయిపోయింది. పుస్తకాలు హాండోవర్ చేయడు. అధికారిని నియమించమని అంటున్నారు. అధికారి అక్కడికి వెడతాడు. పుస్తకాలు తీసుకోడానికి. ప్రెసిడెంటు దొరకడు. ప్రెసిడెంటుదొరుకుతాడు, పుస్తకాలు నా దగ్గర లేవు అంటాడు. అప్పుడు ఏమి చేస్తారు ? మళ్లీ లీగల్ ప్రొసెస్ స్టార్టు అవుతుంది. మళ్లి కోర్టుకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కోర్టుకు వెళ్లిన తరువాత మేటర్ డ్రాగన్ అయి కొంత సమయం కాలయాపన చేసే పనులు జరిగే అవకాశం ఉంది. అందుకే ఇప్పుడు మళ్ళీ కోపరేటివ్ డిపార్టుమెంటులో పెయిడ్ సెక్రటరీస్ అనే పేరుతో కొంతమంది ఉద్యోగస్తులను నియమిస్తున్నారు. అలా ప్రతి ఒక కోపరేటివ్ సొసైటీకి ఒక పెయిడ్ సెక్రటరీ అనే వ్యక్తిని, ప్రభుత్వోద్యోగిని పెట్టి రికార్డ్సు మొత్తము ప్రెసిడెంటుతోబాటు సెక్రటరి దగ్గర కూడా రికార్డ్సు ఉండే టటువంటి పరిస్థితి కల్పించే విషయం, ఒక పబ్లిక్ ట్రస్ట్, దే షుడ్ బి పబ్లిక్ ప్రాపర్టీ, బట్ నాట్ ప్రాపర్టీ ఆఫ్ ఇన్ డివిడ్యువల్. ఒక అధ్యక్షుడియొక్క ఆస్తిగామాస్రం కాకుండా గవర్నమెంటు ప్రాపర్టీగా ప్రజల యొక్క ప్రాపర్టీగా దానిని ట్రీట్ చేసి అధ్యక్షుడు తన యొక్క పదవీ కాలం అయిపోయిన రోజునుంచే అతనికి ఆ పుస్తకాల మీద ఏమాత్రం హక్కు లేనటువంటి పరిస్థితిని మనం స్పష్టం చేయవలసిన అవసరం ఎంతో ఉందని మనవి చేస్తున్నాను. అలా కాకపోతే మనం ఎంత పవర్స్ ఇచ్చినప్పటికి కూడా మళ్ళి అధికారి చేతుల్లోనే ఉంటుంది. అధికారి పోడు. పోయినా కూడా ఈ ప్రెసిడెంటు దొరకడు ఇలా మరల కాలయాపన జరిగే పరిస్థితి కూడా మనకు భవిష్యత్తులో మనకు అనుభవములోనికి వచ్చే ప్రమాదం ఉంది, ఎందుకంటే అధికారులు అందరూ కూడా అవినీతి పరులనిగాని అందరూ నీతి పరులు అని గాని మనం చెప్ప లేము. చాల అధికారులు, చాలామంది బ్లాక్ షీప్ ఉంటారు, ఎక్కువ ఆ భాగం కనబడుతూ ఉంది ఈ రోజు. మరి అటువంటి పరిస్థితులలో కేవలం అదే కాకుండా ఈ రోజు ఫలాని ఎక్స్ అనే అతను 14 వ తేదితో ప్రెసిడెంటు పదవి అయిపోయింది అంటే ఆ రోజున ఇమీడియట్‌గా ఆఫీసుకి హాండోవరు చేయకపోతే అతనికి ఒక పీనల్ ఫక్షన్ క్రిమినల్ ఫక్షన్‌కే అతను బాధ్యుడు అయే విధంగా మనం దీంట్లో పొందుపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆ భయము కలిగితే తప్పితే ఈ జాడ్యము పోదు. ఇక పోతే రెండవది. మా నాయకుడుగారు చెప్పినట్లుగా డిస్ క్వాలిఫికేషన్స్ ఉండడం చాల అవసరమని నేను భావిస్తున్నాను. ఎందుకంటే పుస్తకాలు వారి దగ్గర పెట్టుకుంటే ఒక వేళ ఆఫీసరుని మంచిచేసుకొని పుస్తకాలు తిరిగినట్లుగా తిరిగి మెంబర్స్‌ని మాత్రం వాళ్ళ పక్కన వారిని చేర్చుకొని మళ్ళీ శిక్షణ్ణు జరిగినట్లు కూడా వాస్తుకొని మళ్ళీ వాళ్ళవర్గం వారే. ఆ ప్రెసిడెంటు కాకపోతే మెంబర్స్ అందరిని అంగీకరింపించి ప్రెసిడెంటు చేసే అవకాశం ఉంది. అందుకని వీనితోపా

రెండు టరములు కంటిన్యూస్‌గా సభ్యుడుగా ఉన్న వ్యక్తినిగాని లేక అధ్యక్షుడుగా ఉన్న వ్యక్తినిగాని మళ్ళీ ఇమీడియట్‌గా ఒక అవకాశం లేకుండా ఉండే పరిస్థితి మనం క్రియేటు చేస్తే కొంతవరకు తన ఇంటరెస్టు పోగొట్టుకొని మరి అటువంటి గోలుమాలు వ్యవహారం చేయలేకుండా ఉండే పరిస్థితికి దారి వస్తుంది కాబట్టి ఎమెండుమెంటు బాగుంది అని నేను భావిస్తూ ఉన్నాను. ఇందాక మంత్రిగారు కనుమూరును గురించి చెప్పారు, ఒక్క కనుమూరేకాదు. లేకపోతే వెంకటగిరి తాలూకాలో ఉండే మోపూరు కోపరేటివ్ సొసైటీని గురించిగాని లేకపోతే తెనాలి తాలూకాలో ఉండే కొల్లూరు కోపరేటివ్ సొసైటీని గురించిగాని లక్ష లాది రూపాయలు ధనం దుర్వినియోగం చేసినప్పటికి కూడా ఈ డిపార్టుమెంటు వాళ్ళపైన చర్య తీసుకోవడంలో విఫలం అవుతోంది. బుక్స్ తీసుకోవడం ఒక పద్ధతి. బాగానే ఉంది. దానికి ఎమెండుమెంటు పెట్టారు. కాని ఈ తప్పు చేసిన వ్యక్తులపైన క్రిమినల్ చర్య తీసుకోకుండా వారిపైన పార్సిక్యూషన్ లాంటివి చేసుకుండా ఆలస్యం చేసిన వ్యక్తులపైన అధికారులపైన మనం ఏమి చర్యలు నిర్దేశించామో దీంట్లో అర్థము కావడంలేదు. నేను చెప్పిన సొసైటీ యొక్క అధ్యక్షుడు పోర్జరీ, చీటింగు, మిస్ అప్రోప్రియేషన్ ఆఫ్ ఫండ్సు పేరుతో లక్షా తొంభై వేలు రూపాయలు చేస్తే ఈనాటివరకు ఆ సబ్ ఇన్స్‌పెక్టరు, ఆ పెర్సిడెంటు మెరీకు అయిపోయి ఫోర్జరీ బిల్స్ వంది వెంకయ్య అనే పేరుతో సంతకం పెట్టి లోను తీసుకొని 1400 రూపాయలు డ్రా చేస్తే ఆ రికార్డు అంతా సబ్—ఇన్స్‌పెక్టరు వచ్చి కోపరేటివ్ బ్యాంకుకు వచ్చి సీజ్ చేసి రికార్డు తీసుకు వెళ్లారు. ఈ రోజు మళ్ళీ నేను ఎస్. పి గారి దగ్గరకు వెడితే రికార్డుతీసి చూస్తే, మిస్టేక్ అఫ్ లా అనే పేరుతో ఈ కేసును మేము కొట్టివేశాము అని దాంట్లో వ్రాసి ఉంది. ఇప్పుడు ఆ ఎస్.ఐ. అక్కడనుంచి ట్రాన్స్‌ఫర్ అయిపోయాడు. 1400 సెంట్రల్ బ్యాంకి వారి దగ్గరనుంచి తీసుకొన్నట్లుగా రుజువు అయితే మేము ఏక్షన్ తీసుకొంటాము అంటున్నారు. సెంట్రల్ బ్యాంకి వారి దగ్గరకు వెడితే రికార్డ్సు ఎప్పుడో సబ్ ఇన్స్‌పెక్టరు తీసుకువెళ్ళి పోయాడు సబ్ ఇన్స్‌పెక్టరు కష్టడిలో ఉన్నాయి అంటున్నారు. సబ్—ఇన్స్‌పెక్టరు అక్కడ లేడు. సెంట్రల్ బ్యాంకువారు దే మస్టు హేవ్ ఏ కాఫీ ఆఫ్ ది వేమ్స్ ఆఫ్ ది పీపుల్ హూ హేవ్ టేకెన్ లోన్స్ ఫ్రమ్ దెమ్. Even if they give record to the police they must have an alternate copy also. ఆ డుప్లికేటువి లేకుండా కేవలం సొసైటీ ప్రెసిడెంటు రికార్డుమీద ఆధారపడి మనుకుపోతే మనం కోపరేటివ్ మూమెంటులో అనుకున్న లక్ష్యాలు సాధించలేము. ఎవ్ వాళ్ళపై డిలే జరిగేందుకు అవకాశం ఉంది, తప్పు చేసినవారు దొడ్డిదారిగా తప్పించుకుపోయే ప్రమాదం ఉంది. అధికారులలో అవినీతి లంచగొండి తనం పెరుగుచున్నది అనే అవకాశం ఉంది. అందువల్ల సెంట్రల్ బ్యాంకు ఇది ఒక సెటప్ ఆఫ్ ఫ్యాక్టిగా తయారయి వాళ్ళు కాస్త ముందుకు పోగలిగితే అయి ఈ రికార్డ్సు తీసుకోవడమే కాకుండా తప్పులు చేసిన వారిపై క్రిమినల్ ఏక్షన్‌గాని లేకపోతే ఏక్షన్‌గాని తొందరలో చేసేదానికి తగిన చర్యలు గైకొనవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ విషయం మంత్రిగారి దృష్టిలోకి తీసుకొని

భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి అని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు —అధ్యక్షా, ఈ బిల్లులో ఉన్నటువంటి క్లాజులలో ఆక్షేపణ అయిన క్లాజులు ఏమీ లేవు. అందుచేత మేము ఏమీ వాటికి అభ్యంతరం తెలపడం లేదు కాని ఆంధ్రదేశంలో ఉన్న సహకారోద్యమాన్ని గురించి ఆలోచనచేసి మొత్తం ఈ సహకార సంఘాల చట్టము అంతటినీ కూడా సమగ్ర రూపములో దానిని మార్చి ఉంచే చాల బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. ఆంధ్రదేశంలో మనకు చాల సమస్యలు సహకారోద్యమాన్ని ఎదుర్కొంటున్నవి ఉన్నాయి, అన్నిటికన్నా ముఖ్యమైనటువంటివి వ్యవసాయక దేశమైనటువంటి ఆంధ్రరాష్ట్రంలో వ్యవసాయరంగంలోనికి అటు సహకారోద్యమం వ్యాపించ బడలేదు. ఎక్కడో కొద్దిగా మాటవరసకి 1, 2 ఉన్నప్పటికీ మొత్తంమైన ఇది ఒక పెద్ద వైఫల్యం అని చెప్పి, మనం గుర్తించవలసిన అవసరం ఉంది. నేను మనవి చేసేది—సహకార పరపతి సంఘాలు అన్నిటిలోనూ, కన్స్యూమర్ సొసైటీలోనూ, మార్కెటింగులోనూ, అన్నిటిలోనూ వ్యాపించినటువంటి సహకారోద్యమం వ్యవసాయ రంగంలోనికి సహకార వ్యవసాయం చేయడానికి కావలసిన పద్ధతిలో ఇది మనం అభివృద్ధి చేయలేక పోతున్నాము అంటే దానికి కారణాలు ఏమిటి అనేది చాల జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉంది. మంత్రిగారు చాల ఉత్సాహవంతులు. వారు వెళ్ళి వ్యవసాయరంగంలో వ్యవసాయంలోకి బాగా వ్యాప్తి చెందిన దేశాలు చాలా ఉన్నాయి ఆ దేశాలకు వెళ్ళి అక్కడ ఉన్న అనుభవాలు ఏమిటి అన్నది జాగ్రత్తగా చూసి ఇక్కడ కూడా వాటిని జరిగిన దానిని ఎంతవరకు అభివృద్ధి చేయడానికి వీలు ఉంది అనేటటువంటిది ప్రయత్నం చేయడం చాల అవసరం అని మనవిచేస్తున్నాను. ఈ సహకార సంఘాలు అన్నిటిలోకూడా ఎపెక్స్ సొసైటీ దగ్గరనుంచీ కూడా సర్వే సర్వత్రా కూడా బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం కరప్షను కూడా — ఇండాక కోపరేటివ్ మూమెంటు అంటే కరప్షన్ అనేదానికి ఒకరకమైన మారు పేరు అని వారుచెప్పారు. నేను చెప్పేది ఏమిటంటే ఒక కరప్షన్‌కేకాదు, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం ఇవి అన్నీ మొత్తం ప్రోగయి ఎన్ని చెడ్డ గుణాలు ఉండాలో అ చెడ్డ గుణాలు అన్నీ కూడా ఇందులో క్రోడీకరించబడి మొత్తం సహకారోద్యమంలోకి వ్యాపించింది. కాబట్టి దీనికి సంబంధించినంతవరకు అది సి. ఎల్. అండ్ ఎల్. ఎం. బి. యే కానివ్వండి, మార్కుఫేడ్ కానివ్వండి, ఎపెక్స్ సొసైటీలే కానివ్వండి మనం చేస్తున్నటువంటి నామినేషన్స్, చేసిన తరువాత ఏ రకమైన పద్ధతిలో జరిగినవో లోగడ అనేకసారులు శాసన సభలో ఇతరత్రా కూడా బయటికి వచ్చినాయి. అయితే ఎమ్మెల్యేలలో లక్షలకు లక్షలు దుర్వినియోగం జరిగిందనీ మరి ఎన్నో రకాల ఇవి తప్పుడు మార్గాలలో నడుస్తున్నాయి అనేది మనం ఇక్కడ ప్రతిరోజు చాచాపు శాసన సభలో వస్తున్నాయి. అట్లా తప్పులు చేసిన వారిపైన వారిని ఒక రకంగా కండోను చేసి వారిపైన పెట్టిన కేసులు విత్‌డ్రా చేసినటువంటి ఉదాహరణలు కూడా మన శాసన సభలో నిన్న మొన్న ఉన్నాయి. నాకు తెలుసు ఒక

సహకార పంచదార ఫ్యాక్టరీలో లక్షలకు లక్షలు దుర్వినియోగం చేసినటువంటి పెద్ద మనిషైన ఏ రకమైన చర్య తీసుకోకుండా పోయినటువంటి ఘటనలు ఉన్నాయి. అలాగే ఎరువుల కుంభకోణం జరిగినప్పుడు ఎన్ని డి. సి. ఎం. ఎన్. లకు పాత్ర ఉన్నది అనేది కూడా మన అందరకు కూడా బహిరంగంగా పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీలో వచ్చినాయి. వాటిపైన సరి అయిన చర్యలు తీసుకోడానికి మాత్రం గవర్నమెంటు పూర్తిగా విఫలం అవుతూ ఉంది. వాటిని గురించి జాగ్రత్తగా ఆలోచించి ఇప్పటికైనా తీవ్రమైన చర్యలు నాన్ అఫిషియల్స్ పైన తీసుకునే పద్ధతి మాత్రం గవర్నమెంటు పెట్టక పోతే దానిలో కరప్షన్ అంతంచేయడం మాత్రం సాధ్యం కాదని నేను మనవి చేస్తున్నాను. ఇక మూడవది ఏమిటంటే చిన్న చిన్న సొసైటీలు చాలా ఉన్నాయి. వయబిలిటీ లేనటువంటి సొసైటీలు చాల ఉన్నాయి. అనేకమైన వీకర్ సెక్షన్ సొసైటీలు, రిక్షా సంఘం అనిగాని లేకపోతే ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీ అనిగాని అనేకమైనవి చిన్న చిన్నవి మనం పెట్టాము. వాటికి కావలసినటువంటి సిబ్బంది వేసి, వాటికి కావలసిన పెట్టు ఇచ్చి వాళ్లు స్వంతకాళ్ళపై ఎట్లా నిలబడాలి అనేదానికి మార్గం లేకుండా ఈ వేళ పోతున్నది. ఇటువంటి వీకర్ సెక్షన్స్ కోపరేటివ్ సొసైటీస్‌కి అన్నిటికి ఒక్క దానిమీద ప్రభుత్వం సరి అయిన శ్రద్ధ తీసుకోవడం లేదని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. వారికి అవసరమైన సిబ్బంది ఇచ్చి వారికి కావలసిన సహాయం ఇచ్చి కొన్ని కొన్ని చోట్ల ఫైనాన్షియల్ ఏజన్సీ నుండి ఏ రకమైన సహాయం లేకుండా పోతున్నట్లు కేసులు కూడా నాకు తెలుసు, అటువంటివి అన్నీ మార్పు చేయవలసిన అవసరం ఉంది. ఇక బిల్లుకి సంబంధించినంత వరకు 21 (ఎ)లో ఒకటి ఉన్నది. ఇది కొంచెము క్లారిఫై చేయమని కోరుతున్నాను. ఇది క్లారిఫై చేస్తే నేను దానిపై ఎక్కువ చెప్పవలసిన అవసరంలేదు, క్లాజు 2 సబ్ క్లాజు 2 లో ఒక ప్రొవైజో అండ్ టు షల్ బి ఒమిట్టెడ్ అని, ఇది చాల గందరగోళముగా ఉన్నది. ఏమిటంటే 21 (ఎ) ఒక సవరణ. 21 (ఎ) కు సవరణ. ఇది సవరణకు సవరణ .ఇవి అన్ని ఒక చోట కన్సాలిడేట్‌గా లేకపోవడంవల్ల చిక్కుగా ఉంది. దయచేసి మంత్రిగారు ఈ—

12:50 p.m.

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి :—ఆధ్యక్షా, ఆ 21 (ఎ) అనరదాతకు సంబంధించింది. దింట్లో పౌరహక్కుల చట్టము అంటరానితనం పెట్టాము. అది క్లాజు 2.

(శ్రీ) కె. గోవిందరావు :— అది కాక సబ్ క్లాజు 2. ప్రొవైజోలో క్లాజు 1, 2, షల్ బి. ఒమిట్టెడ్ అంటే ఏమిటి ? అది కొంచెం మీరు క్లారిఫై చేస్తే మాకు కొంచెం సౌకర్యంగా ఉంటుంది.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :—ఆధ్యక్షా, ఈ సవరణ బిల్లు ఒక వైపు ఎన్నికలు వీటి విషయంతో రాష్ట్ర పద్ధతి ఉండటం ఆహ్వానించ తగిందే. కాని దానితోబాటు ఇందులో ఒక అభివృద్ధి నిరోధక స్వభావం కలవి ఉన్నాయి. ఎందుకంటే శిక్షించే విషయం వారు చెప్పారు. రైతులు ఎదురుమళ్ళిన చోట్ల పబ్లిక్ సర్వెంట్ పై తిరగబడి చేసే పద్ధతిలో కూడా ఈ క్లాజులు

పెడుతున్నాము అన్నారు ఇప్పటికే మా అనుభవంలో భూమి తనఖా బ్యాంకుకు సంబంధించినటువంటి జప్తు ఆఫీసర్లు ఎవరయితే ఉన్నారో వాళ్ళు యిళ్ళ మీద ఏడి ఇష్టం వచ్చిన పద్ధతులన్నీ కూడా చేస్తున్నారు. ఉదాహరణకు చెప్పాలంటే పోయి ఇళ్ళమీద పడి తల్లి నీళ్ళకు వెళితే పిల్లలను ఇంటిలో పెట్టి తాళం వేసి వచ్చిన సంఘటన సూర్యాపేట తాలూకాలో అడివాములలో జరిగింది. అదేవిధంగా నల్లగొండ తాలూకా మహమ్మదాబాదులో మల్లెపల్లి ఎట్టయ్య అనేవాడు, ఆయన భార్య ఇంటిలో లేనప్పుడు తాళం పగలకొట్టి సామాను తెచ్చుకోడం జరిగింది. అదేవిధంగా సామాన్య పేదజనం ఇస్మాయిల్‌పల్లి అనే గ్రామంలో కేవలం హరిజనుల ఇళ్ళమీద పడితే ఇది ఏమి అన్యాయం మాకు కరువు. అసలే ఏమిలేదు, విత్తనాలు పోసు పోతున్నారు అంటే మాకు ఎదురుతిరుగుతావా అని చెప్పి వాళ్ళు పశువులు, మోటార్లు అన్నీ ఊడబెరుక్కు తీసుకుపోవడం జరిగింది. వాళ్ళ ఇష్టంవచ్చిన పద్ధతిలో వ్యవహరించే అధికార్లు లేకపోలేదు. వ్యవహారం కూడా పరిధానంగా పేదవారిమీద వ్యవహరించే పద్ధతి ఉంటుంది. కనుక అట్లాంటి వారిని పబ్లిక్ సర్వెంట్సు అనే ఫేరు పెట్టి తిగి జనాన్ని శిక్షించే పద్ధతులు సిద్ధం అవుతున్నాయని నేను అనుమానం వెలిబుచ్చుతున్నాను. మంత్రిగారు ఇవన్నీ పెట్టారుగాని 17వేల సొసైటీలను 5 వేల రివందల వైబుల్ సొసైటీస్‌గా మార్చేస్తున్నాము అన్నారు.

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి :— ఇంతకుముందే మార్చడం జరిగింది.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :—మార్చారు నిజమే. మార్చి ఆకొత్త గ్రామాలను వేటి క్రింద చేర్చారో కొత్త మెంబర్సుకు అప్పు యిచ్చే పద్ధతి మాత్రం చేయడం లేదు నేను నల్లగొండ అనుభవం చెబుతున్నాను. బ్యాంకులో కొత్త మెంబర్సును చేర్చుకోమని ఒక వైపు కలెక్టరు ఆదేశించారు. కొత్త మెంబర్సును చేర్చుకున్న తర్వాత అప్పులు ఇవ్వడానికి వీలులేదు అని చెబితే తిరిగి ఇప్పుడు వాళ్లు ఇష్టం వచ్చిన బూతులు అన్నీ కూడా గ్రామాలలో పెడుతున్నారు. వైబుల్ సొసైటీస్ క్రింద 5, 6 గ్రామాలను చేర్చి లోగడ మంచిగా నడిచే సొసైటీస్ ఏవన్నా ఉంటే డెడ్ లాక్‌లో ఉన్న సొసైటీస్‌ను దానిక్రింద చేర్చి ఇవన్నీ కలిపి డెడ్ లాక్‌లో పడే పరిస్థితి ఒకవైపు సృష్టించి రెండో వైపు అసలు కొత్త మెంబర్సుకు అప్పులు ఇవ్వడానికే అవకాశం లేకుండా చేసినారు. ఎందుకంటే ఈ బ్యాంకు ఇదివరకే ఇన్ని ఓవర్‌డ్యూస్ ఉన్నాయి. కనుక ఇవ్వడానికి వీలులేదని చెప్పే పరిస్థితి ఉంది. ఓవర్‌డ్యూస్‌కు క్రొత్తఅప్పుకుమడిపెడితే అప్పు అసలుదొరికేది లేదు. మీ ఊరు ఫలానా సొసైటీ క్రింద ఉంది కనుక ఆ సొసైటీతప్ప మరొకరికి ఇచ్చేది లేదు అంటాడు. కొంచెం వీలైనంత వరకు ఎట్లా సామాన్యునికి అప్పు ఇప్పించాలి అనే సెక్షన్సు కొన్ని ఉండడం అవసరమేమో. పేదవాడికి అప్పు ఇచ్చే కబుర్లు ఇన్ని చెప్పినా కూడా వ్యవసాయ కూలీకి అప్పు ఇచ్చే పద్ధతి ఇందులో లేదు. నేతవాడికి అప్పు ఇచ్చే పద్ధతి దీంట్లో లేదు. పేదవాడికి అప్పు ఇచ్చే పద్ధతి దీంట్లో లేదు. కేవలం వ్యవసాయం వరకే పెడితే అసలు వ్యవసాయ కూలీకి దైము లేకుండా

రెండు మూడు నెలలు వరదలు పోయి నా నా అవస్థలు పడుతున్న పరిస్థితిలో కూడా అసలు అప్పు ఇవ్వించే పద్ధతి ఏ చట్టంలో లేకుండా అది వేదవర్గాలకు అప్పు ఇప్పించేందుకు అని చెప్పే కబుర్లు కబురు గానే మిగులుతుందని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను ఇస్మాయల్‌పల్లి ఉదాహరణకు చెప్పాను. ఎందుకంటే మీరు బాగా గుర్తించాలని. ఒక రైతుకు 11 వందలు అప్పు ఇచ్చింది. నేను మేనేజింగ్ డైరక్టరుకు కూడా వ్రాశాను కరంటు మోటర్‌కు అని చెప్పి ఇచ్చారు. ఎవరో ఫరం ఆయనకు ఇచ్చారు. కానీ అది రైతుకు ముట్టలేదు. మోటర్ రాలేదు. కానీ రైతు ఆస్థి మాత్రం జప్తు చేయడానికి వచ్చారు నాకు మోటరు రాలేదు. జప్తు ఎక్కడిది అని అడిగితే మేము అప్పుడే ఆ ఫరం ఆయనకు ఇచ్చాము. తెచ్చుకోకపోతే నీ తప్పు అని చెప్పి జవాబు చెప్పడం జరుగుతున్నది. ఆ మోటరును వడ్డి రూ. 1250 అవుతే వడ్డికింద పశువులు, అసలుకింది మోటరు రెండూ పోయాయి. ఇప్పుడు కొత్తది వచ్చింది—మోటరు వచ్చి పశువులు ఎత్తుకు పోయింది తప్ప వానికి వచ్చిన ప్రయోజనం ఏమి లేదు. అందుకనే అట్లాంటి వాటికి కొంచెం ప్రయారిటీ ఇచ్చే పద్ధతులు జరగకుండా ఇది ఒక వంజర మిత్తి, పఠాన్ బాకీలాగా ఉండకూడదని చెప్పి అట్లాంటి సెక్షన్సు ఏమన్నా పెట్టమని చెప్పి మంత్రిగారిని కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి:—అధ్యక్షా, ఈ బిల్లు పెట్టక ముందే పెద్దలు ప్రతిపక్ష సభ్యులతో కన్సల్టు చేయడం జరిగింది. అందరితో కన్సల్టు చేసి కొన్ని అఫీషియల్ ఎమెండ్‌మెంట్సు కూడా మూవ్ చేస్తున్నాను. డిలీషన్‌కు అందరూ ఏకగ్రీవంగా ఈ బిల్లు ఆమోదించెందుకు సిద్ధంగా ఉన్నారు కాబట్టి ఇంకా ఇద్దరు స్పీకర్సు మాట్లాటం అయ్యాక పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:—ఈ బిల్లుకు సంబంధించిన పాయింట్సు కొన్ని తమ సమక్షంలో ఎడ్వయిజరీ కమిటీలో కేజువల్‌గా డిస్కషన్‌కు వచ్చాయి గానీ బిల్లు అపోజిషన్‌తో సంప్రదించి వ్రాసింది కాదు.

శ్రీ సిహెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):—అధ్యక్షా, చాలా సంతోషం, ఈరోజు సహకార శాఖామాత్యులుగా ఉన్న అమరనాథరెడ్డిగారు ఇటు ప్రభుత్వ పక్ష సభ్యుల ఆమోదంతోనే కాకుండా గౌరవ ప్రతిపక్ష సభ్యులతో కూడా ఇంచుమించు పెద్ద అభ్యంతరాలు చెప్పకుండా ఆమోదించే ఒక చక్కని ఎమెండ్‌మెంట్ బిల్లు తెచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. ఆ బిల్లు బలపరుస్తూ ఒక విషయం మనవిచేస్తున్నాను. ఇంచుమించు అందరి అభిప్రాయం కూడా ఆంధ్రదేశానికి సంబంధించి ఈ వ్యవసాయ రంగం, సహకారరంగం అన్నవి చాలా జీవనాడి అన్న విషయం తమకు తెలుసు. ఆంధ్రదేశానికి అతి ప్రధానమైన వ్యవసాయ రంగం చాలావరకు దాని భవిష్యత్తు సహకార రంగం మీదనే ఆధారపడి వున్న విషయము అందరికీ తెలుసు. ముఖ్యముగా సన్న్ కార్సు రైతుల సంక్షేమంకోసం ఈ సహకార రంగం ఒక్క పరిధి కల్పతరువు లాంటిదని మనమందరము ఆలించాము. అయితే ఈ సహకారం ఒక్క వ్యవస్థాయ

రంగానికి మాత్రమే పరిమితం అయినది కాదు ఒక ప్రక్క మందు చెండలో ఎండి పీటలువారిన పొలాలలో కండలు, గుండెలు కరగించి, కష్టించి మట్టిలో మాణిక్యాలు ప్రసాదించే ఒక్క రైతులోకానికే కాకుండా ఇంకోప్రక్క నుంచీ అటు ఇల్లు కట్టి, మిల్లు పెట్టి, బుట్టనే , బట్టనేసి గీత గీసే నేత గీత చేనేత పారిశ్రామికులకు సైతం ఎంతో ప్రయోజనకరంగా ఉండగలిగింది ఈ సహకార రంగం. అలాగే కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, సాలరి, జాలరి మొదలై అనేక చేతివృత్తుల వారికి కూడా ఇతోధికమైన సహాయాన్ని ఇవ్వవలసింది ఈ సహకార రంగం. వీటితో బాటు ఒక ప్రక్క చదువు పూర్తి చేసుకొని, సర్టిఫికేటు చేతబట్టుకొని, విశ్వవిద్యాలయాలు దాటి విశాల విశ్వంలోకి ప్రవేశించిన నిరుద్యోగికి ఇటు ఉద్యోగం లేక, అటు ఉపాధి కల్పన రాక, నిరాశతో, నిస్పృహతో ఎదురు చూసే నిరుద్యోగులకు సైతం జీవనభృతులు కల్పించే అనేక బృహత్తర కార్యక్రమాలు చేపట్ట వలసియుండి ఈ సహకార రంగం. మన రాష్ట్ర ప్రగతికి, ఉన్నతికి, సర్వతోముఖ వికాసానికి, సమగ్రమైన స్వరూపం, చేయూత ఇవ్వవలసిందే ఈ సహకార రంగం దురదృష్టవశాత్తు గతంలో సాధించిన ఫలితాలు ఒకసారి సమీక్షించినప్పుడు ఈ సహకార రంగాలు మహాత్ములు ఆశించిన ఆశయాలకు విరుద్ధంగా కొద్దిమంది జేబు సంస్థలుగా మారిపోయి, కేవలం సన్నకారు రైతుల సంక్షేమానికి పంచియిచ్చే రుణంకన్నా ఆ పెద్దలు పంచుకుతిన్న రుణాలే ఎక్కువగా ఉండడంవల్ల ఆశించిన మేరకు గతంలో, గత ప్రభుత్వాల హయాంలో ఈ సహకార రంగం ఆశించిన అభివృద్ధిని సాధించ లేకపోయింది అన్న విషయం నిర్వివాదాంశం. ఈ విషయాన్ని ఈ రోజున ఇందిరాకాంగ్రెసు గుర్తించి అధికారులు అనధికారులతో, పార్టీ సభ్యులతో స్థూలంగా, కూలంకషంగా చర్చించిన తరువాత, దీనికి తొడు అమరనాథరెడ్డిగారికి సహకారరంగంలో ఉన్న అపూర్వమైన అనుభవాన్ని జోడించి గతంలో జరిగిన లోపాలు ఇకముందు జరగకుండా, సహకార రంగం ద్వారా ఈ రోజున మా ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వం, చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ఇకముందు ఫలవిప్లవంతో సహకార రంగం ద్వారా దేశాన్ని సస్యశ్యామలం చేయడానికి సిద్ధంగా ఉన్నది. అటువంటి చరిత్రాత్మకమైన బిల్లును ప్రవేశపెట్టినందుకు మరొకసారి అభినందిస్తూ, ప్రతిపక్ష సభ్యులు కూడా బలపరిచినందుకు వారిని కూడా నేను అభినందిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1978-79 (PRESENTATION) 1-00 p.m

Mr. Speaker:— Now, I request the Finance Minister to present the Budget for 1978-79.

Sri S. Jaipal Reddy:—Sir, a point of order. It is an established fact that the budgetary provisions are to be kept secret, until the budget is presented. I would like to draw your attention to the news item of 'Deccan Chronicle' of 7th August, 1978 in which the hon'ble Minister for Social Welfare Sri K.V.R.S. Padmanabha Raju has given the Statement indicating the exact budgetary allocations. Sir, this has been done over the head of the House, behind and at the back of this

House, He has taken the House for granted., I would. therefore, request the Hon' ble Speaker as to whether such disclosures are in order? Actually I would like to table a privilege motion Because I wanted to do it after presentation of budget.

మిస్టరు స్పీకరు :—తమరు బడ్జెటు ప్రపోజల్సు ఎగ్జాటుగా లీకు అయింది అంటున్నారు. తమకు తెలుసునేమో కాని నాకు తెలియదు. బడ్జెటు ఇంతవరకు రాలేదు. బడ్జెటు ప్రపోజల్సు వచ్చిన తరువాత నేను పెరూజ్ చేసిన తరువాత అది కనుక అట్లా నిజముగా ఉంటే తరువాత మనము చూడవచ్చు .....

Sri S. Jaipal Reddy:— I would like to say that I read it from the Statement. It is the Statement made by the Minister which is in the hard and bold print.

మిస్టరు స్పీకరు :—స్టేటుమెంటు కాదండి . . . అది ఏమయినా ఉంటే ఉండనివ్వండి. నేను కాదనను. మీరు చెప్పేది అబద్ధమని నేను అనడం లేదు. దానిలో విషయాలు బడ్జటు ప్రజెంటు చేసిన తరువాత కదా నేను వెరిఫై చేసేది అంతవరకు నేను ఎట్లా చెప్పేది? From the Opposition Benches: (OK., OK ., agreed Sir)

శ్రీ జి. రాజా రావు:—అధ్యక్ష మహాశయా, 1978-79 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్‌ను సభ వారికి సమర్పిస్తాను.

1978 మార్చిలో జరిగిన స్వల్ప కాల శాసనసభా సమావేశంలో, ఓట్-ఆన్-అకౌంట్ రూపంలో ఆరు నెలల పాటు అమలు జరిగే తాత్కాలిక బడ్జెటును ప్రవేశ పెట్టిన విషయం గౌరవనీయ సభ్యులకు తెలిసిందే. అప్పట్లో మమ్మల్ని ఎన్నుకున్న ప్రజా బాహుళ్యం యొక్క ఆశలకూ, ఆకాంక్షలకూ అనుగుణంగా బడ్జెటులో మార్పు చేయడానికి వీలుగా తాత్కాలిక బడ్జెటు ప్రవేశ పెట్టాము. నానాటికి పెరిగిపోతున్న ప్రజా అవసరాలను తీర్చడానికిగాను ముఖ్యంగా బల హీన వర్గాల ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలకు నూతన రూపం యిచ్చే కృషిలో ఏ లక్ష్యంతో ప్రభుత్వం పని చేయదలచిందో అప్పట్లో నేను వివరంగా మనవి చేశాను. జాతీయస్థాయి ప్రాధాన్యంగల పథకాలకు బద్ధులమై వున్నందువల్ల నైతేనేమి, లోగడ ప్రారంభించి భాగ్యరీగా మిగిలిన పథకాల వల్ల నైతేనేమి, మొత్తంమీద మనకువున్న వనరుల లోపంవల్ల నైతేనేమి కొన్ని పరిమితులకు లోబడి పని చేయవలసి వచ్చినప్పటికీ మనం అనుసరిస్తున్న నూతన దృక్పథం దృష్ట్యా మనకు ప్రణాళికలోని ప్రధానాంశాల ప్రాధాన్యతలను చాలావరకు మార్పు చేయగలిగినందుకు చాలా సంతోషంగా వుంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొనివున్న ఆర్థిక పరిస్థితులను సమీక్ష చేసిన తర్వాత, బడ్జెటులో మేము చేసిన మార్పులేమిటో కొంత వివరంగా మనవి చేస్తాను.

ఆర్థిక పరిస్థితులు

తాత్కాలిక బడ్జెటు ప్రవేశ పెడుతూ చేసిన ప్రసంగంలో మన ఆర్థిక పరిస్థితుల గురించి చేసిన సమీక్షాంశాలను గౌరవనీయ సభ్యులకు మరొక మారు

గుర్తు చేస్తాను. మూడుసార్లు వరుసగా కోస్తా ప్రాంతానికి తుఫాను దెబ్బ తగిలిన కారణంగానూ, రాష్ట్రంలోని చాలా ఇతర ప్రాంతాలలో తీవ్రమైన అనావృష్టి పరిస్థితి ఏర్పడిన కారణంగానూ. 1976-77 సంవత్సరం వ్యవసాయోత్పత్తులలో గొప్ప విఘాతం ఏర్పడిందనే విషయం నేనప్పుడు చెప్పాను. 1975-76 సంవత్సరంలో 94.28 లక్షల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగగా, 1976-77 సంవత్సరంలో అది 74.79 లక్షల టన్నుల స్థాయికి పడిపోయింది. 1977-78లో ఈశాన్య ఋతు పవనాలు మందంగా. బలహీనంగా వున్నాయి, దీనికి తోడు 1977 సెప్టెంబరులో తగినంత వర్షపాతంలేదు. ఆ తరువాత నవంబరులో కోస్తా జిల్లాలో కనీ వినీ ఎరుగనంత భయంకరంగా తుఫాను, ఉప్పెన ప్రమాదం ఏర్పడింది. వీటన్నిటి కారణంగా వ్యవసాయోత్పత్తి బాగా కుంటు పడుతుందని మనం భావించాము. కాని యిన్ని ప్రతిబంధకాలు ఏర్పడినప్పటికీ రబీ తరుణంలో అనుసరించిన తీవ్రతర వ్యవసాయోత్పత్తి కార్యక్రమాల ఫలితంగా లోగడ సంభవించిన దుష్పరిణామాలను తట్టుకొని 88.60 లక్షల టన్నుల వరకు ఆహార ధాన్యాల ఉత్పత్తిని సాధించుకోగలగడం నిజానికి చాలా సంతోషకరమైన విషయం. ఆ విధంగా అంతకు ముందు సంవత్సరం కంటే 15.8 శాతం అధికోత్పత్తిని సాధించుకున్నాం 1975-76 సంవత్సరంలో మాం సాధించిన 94.28 లక్షల టన్నుల ఉత్పత్తితో పోలిస్తే యిది ఏమంత సంతృప్తికరమైన విషయం కాక పోయినప్పటికీ, 1976-77 సంవత్సరంలోనూ, 1977 ఖరీఫ్ తరుణంలోనూ మనకు తగిలిన గట్టి దెబ్బలను తట్టుకొని బైట పడగలిగాం అనే విషయాన్ని మాత్రం యిది ఋజువు చేస్తున్నది. ఈ యేడు ఋతుపవనాలు బలంగానే వీచి నందువల్ల వర్షాలు బాగానే పడ్డాయి. యింతవరకు యీ విషయంలో పరిస్థితి అనుకూలంగానే వున్నందువల్ల మనం లక్ష్యంగా పెట్టుకున్న 98 లక్షల టన్నుల ఉత్పత్తి స్థాయిని సాధించగలమని ఆశిస్తున్నాం.

ఇక మన రాష్ట్ర ఆదాయం సంగతి, 1975-76 సంవత్సరంలో రాష్ట్రాదాయం రూ. 1601 కోట్లు కాగా 1976-77 లో అది రూ. 1499 కోట్లకు తగ్గింది, కాని మళ్ళీ 1977-78 లో రాష్ట్రాదాయం రూ. 1621.28 కోట్ల స్థాయికి చేరుకుంది. ఆ విధంగా అంతకు ముందు సంవత్సరంకంటే 1977-78లో 8.2 శాతం ఆదాయంలో అధిక్యత సాధించుకోగలిగాం. 1976 మధ్య భాగంలో ప్రారంభమై 1977 సంవత్సరం ప్రథమ భాగం వరకు కూడా ఆర్థిక వ్యవస్థను పీడించిన ద్రవ్యోల్బణ పరిస్థితి 1977 చివరి భాగంలో చాలావరకు సడలి పోవడం ప్రారంభించింది. 1977 జూలై నెలలో టోకు ధరల సూచి సంఖ్య 178 గరిష్ట స్థాయి అందుకున్నది, 1978 మార్చి నాటికి అదే 158.4 వరకు పడిపోయింది. ఏప్రియల్, మే నెలల్లో యింకా 154.4 వరకు తగ్గింది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు తగిన నిరోధక చర్యలు తీసుకునే ఉద్దేశంతో ప్రభుత్వం ధరపరిస్థితులను జాగ్రత్తగా కనిపెడుతూ వుంది.

ప్రణాళికా పెట్టుబడుల పారిధాన్యతల పునర్వ్యవస్థీకరణ :

అంతకుముందు నేను మనవి చేసినట్లుగా నూతన దృక్పథంతో, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి సంబంధించిన పథకాలకు తగిన బలం చేకూర్చడానికి, నిరుద్యోగ సమస్యను ఎదుర్కొడానికి, గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతా

ల్లోనూ నివసిస్తున్న నిరు పేద ప్రజలకు నిత్య జీవితావసర ప్రాథమిక సదుపాయాలను కల్పించడానికి, ప్రయత్నం జరిగింది. ఈ మహత్తర నూతన కృషిలో మనకు వున్న పరిమితులు అందరికీ తెలిసినవే. జాతీయ స్థాయిలో మనం అంగీకరించిన అంశాలు కొన్ని వున్నాయి. వాటిని మనం అమలు పర్చాలి. ప్రపంచ బ్యాంకు నుండి ఆర్థిక సహాయం పొందుతున్న ప్రాజెక్టులకు సంబంధించి అంగీకరించిన పెట్టుబడులను మార్చడానికి వీల్లేదు. లోగడనే ప్రారంభించి చాలావరకు పనులు జరిగియుంటాయి. పూర్తి కాకుండా మిగిలివున్న ప్రాజెక్టుల విషయంలో కూడా వెనుకంజ వేయకూడదు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ, ప్రజాసేవా కార్యక్రమాల వంటి ముఖ్య విషయాల మీద జరిగే ఖర్చును తగ్గించడానికి కూడా వీలుండదు. ఇన్ని పరిమితులు ఉన్నవి కాబట్టి ప్రణాళికలోని వివిధ రంగాలకు జరిగిన కేటాయింపులలో పెద్దగా మార్పులు ఏమీ జరిగే వీలుండదనే నిర్ణయానికి వచ్చాం. ఇక పోతే మిగిలిందేమిటంటే బలహీనవర్గాల ప్రజల సంక్షేమ సాధనకు ఏ ఏ అత్యవసర పథకాలు ఉన్నవో, వాటి మీద పెట్టుబడులను బాగా పెంచడం. అందువల్లనే రాష్ట్ర ప్రణాళికను రూ. 449 కోట్లనుండి రూ. 477.57 కోట్లకు పెంచాము. ఈ విధంగా పెరిగిన మొత్తం రూ. 28.57 కోట్లు, దీనిలో రూ. 19.10 కోట్లు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాల మీద, ప్రజల ప్రాథమిక సదుపాయాలు కలిగించుటకు ఖర్చు చేయబడుతుంది. ఇంతకు ముందే తాత్కాలిక బడ్జెటులో యిటువంటి పథకాలకు రూ. 16 కోట్లు కేటాయించబడివుంది. ఈ విధంగా మొత్తంమీద యీ పథకాలకు జరిగే ఖర్చు రూ. 35 కోట్ల వరకు వుంటుంది. ఇతర సహాయ సంస్థల నుండి సుమారు రూ. 28 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందడానికి వీలుగా యీ పథకాలతో కొన్నిటిని తగిన విధంగా మార్పు చేయడం కూడా జరిగింది. ఈ విధంగా బడ్జెటులో కేటాయించిన మొత్తాలు, ఆర్థిక సహాయ సంస్థల నుండి అందడానికి అవకాశంగల మొత్తాలు కలిపితే మొత్తం మీద బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రాథమిక ఆవసరాల కల్పనకూ సంబంధించిన పథకాల మీద రూ. 58 కోట్లపెట్టుబడి జరుగుతుందని అంచనా.

కొత్తగా యీ బడ్జెటులో ఓం ప్రథమంగా చేసిన కొన్ని ముఖ్యమైన కేటాయింపులను గురించి, పథకాలు వేగవంతంగా అమలు జరగడానికి అదనపు మొత్తాలు వమకూర్చిన కొన్ని అంశాలను గురించీ క్లుప్తంగా తమకు మనవి చేస్తాను.

బలహీన వర్గాల సంక్షేమ కార్యక్రమం :

సమాజంలోని బలహీనవర్గాల ప్రజల, ముఖ్యంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులు, వెనుకబడిన వర్గాల ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రత్యేక కృషిచేయడమే ప్రభుత్వ లక్ష్యమని గౌరవనీయులైన సభ్యులకు తెలియజేశాను. ఈ వర్గాలకు సంబంధించిన ప్రజానీకానికి యుక్త స్థలాలు ఇళ్ళు కొనుక్కోవడం, విద్యార్థులకు ఫెలోషిప్పులు ఇవ్వడం ద్వారా విద్యాభివృద్ధిని అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం వంటి ప్రాథమిక అవసరాలను సమకూర్చడంతో పాటుగా, యీ వెనుకబడిన ప్రజల ఆర్థిక పునాదులను గట్టి పరచడం ద్వారానే వారి జీవన పరిస్థితులు తగినంత అభివృద్ధి సాధించగలమని ప్రభుత్వం భావిస్తున్నది. అందువల్ల

హరిజనులు, వెనుకబడిన తరగతులవారు, షెడ్యూల్డు జాతుల ప్రజల సంక్షేమానికి సంబంధించిన పథకాల మీద పెట్టుబడి రూ. 892 లక్షల నుండి రూ. 1842 లక్షల మేరకు పెంచబడింది. అంటే మొత్తం మీద రూ. 510 లక్షలు పెరిగిందన్న మాట.

హరిజన సంక్షేమానికి తాత్కాలిక బడ్జెటులో జరిగిన కేటాయింపు రూ. 360 లక్షలు. యిప్పుడు యీ బడ్జెటులో యీ పద్దు క్రింద రూ. 690 లక్షలు కేటాయించాము. అదనంగా యిప్పుడు చేసిన యీ కేటాయింపు నుండి రూ. 60 లక్షలు షెడ్యూల్డు కులాల సహకార ఆర్థిక కార్పొరేషన్‌కు అందజేస్తారు. కార్పొరేషన్‌లోని సభ్యులు తమ ఆర్థిక కార్యక్రమాలు కొనసాగించుకోడానికి బ్యాంకు నుండి రుణాలు పొందుటకు ముణ్ణగ్రహీత ప్రాథమిక పెట్టుబడిగా (మార్జిన్ మనీ) ఉపయోగపడేందుకు కార్పొరేషన్ వారు యీ మొత్తాన్ని తమ సభ్యులకు అందిస్తారు. గడచిన సంవత్సరం ప్రభుత్వ హాస్టళ్లలో చేరిన విద్యార్థుల సంఖ్య పెరిగింది. అధికంగా చేరిన యీ విద్యార్థులకు భోజనపు ఖర్చుల నిమిత్తము బడ్జెటులో అదనంగా రూ. 75 లక్షలు కేటాయించాము. ఒకటవ, రెండవ తరగతులలో చేరుతున్న షెడ్యూల్డు కులాల పిల్లల క్కూడా స్కాలర్‌షిప్పులు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇందు నిమిత్తము బడ్జెటులో రూ 75 లక్షలు అదనంగా కేటాయించబడింది. ఈ విషయంలో వివరాలతో కూడిన ఒక పథకం రూపొందించే కార్యక్రమం పూర్తి కావచ్చింది. షెడ్యూల్డు కులాల ప్రజలకు ప్రభుత్వ భూములు భారీయెత్తున పంచడం జరిగింది. వీరికి యిచ్చిన భూముల్లో పంటలు పండించడంలో అనుసరించవలసిన విధానాలను అభివృద్ధి పరిచి, వ్యవసాయం స్వయంపోషక వృత్తిగా వుండడానికి వీలుగా ఆ భూముల్లోనే నేద్యపు బావులు త్రవ్వించుకోడానికి కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. బడ్జెటులో దీనికోసం రూ. 40 లక్షలు కేటాయించాము. తాత్కాలిక బడ్జెటు సమర్పించిన సందర్భంగా నా ప్రసంగంలో షెడ్యూల్డు కులాల హాస్టళ్ళ నిర్మాణానికి బ్యాంకుల నుండి ఋణసహాయం పొందే పథకం గురించి ప్రస్తావించాను. ఆ విధంగా బ్యాంకు బాకాలు ఎక్కువగా పొందడానికి వీలుగా యీ బడ్జెటులో అదనంగా రూ 80 లక్షల కేటాయింపు జరిగింది. నివేశన స్థలాల పంపకం కార్యక్రమం యిప్పుడు బాగా వేగంగా జరుగుతున్నది. కొన్ని సందర్భాలలో, యిచ్చిన యిండ్ల స్థలాలను ఉపయోగించుకోడానికి ముందు వాటిని బాగా చదునుచేయడం మొదలగు పనులు అవశ్యకమైనవి. యిటువంటి అనుకోని ఖర్చులకోసమూ, యిండ్ల స్థలాల డిమాండు పెరుగుతున్న దృష్ట్యానూ, బడ్జెటులో యిదివరకే కేటాయించిన రూ. 500 లక్షలకు అదనంగా మరొక రూ. 100 లక్షలను యిప్పుడు కేటాయించాము.

వెనుకబడిన తరగతి ప్రజల సంక్షేమానికి ఉద్దేశించిన పథకాలమీద పెట్టబడిని కూడా రూ. 180 లక్షలు అదనంగా పెంచాము. అంటే యిప్పుడు పెట్టుబడి రూ. 855 లక్షల స్థాయికి చేరుకుంది ఇప్పుడు అదనంగా పెంచిన పెట్టుబడిలో నుంచి రూ. 60 లక్షల మొత్తాన్ని వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్‌కు అందజేసారు కార్పొరేషన్ వారు దీనిని తమ సభ్యులకు మార్జిన్‌మనీగా

మంజూరు చేస్తారు. రూ. 80 లక్షలు వెనుకబడిన తరగతుల విద్యార్థుల హాస్టళ్ల నిర్మాణానికి, రూ. 40 లక్షలు యీ వర్గాలవారికి పంచిన భూములలో సేద్యపు బావులు త్రవ్వించుకోడానికి కేటాయించడం జరిగింది. గిరిజన సంక్షేమ కార్యక్రమాల కోసం చేసిన కేటాయింపులో యింకా రూ. 50 లక్షలు పెంచాము. దీనిలో రూ. 30 లక్షలు షెడ్యూల్డు జాతుల సహకార ఆర్థిక కార్పొరేషన్‌కు యివ్వడానికీ, రూ. 2 లక్షలు గిరిజనులకు యిచ్చిన భూములలో సేద్యపు బావులు త్రవ్వడానికీ వినియోగించబడుతుంది. గిరిజన సంక్షేమ కార్యక్రమాల కోసం యిప్పుడు మొత్తం కేటాయింపు రూ. 297 లక్షలు.

ఉద్యోగ వసతి కార్యక్రమం :

నిరుద్యోగమన్నది అతి తీవ్రమైన సమస్య అనీ, పరిష్కారావకాశాలు అన్వేషించి తక్షణ చర్య తీసుకోవలసిన అవసరం ఉన్నదని గౌరవనీయ సభ్యులు అంగీకరిస్తారు. గరిష్ట స్థాయిలో ఉద్యోగ వసతులు కల్పించే అవకాశం గల రంగాలలో మనకున్న వనరులను అతి కార్యక్షత్తగా వినియోగించుకోవడం ద్వారానే యీ సమస్యకు పరిష్కారం సాధించగలుగుతాము. నిపుణులు, అర్ధనిపుణులు, నైపుణ్యం లేని కార్మికులకూ ఉపాధిని కల్పించగల సేద్యపు సీటి పారుదల విద్యుచ్ఛక్తి రంగాలలో మరం భారీ ఎత్తున పెట్టుబడులు పెడుతున్నామనే విషయం గౌరవనీయ సభ్యులకు తెలిసిందే. ఈ కార్యక్రమాలవల్ల గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ సమస్య కొంతవరకు చక్కబడే అవకాశం వున్నప్పటికీ నగర; పట్టణ ప్రాంతాలలోని విద్యావంతులైన నిరుద్యోగులకు ఉపాధి కల్పించే సమస్య యింకా మనం ఎదుర్కొంటూనే వుంటుంది. కేవలం ప్రభుత్వ ఉద్యోగాలవల్లనే యీ సమస్య ఎన్నటికీ పరిష్కారం కాజాలదు. ఎందుకంటే అ వర్గపు ఏమంత లాభదాయకమూ కాదు; పైగా రాష్ట్ర పరిపుష్టత్వానికి ఎప్పటికైనా అంత స్థాయిలో ఉద్యోగ కల్పన చేసే వనరులూ, స్తోమతా వుండవు. ఈ సమస్యా పరిష్కారానికి చేయవలసిందేమంటే, మొత్తం మన ఆర్థిక వ్యవస్థలో ఎక్కడెక్కడ ఎంతెంతగా ఉద్యోగ కల్పనావకాశాలు వున్నవో పరిశీలించి నిర్ణయించడమూ, వానికి అనుగుణంగా అవసరమైన శిక్షణ సౌకర్యాలూ, పెట్టుబడులూ సమకూర్చి ఆ అవకాశాలను సద్వినియోగ పరుచుకోవడము.

ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనే ఏ రంగాలలో ప్రస్తుతం వున్నటువంటి, లేక ముందు రాబోయే ఖర్చులలో విద్యావంతులైన నిరుద్యోగుల్ని తీర్చుకోడానికి వీలుంటుందో వాటికి తగినరీతిగా వారు ప్రయోజనకరమైన వృత్తులలో చేరడానికి లేదా స్వయం ఉపాధి కార్యక్రమం క్రింద వృత్తులు ప్రారంభించడానికీ వీలుగా వారికి అవసరమైన నైపుణ్యశిక్షణ జరపడానికి పథకాలు తయారు చేయబడుతున్నాయి. దీనికితోడు వృత్తులు ప్రారంభించడానికి మార్జిన్ మనీ ప్రభుత్వమూ, పెట్టుబడి, నిర్వహణ ఖర్చులు బ్యాంకులూ సమకూరుస్తాయి. శిక్షణ జరపడానికి ఒక కోటి రూపాయలు, ఆర్థిక సహాయ సంస్థలనుండి ఆర్థిక సహాయం పొందడానికి వీలుగా ప్రాథమిక పెట్టుబడి క్రింద మరొక కోటి రూపాయలు బడ్జెట్టులో కేటాయించడం జరిగింది.

ప్రారంభదశలో యీ కార్యక్రమం మెట్రిక్యులేషను, అంతకు ఎక్కువ స్థాయి విద్యావంతులైన మెడ్యూలుకులాలు, మెడ్యూలు తరగతుల వ్యక్తులందరికీ, వెనుకబడిన తరగతులకు సంబంధించినవారిలో చాలామందికీ, యితర ఆర్థికముగా వేద వార్గాలకు చెందిన వారిలో కొందరికి కూడా వర్తిస్తుంది.

వికలాంగుల సంక్షేమ కార్యక్రమం :

బలహీన వర్గాల ప్రజలకు చెందినవారిలో వికలాంగుల సంక్షేమం కూడా చూడవలసి యున్నది. అటువంటివారి జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి శాశ్వాలిక బడ్జెటులో కేటాయించిన రూ 5 లక్షల మొత్తాన్ని యీ బడ్జెటులో రూ. 30 లక్షలకు పెంచాము. ఈ అదనపు నిధులతో అంగవైకల్యం సంభవించిన వారికి కృత్రిమ సాధనాలు సమకూర్చడం, వారు తిరిగి తమ జీవనం వెళ్ళబుచ్చు కోడానికి అవసరమైన ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తృత పరచడము జరుగుతుంది.

రాష్ట్రంలో భిక్షుక వృత్తిని చట్టరీత్యా నిషేధించిన విషయం గౌరవ సభ్యులకు తెలిసిందే. అయితే యిది సాంఘిక పరిస్థితులవల్ల ఏర్పడిన సామాజిక సమస్య. కేవలం చట్టాలు చేసినందువల్ల మాత్రమే తొలగిపోయేదికాదు. భిక్షుకులకు పునరావాసం కల్పించడానికిగాను వృత్తి గృహాలు, వయోవృద్ధులకు, సనిచేయలేని వారికి, అనాధులకు, ఆశ్రయ గృహాలు ప్రారంభించాలని ప్రభుత్వము ఉద్దేశిస్తున్నది. ఈ ప్రయోజనం కోసం ప్రస్తుత బడ్జెటులో రూ. 25 లక్షల కేటాయింపు జరిగింది.

మత్స్య పరిశ్రమ :

మన రాష్ట్రంలోని సుదీర్ఘమైన సముద్ర తీరప్రాంతమంతటా చేపలు పట్టడానికి యాంత్రిక పడవలనూ ఇతర ఆధునిక సాధనాలనూ ప్రవేశపెట్టి మత్స్య పరిశ్రమ అభివృద్ధి అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవడము, అదే సమయంలో తీర ప్రాంతాల్లో నివసిస్తూ చేపలు పట్టి జీవయాత్ర సాగిస్తున్న మత్స్య పారిశ్రామికులను మధ్యదళారీల దోపిడినుండి సంరక్షించడమూ ప్రభుత్వ లక్ష్యాలు. రూ. 81 86 కోట్ల పెట్టుబడి వ్యయం గల సముద్ర తీర మత్స్య పరిశ్రమాభివృద్ధి ప్రాజెక్టును ప్రపంచ బ్యాంకువారు ఆమోదించారని చెప్పడానికి చాలా సంతోషంగావుంది. ఈ ప్రాజెక్టు కార్యక్రమంలో విశాఖపట్టణం, కాకినాడ, నిజాంపట్నం చేపలవేట హార్బర్లకు నిర్మించడం, హేటీద్వారా యీ పనికి ఉపయోగించే పడవలు మొదలైన వాటి రాకపోకలకూ, నిలవడానికి అదనపు అవకాశాలు కల్పించడము, వరుసగా అనేక శీతలీకరణ యంత్రాలు నెలకొల్పడం ద్వారానూ, యింకా యితర నిలువ సౌకర్యాలను అభివృద్ధిపరచడం ద్వారానూ, అమ్మకపు సౌకర్యాలను అభివృద్ధి పరచడము జరుగుతుంది. తీర ప్రాంతాలకు దూరంగా వున్న అనేక మత్స్య పారిశ్రామిక గ్రామాలను తీరంవరకు కలపడానికి 21 కిలో మీటర్లకు పైగా రోడ్లను నిర్మించే కార్యక్రమం కూడా యీ పథకంలో భాగంగా వుంది. ఈ ప్రాజెక్టు అమలు పరిచే సందర్భంగా యాంత్రిక పడవలను నడపడానికి సాంకేతిక శిక్షణ పొందిన వ్యక్తుల అవసరం ఏర్పడుతుంది. దీనికోసం యీ ఏడు

మచిలీపట్నంలో సముద్రతీర మత్స్య పరిశ్రమ శిక్షణ కేంద్రం ఒకటి స్థాపించాలని ప్రభుత్వం సంకల్పించింది.

తరతరాలుగా చేపలు పట్టుకొని జీవయాత్ర సాగిస్తున్న మత్స్య పారిశ్రామికులను మధ్య దళారీల కబంధ హస్తాలనుండి విముక్తి చేయాలనే ప్రభుత్వ ఆసక్తిని గురించి యిప్పుడే మనవి చేశాను. ఇటువంటి మత్స్య పారిశ్రామికులకు సబ్సిడీ రేట్లతో ఆధునిక సాధనాలు సరఫరా చేయాలనీ, ఆ విధంగా ఎక్కువ చేపలు పట్టుకునే అవకాశం కల్పించాలనీ, శీతలీకరణ యంత్రాలు స్థాపించి వాటిని నిలువ చేసుకునే సౌకర్యాలు కల్పించడం ద్వారా అతి తక్కువ ధరలకు ఏదో విధంగా వాటిని తెగనమ్ముకునే దుర్భర పరిస్థితులనుండి వారికి రక్షణ కల్పించాలనీ ప్రభుత్వం భావిస్తున్నది. సబ్సిడీ యిచ్చి ఉప్పునీటి ప్రదేశాలలో చేపల పెంపకాన్ని ప్రోత్సహించే ఒక పథకం తయారు చేయబడింది.

పట్టణప్రాంతాల, పరిసరాల అభివృద్ధి :

గత రెండు దశాబ్దాల కాలంలో మన రాష్ట్రంలో అతి శీఘ్రంగా జరిగిన పట్టణ పారిశ్రామిక అభివృద్ధి దృష్ట్యా మన పట్టణాలు అభివృద్ధి జరగడంలో ఒక క్రమబద్ధమైన పద్ధతిని అనుసరించ వలసిన అవసరం ఏర్పడింది. అందువల్ల ప్రభుత్వం విశాఖపట్టణానికి ఒక పట్టణాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది. విజయవాడ, మంగళగిరి, గుంటూరు, తెనాలి పట్టణాలకు సంబంధించిన అభివృద్ధి ప్రాంతాన్ని కూడా ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రాంతానికి కూడా ఒక పట్టణాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయబడుతుంది.

పట్టణాలు అభివృద్ధి చెందటంతో పాటు మురికి వాడల సమస్య ఉత్పన్నమైంది. వీరికి కనీసావసరాల కల్పన కార్యక్రమం క్రింద పరిసరాల అభివృద్ధి పథకంలో భాగంగానైనా మంచి నీరు, రోడ్లు, మురుగు పారుదల సౌకర్యం, పారిశుద్ధ్యం మొదలగు ప్రాథమిక పౌర సౌకర్యాలు కల్పించే పని ప్రస్తుతం మూడు లక్షల జనాభా మించిన మునిసిపాలిటీ ప్రాంతాలకు మాత్రమే పరిమితమై అమలు జరుగుతున్నది. ఇప్పుడు యీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలకు వర్తింపజేసి, ప్రభుత్వం యీ కార్యక్రమాలకుగాను పెట్టుబడిని రూ. 60 లక్షల నుండి రూ. 202 లక్షలకు పెంచింది.

గ్రామీణ ప్రాంతాల మంచినీటి సరఫరా :

మన సమాజంలో ప్రజల ప్రాథమిక అవసరం ఆరోగ్యకరమైన మంచినీటి సరఫరా. మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని త్వరితగా అమలు పరిచే ఉద్దేశంతో బడ్జెట్‌లో దీనికి అదనంగా రూ. 800 లక్షలు కేటాయించడం వల్ల మొత్తం పెట్టుబడి యిప్పుడు రూ. 725 లక్షలకు పెరిగింది. గొట్టపు బావులు విస్తృతంగా త్రవ్వుట కొరకు రిగ్గులకు ఎక్కువగా సమకూర్చుకోవడానికి, యీ మొత్తంలో నుండి రూ. 100 లక్షలు ఆంధ్ర ప్రదేశ్ సేద్యపు నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ హరిజనులకు యివ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది. దీనికి తోడు కార్పొరేషన్ యితర ఆర్థిక సహాయ సంస్థల ద్వారా యీ పనికోసం యింకా రూ. 310 లక్షల

మొత్తం సేకరించుకుంటుంది. భూగర్భ జలాల వినియోగ కార్యక్రమాన్ని తీవ్ర స్థాయిలో అమలు పరచటంవల్ల కొన్ని ప్రాంతాల్లోని బావుల్లో నీటి మట్టం తగ్గిపోతున్నది. దీనివల్ల తాగే నీటికి కొరత ఏర్పడుతున్నది. అందువల్ల యిప్పుడు వున్న బావులలో నీటి సరఫరా జరగడానికి ఎన్నిక చేసిన కొన్ని ప్రాంతాలలో నిలువ టాంకులు నిర్మించడం జరుగుతుంది. దీనికోసం బడ్జెటులో రూ. 50 లక్షలు కేటాయించబడింది.

రవాణా, రహదార్లు :

వివిధ గ్రామాలను కలుపుతూ రహదార్ల సౌకర్యాలను అభివృద్ధి పరచడానికై, లోగడ బడ్జెటులో రోడ్ల వద్దు క్రింద కేటాయించిన రూ. 980 లక్షలు కాక అదనంగా రూ. 120 లక్షలు కేటాయించబడింది. దీనికి మొత్తం ఈ వద్దు క్రింద జరిగే ఖర్చు రూ 1100 లక్షలు. వివిధ గ్రామాల నుండి సమీపంలోని మార్కెట్ కేంద్రాలకు, తాలూకా, జిల్లా ముఖ్యపట్టణాలకూ రవాణా సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్న సంగతి కూడా గౌరవనీయులైన సభ్యులకు తెలిసిందే. రోడ్డు రవాణా సంస్థవారు యిటువంటి ప్రదేశాలలో వాహన సౌకర్యం కల్పించడానికి వీలుగా బడ్జెటులో అదనంగా రూ. 50 లక్షలు కేటాయించబడింది. అయితే రోడ్డు రవాణా సంస్థ వారొక్కరే యీ లక్ష్యాన్ని సాధించడం కష్టసాధ్యం కాబట్టి, ప్రైవేటు వ్యక్తులు కొత్త రూట్లను తీసుకొని మారుమూల ప్రాంతాల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడానికి వారికి కొన్ని ప్రోత్సాహకరమైన వసతులు కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నది. రోడ్డురవాణా సంస్థవారే అన్ని రూట్లను నిర్వహించే పరిస్థితి వచ్చే వరకు యీ పద్ధతి అమలు జరుగుతుంది.

పరిశ్రమలు :

వ్యవసాయం ప్రధానంగా వున్న మన రాష్ట్రి ఆర్థికవ్యవస్థ తుల్యాత్మక స్థితికి చేరుకోడానికి రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి ఆవశ్యకత ఎంతైన వుందన్న నేను లోగడ కొన్ని సందర్భాలలో మనవి చేసే వున్నాను. పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన ప్రోత్సాహక సౌకర్యాల కల్పన మొదలగు వాటికిగాను తాత్కాలిక బడ్జెటులోనే కేటాయింపు జరిగింది. అయితే ప్రాంతీయమైన అసమానతలను తొలగించాలంటే, గ్రామీణ ప్రాంతాలలో సహకార పద్ధతిలో తగినంత వికేంద్రీకరణతో కుటీర పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు బాగా ప్రోత్సహించడానికి యింకా ఎక్కువ కృషి జరుగవలసిన అవసరంవుంది. గ్రామీణపరిశ్రమలు స్వయం ఉపాధి పథకాల అమలు కోసం యీ కారణంవల్లనే బడ్జెటు కేటాయింపులో యింకా అదనంగా రూ. 75 లక్షలు పెంచాము. అయినా పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడు సంస్థలు రాజధానిలోనే వున్నంత వరకూ, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన లక్ష్య సాధన కొంతవరకు కష్టసాధ్యమే కావచ్చు. ఉత్సాహవంతులైన పారిశ్రామిక వేత్తలు అనేక సంస్థల చుట్టూ తిరుగవలసి వస్తున్నదనీ, వీటిలో పరస్పర సహన్వయం లేకుండా ప్రతి ఒక్కటీ తమ స్వతంత్ర నియమ నిబంధనలను అనుసరిస్తాయనీ, దాని ఫలితంగా అభివృద్ధి పనులు మందగోడిగా సాగుతూ చివరకు విసుగు పుట్టించే స్థితికి వస్తాయనీ తరచుగా ఫిర్యాదులు వినిపిస్తూ వుంటాయి. పరిశ్రమల

స్థాపన కార్యక్రమాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు తరలించి, ఎక్కడి కక్కడే ఒకేచోట చిన్నతరహా పారిశ్రామిక వేత్తలకు కావలసిన సహాయ, సహకార, సేవా కార్యక్రమాలను అందించడానికి వీలుగా ప్రస్తుతానికి తక్షణమే 11 జిల్లాలలో జిల్లాస్థాయి పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నకల్పించింది. ఈ కేంద్రాల స్థాపన కార్యక్రమం తరువాత యితర జిల్లాలకు కూడా విస్తరింప జేయబడుతుంది ఈ కేంద్రాలు ఆయా ప్రాంతాలలోని పరిశ్రమలను క్రమబద్ధంగా నడిపించడంలోనూ, వాటిని అభివృద్ధి పరచడంలోనూ సహకరిస్తూ పనిచేస్తాయి. వీటి ద్వారా పరిశ్రమలు స్థాపించదలచిన వారికి కావలసిన సేవా సౌకర్యాలన్నీ ఒకే చోట లభించడానికి అవకాశం కలుగుతుంది.

చేనేత పరిశ్రమ :

చేనేత పరిశ్రమ అభివృద్ధి రంగానికి అదనంగా రూ. 25 లక్షలు కేటాయించారు. ఈ మొత్తంలో కొంత భాగం ఆప్కో సంస్థకు యివ్వబడుతుంది. దానితో ఆప్కో సంస్థ, మార్కెటింగ్ సౌకర్యాల అభివృద్ధికి ఉద్దేశించి జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ వారు నయారు చేసిన వివిధ పథకాలక్రింద సహాయం పొందగలుగుతుంది.

నాగార్జున ఫెర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ సంస్థవారి యాక్విటీ పెట్టుబడితో పాల్గొనాలని ప్రభుత్వం అభిలషిస్తున్న విషయం గౌరవనీయ సభ్యులకు తెలిసిందే. ఈ ప్రాజెక్టు ఖర్చు అంచనా రూ. 282 కోట్లు. ఈ ఫ్యాక్టరీలో 4.95 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి అయి సంవత్సరానికి సుమారు రూ 90 కోట్ల ఆమ్మకం జరుగుతుందని అంచనా. ఈ కంపెనీలో షేరు ధనానికై యీ బడ్జెటులో రూ. 8 కోట్లు కేటాయించింది. ఇదికాక పబ్లిక్ రంగంలోని వివిధ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల అవసరాలకోసం అదనంగా ఒక కోటి రూపాయలు కూడా కేటాయించబడింది.

విద్య :

విద్యాసౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం పెద్ద మొత్తాలను వ్యయం చేస్తున్న విషయం గౌరవనీయ సభ్యులకు తెలిసిందే. దీని ఫలితంగా ప్రాథమిక, సెకండరీ విద్యా సంస్థలలో భారీ యెత్తున పెరుగుదల జరిగింది. అయితే విద్యా సంస్థలు పెరిగినప్పటికీ విద్యా ప్రమాణాలు స్థాయి పెరుగలేదు. విద్యా బోధన పరికరాలు భవనాలు, క్రీడా స్థలాలు మొదలగు కొన్ని అత్యవసర సౌకర్యాలు కల్పించబడక పోవడమే దీనికి కారణం. ప్రాథమిక విద్యా రంగంలో విద్యా ప్రమాణ స్థాయి పెంచాలనే విషయాన్ని యిటీవలి కాలంలో ప్రభుత్వం శ్రద్ధగా యోచిస్తున్నది. "అభ్యుదయ ప్రాథమిక విద్యా సంస్థ" అనే పేరుతో ఎప్పటికప్పుడు అవసరమైన మార్పులు చేసుకోవడానికి వీలుగా స్వతంత్ర ప్రతిపత్తిగల ఒక సంస్థను ప్రారంభించి ప్రాథమిక విద్యా ప్రమాణాలను బాగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది ఈ విద్యాసంస్థ రాష్ట్ర ప్రభుత్వంనుండి లభించే ఆర్థిక వనరులకు తోడు, వివిధ మత, ధర్మాదాయ సంస్థల నుండి

ఔదార్యంగల ఐశ్వర్యవంతుల నుండి కూడా నిధులను సేకరించి ప్రాథమిక విద్యకు అత్యవసరమైన సమస్త పరికరాలను సమకూరుస్తుంది. మొగట్లో యీ సంస్థకు 600 పాఠశాలలను అప్పగించి, వాటికి అవసరమైన భవనాలు, ఆట స్థలాలు సామగ్రి, మామూలు పాఠశాల విద్య, వైతిక విద్య బోధించడానికి ప్రత్యేక శిక్షణపొందిన ఉపాధ్యాయ సిబ్బంది మొదలగు అన్ని సౌకర్యాలను కల్పించడానికి అవకాశం యివ్వబడుతుంది. విద్యారంగంలో చాలాకాలంగా మన పిల్లల సర్వ సమగ్రాభివృద్ధికి అత్యవసరమని భావించబడుతున్న సంస్కరణలను యీ విద్యా సంస్థ సాధించ గలుగుతుందని ప్రభుత్వం ఆశిస్తున్నది.

వైద్య సౌకర్యాలు :

మన రాష్ట్రంలోనే అత్యున్నత స్థాయిలో ప్రత్యేక నైపుణ్యంతో కూడిన సౌకర్యాలు కల్పించడం, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వీలైనంత సమీపంలో ప్రాథమిక వైద్యసౌకర్యాలను కల్పించడం అనేవి రెండూ, వైద్యరంగంలో మన ప్రధాన లక్ష్యాలు. ఈ ఉద్దేశాలతోనే నైజాం ఆర్థోపెడిక్ ఆసుపత్రికి ప్రత్యేక చికిత్సా నైపుణ్యాలను అభివృద్ధిచేయడం కోసం నిధులను సమకూర్చడం, అదే సమయంలో తాలూకా కేంద్రాలలోని ఆసుపత్రుల స్థాయిని పెంచడానికి ప్రయత్నము జరుగుతున్నది. నైజాం ఆర్థోపెడిక్ ఆసుపత్రి అభివృద్ధికోసం రూ. 107 లక్షలు బడ్జెటులో కేటాయించబడినది. ఆసుపత్రులలో లభించే అధిక సౌకర్యాలు, అధిక సేవల కోసం డబ్బు చెల్లించగలవారికి ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో ఒక పైలట్ పథకం ప్రవేశ పెట్టబడింది, ఈ పథకం ప్రకారం ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకొనే వారికి డబ్బు చెల్లించే పద్ధతిపైన కొన్ని అదనపు సౌకర్యాలు మరియు ఎల్లవేళలయందు వైద్య సదుపాయము లభిస్తుంది. ఈ పథకానికి లభించే ప్రోత్సాహమును బట్టి యితర వైద్య బోధన ఆసుపత్రులకు కూడా యీ పథకం వర్తింపజేయడం జరుగుతుంది. ప్రజల విశ్వాసంతో ప్రభుత్వం కూడా నిధులు సమకూర్చే పద్ధతిలో కొత్త చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేయడానికి మరియు జిల్లాలలోని వైద్య సంస్థలకు. అంటే తాలూకా ఆసుపత్రులు, ప్రాథమిక వైద్య కేంద్రాలు, ఉపకేంద్రాలు మొదలగువాటికి భవనాలు నిర్మించడానికి ఉద్దేశించిన ఒక పథకాన్ని కూడా అమలు పరచడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటుంది. దీనికోసము, యింకా మరికొన్ని యితర సౌకర్యాల కోసమూ, అదనంగా బడ్జెటులో రూ. 88 లక్షలు కేటాయించడం జరిగింది.

యువజన సంక్షేమం, పర్యటన, క్రీడలు, మహిళా సంక్షేమం :

తాత్కాలిక బడ్జెటు ప్రవేశ పెట్టిన సందర్భంగా ప్రసంగిస్తూ యువజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాల మీద ఎక్కువగా ఖర్చు చేయవలసిన అవసరాన్ని గురించి మనవి చేశాను. తాత్కాలిక బడ్జెటులో యువజన సంక్షేమం పద్దు క్రింద కేవలం రూ. 7 లక్షలు మాత్రమే చూపడం జరిగింది. యిప్పుడు దానిని రూ. 52 లక్షలకు పెంచాము. అదే విధంగా మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలకు అప్పట్లో చూపిన రూ. 5.15 లక్షల మొత్తాన్ని

యిప్పటి బడ్జెటులో రూ. 180.15 లక్షలకు పెంచాము అంటే యీ అంశం క్రింద రూ. 75 లక్షలు పెరిగిందన్నమాట. క్రీడల అభివృద్ధికోసం చేసిన కేటాయింపు రూ. 85 లక్షలు పెరిగింది. పర్యాటన పద్దు క్రింద అదనంగా రూ. 10 48 లక్షలు పెరిగింది.

ప్రణాళికలో పెరిగిన యితర అంశాలు :

ఇంతవరకు పేర్కొన్న అంశాలుకాక, తాత్కాలిక బడ్జెటులో చూపిన దానికంటే యిప్పుడు బాగా పెరిగిన అంశాలు రెండున్నవి. సహకార రంగం క్రింద రూ. 281 లక్షలు, విద్యుచ్ఛక్తి కార్యక్రమాల క్రింద రూ. 200 లక్షలు యిప్పుడు ఎక్కువగా కేటాయించాము. సహకార పరపతి సంస్థల వాటా ధనంలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టేందుకు వీలుగా రిజర్వు బ్యాంకువారు దీర్ఘకాలిక నిధి నుండి కొంత మొత్తాన్ని విడుదల చేశారు, ఆ విధ గా విడుదలైన మొత్తాల నుండి రూ. 281 లక్షలు ఆయా సహకార సంస్థలకు ప్రభుత్వం విడుదల చేయ వలసివుంది. అందుకోసం యీ మొత్తాన్ని ప్రణాళికలో చేర్చి చూపడం జరిగింది. ఒరిస్సా ప్రభుత్వంతో మనం చేసుకున్న ఒడంబడికలో భాగంగా బలిమెల ప్రాజెక్టు నిర్మాణపు ఖర్చులో మన రాష్ట్రం వాటా పెంచడం గౌరవనీయ సభ్యులకు తెలుసు. ఇందుకోసం విద్యుచ్ఛక్తి రంగం కేటాయింపును రూ. 200 లక్షలు పెంచడం జరిగింది.

1978-79 వార్షిక ప్రణాళిక :

ప్రణాళికా సంఘం ఆమోదంపొంది తాత్కాలిక బడ్జెటు సమర్పించిన సమయంలో రూ. 449 కోట్లుగా వున్న మన వార్షిక ప్రణాళిక, పైన పేర్కొన్న వివిధ అంశాలమీద కేటాయింపు పెరుగుదల దృష్ట్యా రూ. 477.57 కోట్లకు పెరిగింది. రూ. 449 కోట్ల మొత్తమే మనం యింతవరకు అమలు పరచుకున్న ప్రణాళికలలో గరిష్ట మొత్తం. పైగా అది మన రాష్ట్రపు నాలుగవ పంచవర్ష ప్రణాళిక మొత్తానికి సమానంగా వుంది. మొదట్లో అనుకున్న దాని కంటే యిప్పటి ప్రణాళిక రూ. 28.57 కోట్లు ఎక్కువ. ఇప్పుడు కేటాయింపులలో జరిగిన పెరుగుదల చాలా భాగం సాంఘికసేవా రంగంలోనే జరిగినది. దీని ఫలితంగా తాత్కాలిక బడ్జెటులో సాంఘికసేవా కార్యక్రమాలకు పెట్టుబడి 11.5 శాతం మాత్రమేకాగా, యిప్పుడు యీ బడ్జెటులో యీ శాతం 14.3 వరకు పెరిగింది. మనం ప్రణాళిక కేటాయింపుల ప్రాధాన్య క్రమంలో కొత్త మార్పు తేవడానికి ప్రారంభించామనేందుకు యిదే నిదర్శనం.

తాత్కాలిక బడ్జెటు ప్రవేశ పెట్టినప్పుడు చేసిన ప్రసంగంలో వివిధ అభివృద్ధి రంగాలకు ఎంతెంత కేటాయింపు జరిగిందో వివరంగా మనవి చేశాను. మళ్ళీ వాటన్నిటినీ యిక్కడ ఉదహరించి సభ్యులను యిబ్బందికి గురిచేయ దలచలేదు. ఎందుకంటే పైన నేను పేర్కొన్న మార్పులు మినహాయిస్తే ప్రణాళికలోని యితర రంగాలమీద కేటాయింపులలో చెప్పుకోదగిన మార్పులు లేవు. అందువల్లనే అదనపు కేటాయింపులు ఎక్కడెక్కడ జరిగాయో వివరించడానికే యింత వరకు నేను కృషి చేశాను. దీనివల్ల గౌరవనీయ సభ్యులకు ఏ రంగంలో ఎంత

ఎక్కువగా అదనపు కేటాయింపు జరిగిందో తెలుస్తుంది. పైగా బలహీన వర్గాల ప్రజలకూ సాంఘికసేవా కార్యక్రమాలకూ అత్యంత ప్రాధాన్యం యిస్తూ ప్రణాళికా కార్యక్రమాల ప్రాధాన్యతలను పునర్నిర్ణయిస్తామని లోగడ ప్రభుత్వం చేసిన వాగ్దానానికి మేము ఎంతగా కట్టుబడి వున్నది కూడా గౌరవనీయ సభ్యులకు విదితమవుతుంది బడ్జెటుకు సంబంధించిన పత్రాలలో ప్రణాళిక కేటాయింపులలోని వివిధ అంశాలు గౌరవనీయ సభ్యులకు విడిగా అందజేయబడినవి.

ఆరు సూత్రాల పథకం కార్యక్రమాలు :

లోగడ నా ప్రసంగంలో సూచించినట్లు వర్తమాన సంవత్సరంలోని బడ్జెటులో ఆరు సూత్రాల పథకం కార్యక్రమాల అమలుకై రూ. 18 కోట్ల మొత్తం కూడా చేగి వుంది గడచిన సంవత్సరాల్లోనే మంజూరై ఖర్చు కాక మిగిలివున్న బాపతు మొత్తాలను తిరిగి యీ యేటికి మంజూరుచేస్తూ రూ. 1.68 కోట్ల మొత్తం కూడా యిప్పుడు చేర్చబడింది అదే విధంగా ఆరు సూత్రాల పథకం క్రింద జంట నగరాలకు సంబంధించిన కార్యక్రమాల కోసం రూ. 4 కోట్లు కూడా యీ యేటి బడ్జెటులో చేర్చబడింది. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల అభివృద్ధికి ఏర్పడిన ప్రణాళిక, అభివృద్ధి సంఘాలను యిటీవలనే ప్రభుత్వం పునర్నిర్మించిన సంగతి గౌరవనీయ సభ్యులకు తెలిసిందే. ఈ సంఘాలు త్వరలోనే సమావేశమై తమ తమ ప్రాంతాలకు కేటాయింపులను వివరంగా పరిశీలిస్తాయి. ఈ సంఘాలు చేసిన సిఫార్సులవల్ల యిప్పుడు చేసిన కేటాయింపుల్లో ఏవైనా మార్పులు చేయవలసిన అవసరం ఏర్పడితే, సప్లిమెంటరీ అంచనాలు నిర్ణయించుకునే సమయంలో మనం ఆ మార్పులను చేసుకోవచ్చు.

తుఫాను బాధితుల సహాయ కార్యక్రమం :

తుఫాను బాధితులకోసం సహాయ కార్యక్రమాలు నిర్వహించడానికీ, తుఫాను తాకిడికి దెబ్బతిన్న ఆస్తులను బాగుచేసుకోడానికీ కేంద్ర ప్రభుత్వం మనకు గత సంవత్సరంలో రూ. 58, 59 కోట్ల మొత్తాన్ని ప్రణాళిక అడ్వాన్సు పద్ధతిగా అందజేసిందని తాత్కాలిక బడ్జెటు ప్రవేశపెట్టిన సమయంలో గౌరవసభ్యులకు నివేదించుకున్నాను. గత సంవత్సరం ప్రారంభించిన సహాయ కార్యక్రమాలు కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం యీ యేడు యింకా అదనంగా రూ. 11.46 కోట్లు మంజూరు చేసింది ఇందులో పెద్ద మొత్తం అంటే రూ. 825 లక్షలు సముద్రపు నీటి పొంగు తీరప్రాంత గ్రామాల్లోకి ప్రవేశించకుండా ఆపేందుకు కృష్ణా జిల్లాలో సముద్రపు వరద కట్టలను తుఫాను రాకముందు వున్న స్థాయి కంటే ఎక్కువ ఎత్తుగా నిర్మించడానికి ఉద్దేశించబడింది ప్రస్తుతం తుఫాను బాధితుల సహాయ కార్యక్రమాలకై కేటాయించిన మొత్తం రూ. 12.11 కోట్లు. దీనిలో యీ యేడు ప్రణాళిక అడ్వాన్సుగా అందిన రూ. 11.46 కోట్లు, గత సంవత్సరం ఖర్చు కాకుండా మిగిలిన రూ 65 లక్షల మొత్తమూ చేరి వున్నవి.

సంస్థాగత ఆర్థిక వనరులు :

వివిధ అభివృద్ధి కార్యక్రమాలను గురించి, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమ కార్యక్రమాలను గురించి ప్రస్తావించిన సమయంలో సంస్థాగత ఆర్థిక

సహాయం నిర్వహించే పాత్రను గురించి మనవి చేశాను. ప్రణాళికా విభాగంలో సంస్థాగత ఆర్థిక సహాయ కార్యక్రమాల కమీషనర్ ఆధ్వర్యాన ఏర్పాటు చేయ బడిన సంస్థాగత ఆర్థిక సహాయ విభాగం రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించిన పరపతి సహాయ ప్రణాళికలను రూపొందించడంలో సహాయపడింది. జిల్లాస్థాయి పరపతి సహాయ ప్రణాళికలు యిప్పుడు అమలు జరుగుతున్నవి. జిల్లా కలెక్టర్ల అధ్వ ర్యంలో పనిచేస్తున్న జిల్లా సలహా సంఘాలు ఆయా జిల్లాలలోని బ్యాంకుల ద్వారా లభిస్తున్న ఋణాల విషయంలో జరుగుతున్న ప్రగతిని ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నాయి. వివిధ ఆర్థిక సహాయ సంస్థలతో నిత్య సంబంధాలు పెట్టుకుని సంప్రదింపులు జరపడం ద్వారా 1974-77 సంవత్సరాల మధ్యకాలంలో 277 బ్యాంకులులేని గ్రామీణ కేంద్రాలలోనూ, 188 చిన్న పట్టణ కేంద్రాల లోనూ, 150 పట్టణ, నగర ప్రాంతాలలోనూ, బ్యాంకులచేత తమ శాఖలను ప్రారంభింపజేసే కృషిలో మనం కృతకృత్యులమైనాము. 1974 జూన్ నెలలో వ్యాపారి బ్యాంకులు యిచ్చిన అడ్వాన్సులు రూ. 876.90 కోట్ల పరిమితిలో ఉండేవి. అవి 1977 మార్చి నాటికి రూ. 621.67 కోట్లకు పెరిగినవి. ఇప్పటికే పరపతి ప్రణాళికలు పూర్తిగా తయారై అమలు జరుగుతున్నందువల్లనూ, బ్యాం కులు యిస్తున్న ఋణాల పర్యవేక్షణ జిల్లా స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ, నిరంతరం జరుగుతున్నందువల్లనూ మనం అనుకున్న విధంగా సంస్థాగత ఆర్థిక సహాయం అందుతుందనే విషయంలో ఎటువంటి యిబ్బంది వుండదనే ఆశిస్తున్నాం.

భూముల గరిష్ట పరిమితి :

1975 సంవత్సరం నుండి మన రాష్ట్రంలో భూముల గరిష్ట పరిమితి చట్టం అమలు జరుగుతున్న విషయం గౌరవనీయ సభ్యులకు తెలిసిందే. ఇంత వరకు యీ చట్టం క్రింద తీసుకున్న భూమి విస్తీర్ణం 2,95,721 ఎకరాలు. మిగులు భూమిగా ప్రకటించబడిన విస్తీర్ణంలో చాలా భాగం కోర్టు అప్పీళ్ళలో వున్నది. ఈ కార్యక్రమాన్ని వేగంగా పూర్తిచేయాలని ప్రభుత్వం చాలా పట్టుదలగా వుంది, అందుకనే సదరు అప్పీలు ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేయడం కూడా జరిగింది.

భూములులేని పేద వారికి భూములు పంచే కార్యక్రమాలను లోగడ ప్రతి ప్రభుత్వమూ అమలుపరుస్తూనే వచ్చింది. చాలా సందర్భాలలో పంచిన భూములు యిచ్చినవారికి స్వాధీనం చేయడం జరగలేదు. ఈ కారణంగా జూన్ 1వ తేదీ నుండి భూస్వాధీన పక్షోత్సవం నిర్వహించబడినది. ప్రభుత్వ బంజరు భూములు గానీ, గరిష్ట పరిమితి చట్టం క్రింద లభించిన మిగులు భూములుగానీ, లభించిన వారికి వాటిని ప్రత్యక్షంగా స్వాధీనంచేసే కార్యక్రమాన్ని ఉధృతంచేసే ఉద్దేశ్యంతో ఆ ఉద్యమం నిర్వహించబడింది. ఉద్యమం నిర్వహించడంవలన 78,847 మంది పట్టాదారులకు వ్యవసాయం చేసుకునే నిమిత్తం మొత్తం 1,82,446 ఎకరాల భూమి స్వాధీనం చేయబడింది. అంతేకాక 4,887 ఎకరాల విస్తీర్ణం గల యిండ్లస్థలాలను 85,983 మందికి స్వాధీనం చేయడం కూడా జరిగింది. ఈ విధంగా భూమి స్వాధీన పక్షోత్సవం విజయవంతమైందిగదా అనే సంతృప్తితో

యీ విషయంలో శ్రద్ధ తగ్గించకూడదనే విషయం మాకు తెలుసు. ఈ ఉద్యమం ఆగకుండ నిరంతరం కొనసాగవలసిన ఉద్యమం. ఈ సమస్యలో జరుగుతున్న ప్రగతిని ప్రభుత్వం తనిపెడుతూనే వుంటుంది.

అభివృద్ధితర కార్యక్రమాల ఖర్చు :

ఇంతవరకు ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి కార్యక్రమ వివరాలను స్థూలంగా వివరించాను. బడ్జెటులో చేర్చిన అభివృద్ధితర కార్యక్రమాలకు సంబంధించిన ఖర్చుల వివరాలనుకూడా మనవి చేస్తాను. అభివృద్ధితర కార్యక్రమాల ఖర్చు విషయంలో పొదుపు పాటించవలసిన అవసరం వున్నప్పటికీ కొన్ని కొన్ని విషయాలలో తప్పనిసరిగా ఖర్చు చేయవలసి వుంటుంది.

కరువు భత్యం పెంపు

కేంద్రప్రభుత్వం వారు లోగడ తమ ఉద్యోగుల కరువు భత్యం పెంచడం వల్ల, తదనుగుణంగా రాష్ట్రప్రభుత్వం కూడా 1978 ఏప్రియల్ 1వ తేదీ నుండి ఉద్యోగులకు కరువు భత్యం పెంచిన సంగతి గౌరవనీయ సభ్యులకు తెలిసిందే. దీనివల్ల ప్రభుత్వానికి రూ. 6.50 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ మొత్తం యీ బడ్జెటులో చేర్చబడింది.

ఇతర అంశములు

పదవీకాలం పూర్తి కాకుండా, ముందుగానే పదవీవిరమణ చేయించబడిన చాలా మంది ఉద్యోగులను మానవతా దృష్టితో ప్రభుత్వం మళ్ళీ ఉద్యోగాలలో నియమించింది. ఈ పునర్నియామకం ఫలితంగా జరిగే ఖర్చు రూ. 75 లక్షల వరకు వుంటుంది. ఈ మొత్తం కూడా యీ బడ్జెటులో చేర్చబడింది.

స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఓటర్ల వయఃపరిమితిని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు ప్రభుత్వం తగ్గించిన విషయం తమకు తెలుసు. దీనివల్ల కొత్తగా ఓటర్ల జాబితాలు తయారు చేయవలసి వచ్చింది. దీనికోసం బడ్జెటులో రూ. 100 లక్షలు కేటాయించాము.

ఆధునికమైన పోలీసు సిబ్బంది వ్యవస్థను కలిగి వుండడం యొక్క ప్రాధాన్యతను గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. శాంతిభద్రతల బడ్జెటులో పోలీసు వ్యవస్థను బలపరచడానికై కేటాయించిన రూ. 6½ లక్షల మొత్తం కాక అదనంగా యిప్పుడు మరొక రూ. 80 లక్షల మొత్తాన్ని యీ బడ్జెటులో చేర్చడం జరిగింది.

జిల్లా గ్రంథాలయ సంస్థల నిర్వహణలో వున్న గ్రంథాలయాలకు పాఠకులకు అధికంగా ఆకర్షించడానికి తగిన వసతి సౌకర్యాలు, గ్రంథాలు, పత్రికలు మొదలగు పాఠ్య సామగ్రి సమకూర్చాలనే కోర్కె చాలా కాలంగా వుంది. ఈ కోర్కెకు అనుగుణంగా గ్రంథాలయాల ఫర్నీచరుకొనుటకు, గ్రంథ సేకరణకు గాను యీ సంస్థలకు గ్రాంటు రూపంలో మంజూరు చేయడానికి రూ. 5½ లక్షలు కేటాయించాము.

ఢిల్లీ సందర్శించే వారి వసతికోసం ఆధునిక వసతులతో ఢిల్లీలో మనం ఒక వసతి గృహం నిర్మిస్తున్నామనే విషయం గౌరవనీయ సభ్యులకు తెలిసిందే. ఈ నిర్మాణం త్వరితగతిలో కొనసాగడానికి వీలుగా రూ. 25 లక్షలు యీ సంవత్సరం బడ్జెటులో అదనంగా కేటాయించాము.

సన్నకారు రైతులకు భూమి శిస్తు విషయంలో కొన్ని రాయితీలను గురించి మార్చిలో జరిగిన శాసనసభల సమావేశంలో గవర్నరు ప్రసంగంలో ఏర్పాటించిన విషయం గౌరవ సభ్యులకు తెలిసిందే. వీటివల్ల మనకు వచ్చే భూమి శిస్తు రాబడిలో రూ. 3.67 కోట్లు తగ్గుతుంది. దీనిని కూడా బడ్జెటు అంచనాలలో లెక్కలోకితీసుకున్నాము.

అభివృద్ధి కార్యక్రమాలమీదా, అభివృద్ధేతర కార్యక్రమాలమీద జరిగే ఖర్చులను గురించి స్థూలంగా వివరించాను. ఇక మన రాష్ట్ర ఆర్థిక విషయాలను గురించి క్లుప్తంగా మనవి చేస్తాను. 1976-77 సంవత్సరపు లెక్కలు, 1977-78 సంవత్సరపు సవరించిన అంచనాలు 1978-79 సంవత్సరపు బడ్జెటు అంచనాలను గురించి వివరిస్తాను.

1976-77 లెక్కలు

1976-77 సంవత్సరంలో, సవరించిన అంచనాల ప్రకారం రెవెన్యూ ఖాతాలో రూ. 48.48 కోట్లు మాత్రమే మిగులు వుంటుందని అనుకోగా రూ. 110.86 కోట్లు మిగులు తేలింది రెవిన్యూ ఖాతాలో మిగులు, పన్నుల వసూళ్ళలో పెరుగుదలవల్లనూ, ఎన్నికలు, భూమిశిస్తు మొదలగు అంశాలలో ఖర్చులు తగ్గినందువల్లనూ సాధ్యమైంది. ఈ సంవత్సరము ముగింపు నిల్వ రూ. 55.67 కోట్లు.

1977-78 సవరించిన అంచనాలు

1977-78 బడ్జెటు అంచనాలలో రూ. 60.70 కోట్లు రెవెన్యూ ఖాతాలో మిగులు చూపబడింది. కాని సవరించిన అంచనాలలో రూ. 19.47 కోట్లు తరుగు తేలింది. తుఫాను వలన భూమిశిస్తు, అమ్మకపు పన్ను పద్దుల క్రింద ఆదాయం తగ్గిపోయినందువలన్నను, తుఫానువలన నష్టపడిన ఆస్తులను పునర్నిర్మించుటకు, బాధితుల సహాయ కార్యక్రమాలు నిర్వహించుటకు ఎక్కువ ఖర్చు అగుటవలనను రెవిన్యూ ఖాతాలో యీ తరుగుదల ఏర్పడినది. బడ్జెట్టులో సవరణ ఖాతాలో చూపిన తరుగు రూ. 61.88 కోట్లు. అయినా యీ సంవత్సరం రూ. 20.47 కోట్ల తరుగుతో మాత్రమే ముగిస్తుందని అంచనా. 1977-78 సంవత్సరంలలో ప్రారంభ నిలువ మొత్తం బాగా వున్నందువల్లనే చివర్లో ఇస్తుందను కున్న తరుగు చాలా వరకు తగ్గిపోయింది.

1978-79 బడ్జెటు అంచనాలు

1977-78 సంవత్సరపు సవరించిన అంచనాల ప్రకారం ఈ యేటి రూ.20.47 కోట్ల తరుగుతో ప్రారంభం కావలసివుంది. కాని అకవుం చెంటుబోతో

లెక్కల ప్రకారం ఈ యేడు రూ. 11.28 కోట్ల తరుగుతో మాత్రమే ప్రారంభమయినది. వాస్తవ పరిస్థితిని ప్రతిబింబింప చేయుటకు యీ మొత్తము 1978-79 సంవత్సరపు బడ్జెటులో తీసుకొనబడింది.

ఇప్పటి వివరాల ప్రకారం యీ యేడు రెవిన్యూ మిగులు రూ. 28.84 కోట్లు. తాత్కాలిక బడ్జెటు సమర్పించిన సమయంలో దీనిని రూ. 28.92 కోట్లుగా భావించాము. దానికీ దీనికీ తేడా చాలా స్వల్పంగా మాత్రమే వుంది ప్రణాళికలోని పద్దులపై పెట్టుబడులు, నేను లోగడ మనవి చేసినట్లుగా బాగా పెంచడం జరిగింది. పైగా అభివృద్ధేతర కార్యక్రమాలమీద అదనంగా ఖర్చులు కూడా వచ్చి కలిసినవి. అయినప్పటికీ రెవిన్యూ మిగులులో పెద్దగా తేడా రాలేదంటే కారణం బడ్జెటు అంచనాలలో ప్రణాళికేతర పద్దుల క్రింద వీలయిన రంగాలలో పొదుపును పాటించడమేనని మనవి చేస్తున్నాను. పెట్టుబడి ఖర్చు మొత్తం రూ. 244.84 కోట్ల నుండి రూ. 262.92 కోట్లకు పెరిగింది. ప్రణాళిక పెట్టుబడి పెరగడం వల్లనూ, ఎరువుల లావాదేవీలకోసం అదనపు నిధులు సమకూర్చడం వల్లనూ, యీ పెరుగుదల జరిగింది. అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుంటే మొత్తంమీద యీ సంవత్సరం రూ. 68.18 కోట్లు తరుగు కనిపిస్తున్నది. ఈ యేడు ప్రారంభంలోవున్న తరుగు రూ. 11.28 కోట్లు కూడా లెక్కలోనికి తీసుకుంటే మొత్తం మీద యీ సంవత్సరం రూ. 74.41 కోట్ల తరుగుతో ముగుస్తుంది. ఈ తరుగును పన్నుల వసూళ్ళను, ముఖ్యంగా రానురాను ఎక్కువవుతున్న పన్ను బకాయీలు బాగా వసూలు చేయడం ద్వారాను ప్రణాళికేతర కార్యక్రమాల మీద యింకా పొదుపు పాటించడం ద్వారాను మరియు అదనపు వనరులను సమీకరించుకోవడంతోను భర్తీ చేసుకోవలసిన అవసరంవుంది.

ముగింపు

గడచిన 5 సంవత్సరాల కాలంలో మన రాష్ట్రీ ప్రణాళిక క్రమంగా పెరుగుతున్న విషయం గౌరవనీయ సభ్యులు గ్రహించే వుంటారు. చతుర్థ పంచవర్ష ప్రణాళిక చివరి సంవత్సరంలో మన వార్షిక ప్రణాళిక ఖర్చు రూ. 98.59 కోట్లు. అటువంటిది యీ సంవత్సరం ప్రణాళిక పెట్టుబడి రూ. 477.57 కోట్లకు పెరిగింది. అంటే పాల్గవ పంచవర్ష ప్రణాళిక చివరి సంవత్సర ప్రణాళిక కంటే ఈ ఏటి ప్రణాళిక అయిదు రెట్లుఎక్కువగా వుందన్నమాట. అసలు మన రాష్ట్రపు చతుర్థ పంచవర్ష ప్రణాళిక మొత్తంకంటే కూడా యీ యేటి వార్షిక ప్రణాళికే ఎక్కువగా వుంది. ఈ యేటి వార్షిక ప్రణాళిక మొత్తాన్ని కూడా కలిపిలెక్కచూసుకుంటే,అయిదవ పంచవర్ష ప్రణాళికా పథకాలమీద మనం చేసిన ఖర్చు మొత్తం రూ. 1500 కోట్లు దాటిపోయింది. నిజానికి అయిదవ ప్రణాళికలో ఆమోదించిన పెట్టుబడి రూ. 1883 కోట్లు మాత్రమే. మనం గట్టిగా కృషి చేసి మన్నుల రూపంల్లోనూ, పన్నులుక్తాక యితర రకాల ఆదాయంలోనూ బాగా ఆర్థిక అభివృద్ధి సాధించడం, అదనంగా ఆర్థిక వనరులు సమకూర్చుకోడానికి తీవ్రంగా కృషిచేయడం వల్లనే ఇంత ఎక్కువ మొత్తం ఖర్చు పెట్టగలిగాం. 1978-79 నుండి 1983-84 వరకు గల అయిదేండ్లు కాలానికి మధ్యంతర ప్రణాళికకు సంబంధించిన

ప్రతిపాదనలు తయారు చేసి పంపవలసిందని ప్రణాళికా సంఘంవారు కోరారు. ఈ సంవత్సరం ప్రణాళిక పెట్టుబడి స్థాయిని ప్రస్తుతం మనం పెట్టవలసిన ఖర్చులు, మునుముందు అమలు పరచవలసిన అభివృద్ధి కార్యక్రమాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని సుమారు రూ. 4,000 కోట్ల పరిణామాన్ను తయారు చేశాము కాని ప్రణాళికా సంఘంవారు రూ. 2,000 కోట్ల ప్రణాళిక వుండాలని సూచించారు. అయినప్పటికీ అంతకంటే చాలా ఎక్కువగానే ప్రణాళిక పెట్టుబడి ఆమోదించే విధంగా, కనీసం మన రాష్ట్రంలో అయిదవ పంచవర్ష ప్రణాళిక కాలంలో జరిగిన ఖర్చుకు రెండు రెట్లకు తక్కువ కాకుండా ప్రణాళిక పెట్టుబడి వుండే విధంగా ప్రణాళిక సంఘం వారికి నచ్చజెప్పగలమనే ఆశిస్తున్నాం. ఈ విషయంలో తుది నిర్ణయం ఎక్కువగా మన ఆర్థిక వనరుల మీదనే ఆధారపడి వుంటుంది.

కేంద్ర, రాష్ట్ర పరిభుత్వాల మధ్య ఆర్థిక సహాయం విషయాలకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించడానికి జాతీయ అభివృద్ధి మండలి వచ్చే వారంలో సమావేశం కాబోతున్నది. రాజ్యాంగ చట్టంలో పొందు పరిచిన విధానాలు, వచ్చే అయిదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి ప్రణాళికా కార్యక్రమాల నిర్ణయం, నిర్వహణ మొదలగు విషయాలలో రాష్ట్ర పరిభుత్వాలకు సంక్రమించిన గురుతర బాధ్యతలు, గాడ్గిల్ ఫార్ములా అమలు జరుగుతున్న తీరు మొదలగు అంశాలను గురించి ఆ సమావేశంలో సమీక్ష జరుగుతుంది. జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో కేంద్ర నిర్ణయాల ప్రభావం వచ్చే మధ్యంతర ప్రణాళికకు లభించే ఆర్థిక వనరుల మీద ఎక్కువగా వుంటుంది. చట్టరీత్యా గల అవకాశాల ద్వారా గాని, ప్రణాళికా నిధుల బదిలీ ద్వారాగాని కేంద్రం నుండి రాష్ట్రాలకు యింకా అధికంగా ఆర్థిక వనరులు లభించటానికి ఎంతో అవకాశం వున్నది అనేది మన వాదన. అయితే యీ విధంగా చివరకు ఆర్థిక వనరుల బదిలీ ఎంత పెద్ద ఎత్తున జరిగినప్పటికీ, మనం రాష్ట్ర స్థాయిలోనే ఆర్థిక వనరులను సమీకరించుకోవలసిన భాధ్యత వుండనే వుంటుంది. అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రూ. 250 కోట్ల మేరకు ఆర్థిక వనరులను సాధించుకోవాలనే లక్ష్యం పెట్టుకోగా చివరకు రూ. 401 కోట్ల మేరకు సమీకరించుకో గలిగాము. గత కొలది సంవత్సరాలలో మన ఆర్థిక పరిస్థితి మెరుగుగా వుండటానికి మరియు ముందు నేను సూచించినట్లు ఆయేటికాయేడు పరిణామిక పెట్టుబడులు పెంచుకుంటూ పోవడానికి ఇదే ప్రధానమైన కారణం. అభివృద్ధి కార్యక్రమాలను యింకాధికంగా పెంచుకోవాలనే మన ఆశలు, ఆశయాలు ఫలించాలంటే మధ్యంతర ప్రణాళికా కాలంలో కూడా వనరుల సమీకరణలో గట్టి కృషి జరగడం అత్యవసరం.

అభివృద్ధి ఫలితాలు ప్రజల్లో వివిధ వర్గాల వారికి ప్రయోజనం చేకూరుస్తాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక వనరులు చేకూర్చడానికి జలహీన కొన్ని వర్గాల ప్రజలు ఇంకా తక్కువ స్థాయిలోనే వున్నందువల్ల చేయూత యిచ్చే [illegible] లేదు. అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలను పొందుతున్న [illegible] రాసులపై ఆదాయంపై అధికంగానే వాటి ద్వారా లాభాలను పొందుతున్న ధనవంతులైన వ్యక్తులపై ప్రజలు, యితరులు మరిం అధికం

ఒరుపబోతున్న అభివృద్ధి కార్యక్రమాల కృషిలో తప్పనిసరిగా తమవంతు సహాయం అందించవలసి వుంటుంది. ఆ విధంగా గట్టిగా కృషిచేసి సమీకరించుకున్న ఆర్థిక వనరులు సద్వినియోగపరుచుకోవాలంటే, ప్రభుత్వ యంత్రాంగంలో సామర్థ్యము, నిస్వార్థ సేవకు అంకితమై కృషి చేసే లక్షణము కూడా అవసరం అవుతాయి. ఈ రెండు రకాల కృషిలోనూ అంటే అవసరమైన ఆర్థిక వనరులను పట్టుదలతో సాధించుకోవడంలోనూ, వాటిని ప్రజా సేవకొసం సద్వినియోగపరచుకోవడములోనూ ప్రభుత్వానికి శాసన సభ్యులందరి సంపూర్ణ సహకారం అవసరం. మనమందరం మొత్తం మీద రాష్ట్రాభివృద్ధి, ప్రధానంగా బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి అనే విశిష్ట లక్ష్యాల విషయంలో ఆసక్తి కలిగిన వారమే అయినందున ప్రభుత్వానికి మీ అందరి సహకారం లభిస్తుందనడంలో నాకు ఏమాత్రం సందేహంలేదు.

అధ్యక్ష మహాశయా, యింతటితో నా ప్రసంగం ముగించి యీ బడ్జెటు ప్రతిపాదనలను ఆమోదించవలసిందని సభ వారిని కోరుతున్నాను. జైహింద్.

Mr. Speaker:— The House now stands adjourned till 2—30 p.m., on Wednesday the 16th August 1978.

(The House then adjourned, till 2—30 p.m., on Wednesday the 16th August, 1978.)